జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం

ఆదిలాబాద్, హైదరాబాద్ | శనివారం1 ఫిబ్రవరి 2025 | సంపుటి : 17 | సంచిక : 275 | పేజీలు : 12 | వెల: రూ.5 | RNI No : TELTEL/2008/24799

శ్రీ క్రోధి నామ సంవత్సరం , పుష్య మాసము , దక్షణాయణము , హేమంత రుతువు , సూర్యోదయం : 06:42 AM , సూర్యాస్తమయం : 06:09 PM. దిన ఆనందాది యోగము : శుభ యోగము, ఫలితము: కార్య జయము

Published from ADILABAD, RANGAREDDY (HYDERABAD), NIZAMABAD, WARANGAL http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

## రాష్ట్రపతిని అమమానించిన రాజకుటుంబం

- ద్రౌపది ముర్మ్ము ఒక గిరిజన కుటుంబం నుంచి రాష్ట్రపతి స్థాయికి ఎదిగారు
- ఆమెను అవమానించడం దేశంలోని 10 కోట్ల మంది గిరిజనులను అవమానించడమే

2

## పేలవంగా ఉంది

- 'రాష్ట్రప్రతి చివరి వరకు చాలా అలసిపోయారు
- ఆమె మాట్లాడలేకపోయారు.
- రాష్ట్రపతి ప్రసంగంపై సోనియా గాంధీ వ్యాఖ్యలు

12

# కేసీఆర్,, దమ్ముంటే అసెంబ్లీకి రా!



## నువ్వో నేనో చూసుకుందాం..

- ప్రజలు తిరస్కరించినా బీఆర్ఎస్ మాత్రం మారలేదు
- ఫాంహౌస్‌లో ఉండి వచ్చిన వారికి.. సోది చెప్పడం కాదు
- కేసీఆర్ అప్పులు అప్పగించినా.. అధైర్య పడకుండా తాము పథకాలు అమలు చేస్తున్నాం
- కేసీఆర్ పెట్టిన ఇబ్బందులకు గత సార్వత్రిక ఎన్నికల్లో ప్రజలు గుడ్డ సున్నా ఓట్లు
- రుణ మాఫీ వడ్డీలకే సరిపోయింది..

ప్రజాజ్యోతి, షాద్‌నగర్

ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు నెరవేర్చిన ప్రభుత్వం తమదని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. దమ్ముంటే అసెంబ్లీకి వచ్చి ఈ అంశంపై చర్చించాలని బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్‌కి సీఎం రేవంత్ రెడ్డి సవాల్ విసిరారు. మాజీ సీఎం కేసీఆర్ చేసిన వ్యాఖ్యలపై శు క్రవారం షాద్‌నగర్‌లో సీఎం రేవంత్ రెడ్డి స్పందించారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. ఫాంహౌస్‌లో ఉండి వచ్చిన వారికి.. సోది చెప్పడం కాదంటూ కేసీఆర్‌కు చురకలంటించారు. ధనిక రాష్ట్రమంటూ తెలంగాణను అప్పుల కుప్పగా మార్చావంటూ కేసీఆర్‌పై ఆయన నిప్పులు చెరిగారు. దమ్ముంటే అసెంబ్లీలో చర్చకు రా.. అంటూ కేసీఆర్‌కు సీఎం రేవంత్‌రెడ్డి బహిరంగ సవాల్ విసిరారు. రుణమాఫీ చేయలేదంటున్న బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ తమ ప్రభుత్వంపై ఆరోపణలు గుప్పిస్తున్నారని.. ఆయన - మిగతా2లో



## సత్వర వైద్యానికి కట్టుబడి ఉన్నాము

- ఉస్మానియా నూతన ఆస్పత్రికి సీఎం శంకుస్థాపన
- 2 వేల పడకల సామర్థ్యంతో ఆస్పత్రి నిర్మాణానికి నిర్ణయం తీసుకుంది ప్రభుత్వం.
- కొత్త ఆస్పత్రిలో రోబోటిక్ సర్జరీలు చేసేలా సౌకర్యాలు
- ప్రపంచస్థాయి ప్రమాణాలతో కొత్త ఆస్పత్రికి డిజైన్
- ప్రతి డిపార్ట్‌మెంట్‌కు ప్రత్యేక ఆపరేషన్ థియేటర్లు

2

బీజేపీ ఆఫీసు ఉన్న ప్రాంతానికి

## గద్దర్ పేరు

- రేవంత్ సంచలన వ్యాఖ్యలు
- కుటుంబం కంటే సమాజ శ్రేయస్సుకే గద్దర్ నిత్యం కృషిచేసేవారు
- సమాజానికి స్ఫూర్తినిచ్చేలా గద్దర్ అవార్డు ఉండాలని భావించాం
- గద్దర్ పేరిట అవార్డు ఇవ్వడమంటే.. ఏటా ఆయనను స్మరించుకోవడమే

2

## ఏడాదిలోనే ప్రభుత్వంపై వ్యతిరేకత

నేను కొడితే మామూలుగా ఉండదు.. గట్టిగా కొట్టడం తన అలవాటు



- గంభీరంగా, మౌనంగా ఈ ప్రభుత్వాన్ని చూస్తున్నా
- తాను ఎన్నో ప్రభుత్వాలను చూశా..
- కాంగ్రెస్ వాళ్లు కనబడితే జనాలు కొట్టేలా ఉన్నారు.
- కేసీఆర్ సంచలన వ్యాఖ్యలు..!

ప్రజాజ్యోతి, హైదరాబాద్

బీఆర్ఎస్ అధినేత, తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు కీలక వ్యాఖ్యలు చేశారు. తాను కొడితే మామూలుగా కాదు.. గట్టిగా కొట్టడం తన అలవాటన్నారు. జహీరాబాద్ బీఆర్ఎస్ నియోజకవర్గ నాయకులతో ఆయన సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ఏడాది పాలనలో ప్రజలు సంతోషంగా లేరన్నారు. గంభీరంగా, మౌనంగా ఈ ప్రభుత్వాన్ని చూస్తున్నానన్నారు. తాను ఎన్నో ప్రభుత్వాలను చూశానని.. ఇలాంటి ప్రభుత్వాన్ని మాత్రం చూడలేదన్నారు. ఏడాదిలోనే కాంగ్రెస్ ప్రభుత్వంపై వ్యతిరేకత - మిగతా2లో



## దేశ ప్రజల ఆశలు, ఆకాంక్షలు నెరవేర్చేలా బడ్జెట్ ఉంటుంది

- 2014 తరువాత మొదటి సారిగా విదేశాల నుంచి ఎటువంటి ప్రయత్నమూ జరగలేదు
- ఈ దఫా పార్లమెంట్ సెషన్ ఒక విధంగా విశిష్టమైనది.
- ప్రతిపక్షాల తీరుపై కూడా వ్యంగ్యోక్తులు విసిరిన ప్రదాని మోడీ

12

## ఈశాన్య రాష్ట్రాల అభివృద్ధికి కృషి



- ఎంఎస్ఎంఈల కోసం క్రెడిట్ గ్యారంటీ పథకం తీసుకువచ్చాం
- ఆర్టికల్ 370 రద్దు తర్వాత జమ్ముకశ్మీర్‌లో పరిస్థితులు మెరుగయ్యాయి
- కచ్చిత వాతావరణ సమాచారానికి రూ.2 వేల కోట్లతో మిషన్ మౌసమ్ కార్యక్రమం
- ఉదమ్‌పూర్–శ్రీనగర్–బారాముల్లా రైలు అనుసంధాన ప్రాజెక్టు పూర్తి: రాష్ట్రపతి

12

## రైతు భరోసా డబ్బులు వేయండి

- కేంద్రమంత్రి బండి సంజయ్

ప్రజాజ్యోతి, హైదరాబాద్

ఎన్నికలు గ్రాడ్యుయేట్లు టీచర్లకే పరిమితం. రైతు భరోసాతో ఎన్నికలను ప్రభావితం చేసే అవకాశమే లేదు. ఇప్పటికే ఏడాది రైతు భరోసా సొమ్ము ఎగొట్టారు. అసలే అన్నదాతలు తీవ్రమైన ఇబ్బందుల్లో ఉన్నారు. ప్రభుత్వం హామీ ఇచ్చినట్టు రైతు భరోసా నిధులు రైతుల అకౌంట్స్ లో వేయాల్సిందే. రేషన్ కార్డులు అర్హులందరికీ ఇవ్వాల్సిందే నని కేంద్ర మంత్రి బండి సంజయ్ అన్నారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా రైతు కూలీల అకౌంట్స్ లో వేయాల్సిందే. ఎన్నికల కోడ్ సాకుతో ఆపితే - మిగతా2లో



## ఇంకా ఎంత సమయం కావాలి?

- మీ దృష్టిలో తగిన సమయం అంటే ఎంత
- రీజనబుల్ టైమ్ అంటే.. మహారాష్ట్ర తరహాలో శాసనసభ గడువు ముగిసేవరకా?

ప్రజాజ్యోతి, హైదరాబాద్

తెలంగాణలో పార్టీ మారిన ఎమ్మెల్యేలపై అనర్హత వ్యవహారంపై సుప్రీంకోర్టులోశుక్రవారం విచారణ జరిగింది. బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌషిక్‌రెడ్డి దాఖలు చేసిన పిటిషన్‌పై జస్టిస్ బిఆర్ గవాయ్, జస్టిస్ జార్జి మైస్‌లతో కూడిన ధర్మాసనం విచారణ జరిపింది. హైకోర్టు నాలుగు నెలల్లో ఎమ్మెల్యేలపై నిర్ణయం - మిగతా2లో



## దేశ జీడీపీ వృద్ధి 6.4 శాతం

- లోక్‌సభ ముందుకు ఆర్థిక సర్వే
- 2025–26 ఆర్థిక సంవత్సరానికి గాను భారత వృద్ధి రేటు 6.3–6.8 శాతంగా ఉండొచ్చు.
- ప్రైవేటు రంగ వినియోగం స్థిరంగా ఉంది.

12



## సత్వర వైద్యానికి కట్టుబడి ఉన్నాము



హైదరాబాద్

రాష్ట్రంలోని ప్రతిష్టాత్మక ఉస్మానియా ఆసుపత్రికి కొత్త హంగులు అద్దేందుకు.. ఆసుపత్రిని మరో వందేళ్లు ప్రతిష్టాత్మకంగా నిలిపేందుకు రేవంత్ ప్రభుత్వం సిద్ధమైంది. నూతనంగా నిర్మించనున్న ఉస్మానియా ఆస్పత్రికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శంకుస్థాపన చేశారు. గోషామహల్ స్టేడియంలో ఉస్మానియా ఆస్పత్రి నిర్మాణానికి ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఇందులో భాగంగా శుక్రవారం ఉదయం సీఎం భూమి పూజ చేశారు. మొత్తం 26.3 ఎకరాల విస్తీర్ణంలో నూతన ఉస్మానియా ఆసుపత్రి నిర్మాణం జరుగనుంది. 32 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో నూతన ఆసుపత్రిని నిర్మించనున్నారు. 2 వేల పడకల సామర్థ్యంతో ఆస్పత్రి నిర్మాణానికి నిర్ణయం తీసుకుంది ప్రభుత్వం.

రూ.2400 కోట్లతో 14 అంతస్తుల్లో ఆస్పత్రి భవన నిర్మాణం జరుగనుంది. అత్యాధునిక వైద్య సౌకర్యాలతో 30 విభాగాలలో వైద్య సేవలు అందించనున్నారు. కొత్త ఆస్పత్రిలో రోబోటిక్ సర్జరీలు చేసేలా సౌకర్యాలు కల్పించనున్నారు. ప్రపంచస్థాయి ప్రమాణాలతో కొత్త ఆస్పత్రికి డిజైన్ చేశారు. స్టాఫ్, మెడికల్ స్టూడెంట్స్ కోసం ప్రత్యేక భవనాలు నిర్మించనున్నారు. ప్రతీ గదిలో గాలి, వెలుతులు ఉండేలా డిజైన్లు చేశారు. అత్యాధునిక టెక్నాజీలతో కూడిన మార్చురీ ఏర్పాటు చేయనున్నారు. ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా నలువైపులా రోడ్లు వేయనున్నారు. అన్నిరకాల సూపర్ స్పెషాలిటీ వైద్య సేవలు ఇందులో ఉండేలా ఏర్పాటు చేస్తారు. ప్రతి డిపార్ట్‌మెంట్‌కు ప్రత్యేక ఆపరేషన్ థియేటర్లు ఉండనున్నాయి. ప్రతి థియేటర్‌కు అనుబంధంగా పోస్ట్ ఆపరేటివ్, ఐసీయూ వార్డులను నిర్మిస్తారు. ప్రస్తుతం అఫ్జల్‌గంజ్‌లో ఉన్న ఉస్మానియా ఆస్పత్రి శిథిలావస్థకు చేరడంతో కొత్త ఆస్పత్రిని గోషామహల్ స్టేడియంలో నిర్మించాలని నిర్ణయించారు.

ఓవర్ కాన్ఫిడెన్స్ వద్దు...

భూమి పూజ కార్యక్రమంలో డిప్యూటీ సీఎం మల్లు భట్టివిక్రమార్క, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ, మంత్రులు పొన్నం ప్రభాకర్, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, సలహాదారు వేం నరేందర్ రెడ్డి, కే కేశవరావు, మేయర్ గద్వాల విజయలక్ష్మి, ఎంపీ అసదుద్దీన్ ఓవైసీ ,రాజ్యసభ సభ్యుడు అనిల్ కుమార్ యాదవ్, ఎమ్మెల్యేలు పాల్గొన్నారు.

## రాష్ట్రపతిని అవమానించిన రాజకుటుంబం..

న్యూఢిల్లీ: రాష్ట్రపతి ద్రౌపది ముర్ముపై కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ చైర్‌పర్సన్ సోనియాగాంధీ చేసిన 'పూర్ థింగ్' వ్యాఖ్యలపై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ విమర్శలు గుప్పించారు. 'గిరిజన ఆడబిడ్డ'ను 'రాజకుటుంబం' అవమానించిందని తప్పుపట్టారు. ఢిల్లీలోని ద్వారకలో శుక్రవారంనాడు జరిగిన ఎన్నికల ర్యాలీలో మోదీ మాట్లాడుతూ, ద్రౌపది ముర్ము ఒక గిరిజన కుటుంబం నుంచి రాష్ట్రపతి స్థాయికి ఎదిగారని, ఆమెను అవమానించడం దేశంలోని 10 కోట్ల మంది గిరిజనులను అవమానించడమేనని అన్నారు. పార్లమెంటు బడ్జెట్ సమావేశాలను ప్రారంభిస్తూ ద్రౌపది ముర్ము శుక్రవారం చేసిన ప్రసంగంపై సోనియాగాంధీ పార్లమెంటు వెలుపల స్పందించారు. ఆమె వ్యాఖ్యలు రాజకీయ వివాదం రేపాయి. "ప్రసంగం చివర్లో రాష్ట్రపతి బాగా అలసిపోయారు. మాట్లాడలేకయారు. పూర్ థింగ్" అని సోనియాగాంధీ వ్యాఖ్యానించారు. దీనిపై మోదీ మాట్లాడుతూ.. "ద్రౌపది ముర్ము మాతృబాష హిందీ కాదు, ఒడియా. ఈరోజు పార్లమెంటులో ఎంతో ఉత్తేజకరమైన ప్రసంగం చేశారు. కానీ రాజకుటుంబం మాత్రం ఆమెను అమానించడం మొదలుపెట్టారు. ఆమె ప్రసంగం బోర్ కొట్టిందని ఒకరు అంటే, 'పూర్ థింగ్' అంటూ మరొకరు వ్యాఖ్యానించారు. ఇది పదికోట్ల మంది గిరిజనులకు అవమానించడమే. దేశంలోని ప్రతి ఒక్కరికీ ఇది అవమానమే. వీళ్లు విదేశాల్లో దేశ ప్రతిష్టను దిగజారుస్తుంటారు, అర్బన్ నక్సల్ గురించి మాట్లాడుతుంటారు. అహంకారంతో నిండిన ఆ రెండు పార్టీలు (ఆప్, కాంగ్రెస్) చేతులు కలపడం పట్ల ఢిల్లీ ప్రజలు అప్రమత్తంగా ఉండాలి" అని మోదీ హెచ్చరించారు.

# ఏడాదిలోనే ప్రభుత్వంపై వ్యతిరేకత

-మొదటిపేజీ తరువాయి

వచ్చిందని, కాంగ్రెస్ వాళ్లు కనబడితే జనాలు కొట్టేలా ఉన్నారన్నారు. ఏ ప్రభుత్వం కావాలని కాంగ్రెస్ సోషల్ మీడియాలో ఓటింగ్ పెట్టారన్నారు. ఇప్పుడే మన ప్రభుత్వం రావాలని ప్రజలు కోరుకుంటున్నారన్నారు.

బీఆర్ఎస్ ప్రభుత్వమే కావాలని ఓట్లు వేశారన్నారు. కాంగ్రెస్ పాలకులు రాష్ట్రాన్ని ఆర్థికంగా దివాళా తీయించారని ఆరోపించారు. గురుకులాల్లో చదువు అగమ్యగోచరమైం దని.. పురుగుల అన్నం పెడుతున్నారని మండిపడ్డారు. తాను చెప్పినా ప్రజలు వినలేదని.. అత్యాశకు పోయి కాంగ్రెస్‌కు ఓటేశారన్నారు. రైతుబంధుకు రాం రాం.. దళితబంధుకు జై భీం చెబుతారని తాను ఎన్నికల సమయంలోనే చెప్పానని గుర్తు చేశారు. తులం బంగారానికి ఆశపడి కాంగ్రెస్‌కు ఓటు వేశారన్నారు. రాబోయే రోజుల్లో విజయం మనదేనన్నారు. మన విజయం తెలంగాణ ప్రజల విజయం కావాలన్నారు. ప్రత్యక్ష పోరాటాలకు బీఆర్ఎస్ శ్రేణులు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. పోరాటం చేస్తే తప్ప ఈ ప్రభుత్వం దిగిరాదన్నారు. ఫిబ్రవరి నెలాఖరులో భారీ సభ పెడుతామని.. బీఆర్ఎస్ శ్రేణులు తరలిరావాలని కోరారు. కాంగ్రెస్ పాలనలో భూముల ధరలు అమాంతం పడిపోయాయని.. రాష్ట్రంలో ప్రాజెక్టులు అక్కడే ఆగిపోయాయని మండిపడ్డారు. సంగమేశ్వర, బసవేశ్వర, కాళేశ్వరం ప్రాజెక్టులను ఎండబెడుతున్నారంటూ ప్రభుత్వంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. అన్ని మబ్బులు ఇప్పుడే తొలగిపోయి నిజాలు బయటకు వస్తున్నాయన్నారు. మంచేదో చెడు ఏదో ప్రజలకు తెలుస్తుందన్నారు. మాట్లాడితే ఫామ్ హౌస్.. ఫామ్ హౌస్ అని బద్నాం చేస్తున్నారన్న కేసీఆర్.. ఫామ్ హౌస్‌లో పంటలు తప్ప ఏముంటాయని ప్రశ్నించారు. ఓట్ల కోసం కాంగ్రెస్ ముస్లింలను వాడుకుంటుందన్నారు. సంగమేశ్వర, బసవేశ్వర ఎత్తిపోతల టెండర్లు ఎందుకు పిలువలేదని ప్రశ్నించారు. కాంగ్రెస్ పాలనపై అంతా అసంతృప్తే ఉందన్నారు. అన్ని వర్గాలను కాంగ్రెస్ ముంచిందన్నారు. పాలనా వైఫల్యాలను నిలదీస్తే కేసులు పెడుతున్నారని ఆరోపించారు.

# కేసీఆర్... దమ్ముంటే అసెంబ్లీకి రా!

-మొదటిపేజీ తరువాయి

అసెంబ్లీకి వస్తే అందుకు సంబంధించిన లెక్కలు సైతం చెబుతానని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. కేసీఆర్ అప్పులు అప్పగించినా.. అధైర్య పడకుండా తాము పథకాలు అమలు చేస్తున్నామన్నారు. కేసీఆర్ పెట్టిన ఇబ్బందులకు గత సార్వత్రిక ఎన్నికల్లో ప్రజలు గుడ్డు సున్నా ఓట్లు ఇచ్చారంటూ ఎద్దేవా చేశారు.

**హామీలు ఇచ్చి..**

పాలమూరును సైతం కేసీఆర్ ఎండబెట్టారంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజలు బాధపడుతున్నారని కేసీఆర్ అంటున్నారని.. కానీ ఎవరూ బాధపడడం లేదని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. కేసీఆర్ మాదిరి హామీలను తాము ఎగ్గొట్టమన్నారు. గత ప్రభుత్వ హయాంలో పదేళ్లలో ఇవ్వలేని ఉద్యోగాలను ఏడాదిలో ఇచ్చామని గుర్తు చేశారు.

రుణ మాఫీ వడ్డిలకే సరిపోయింది..

గత ప్రభుత్వం విద్యా శాఖను సైతం నిర్వీర్యం చేసిందంటూ కేసీఆర్‌పై సీఎం రేవంత్‌రెడ్డి నిప్పులు చెరిగారు. రూ.16 వేల కోట్ల మిగులు బడ్జెట్ ఉన్న రాష్ట్రాన్ని అప్పగించామని వివరించారు. ఆ ధనిక రాష్ట్రం తెలంగాణను కాస్తా అప్పుల రాష్ట్రంగా మార్చారని విమర్శించారు. 2023లో తమకు రూ.7 లక్షల కోట్లు అప్పు చేసి అప్పగించారన్నారు. గత ప్రభుత్వం రూ.18 వేల కోట్లే రుణమాఫీ చేసిందని గుర్తు చేశారు. ఇది రుణమాఫీ వడ్డీలకే సరిపోయిందన్నారు. 60 రోజుల్లోనే రూ. 2లక్షల రుణమాఫీ చేశామని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు.

**సోషల్ మీడియాలో లైక్‌లు చూసి సంబరం..**

సోషల్ మీడియాలో తన కంటే ఎక్కువ లైక్‌లు.. వచ్చాయని కేసీఆర్ చెబుతున్నారని సీఎం రేవంత్‌రెడ్డి వ్యంగ్యంగా అన్నారు. కేంద్ర మంత్రి, సీఎంగా చేసిన వ్యక్తి.. లైక్‌లు ఎక్కువ వచ్చాయని సంబరపడుతున్నారంటూ ఎద్దేవా చేశారు. అసెంబ్లీకి వచ్చి చర్చలో పాల్గొను.. నువ్వో నేనో చూసుకుందామని కేసీఆర్‌కు స్పష్టం చేశారు. ఫాంహౌస్‌లో ఉన్న కేసీఆర్‌కు.. ప్రజలతో సంబంధాలు తెగిపోయినట్లున్నాయన్నారు.

**బీఆర్ఎస్ మారలేదు...**

ప్రజలు తిరస్కరించినా బీఆర్ఎస్ మాత్రం మారలేదని చెప్పారు. అంతకుముందు రంగారెడ్డి జిల్లాలో సీఎం రేవంత్‌రెడ్డి పర్యటించారు. ఆ క్రమంలో150 ఏళ్లు పూర్తి చేసుకొన్న మొగిలిగిద్ద జిల్లా పరిషత్ పాఠశాల వార్షికోత్సవ కార్యక్రమంలో సీఎం రేవంత్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మొగిలిగిద్ద పాఠశాలకు అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్‌ను మంజూరు చేస్తున్నట్లు ఆయన ప్రకటించారు. ఎందరో





ప్రముఖులు ఈ పాఠశాల్లో చదివారని గుర్తు చేశారు. అలాగే ఈ పాఠశాలను అద్భుతంగా తీర్చిదిద్దాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. గత ప్రభుత్వం ఈ పాఠశాలను పట్టించుకోలేదని మండిపడ్డారు. మొగిలిగిద్ద పాఠశాల అభివృద్ధికి.. నిధులు మంజూరు చేయాలని ఉన్నతాధికారులను ఆదేశించానని చెప్పారు. మొగిలిగిద్దకు సుమారు రూ.16 కోట్ల నిధులు మంజూరు చేయనున్నట్లు సీఎం రేవంత్‌రెడ్డి ప్రకటించారు.

**55 రోజుల్లోనే..**

గత ప్రభుత్వం హయాంలో టీచర్ నియామకాలు జరగలేదన్నారు. తమ ప్రభుత్వం రాగానే 11 వేల టీచర్ పోస్టులు భర్తీ చేశామని వివరించారు. గతంలో నోటిఫికేషన్లు ఇస్తే ఏళ్ల తరబడి నియామక ప్రక్రియ జరిగేదన్నారు. కానీ తమ ప్రభుత్వం 55 రోజుల్లోనే డీఎస్సీ నియామక ప్రక్రియ పూర్తి చేసిందని గుర్తు చేశారు. ఇక గత ప్రభుత్వం యూనివర్సిటీలను సైతం నిర్లక్ష్యం చేసిందన్నారు. గత సర్కార్.. వాటిని పునరావాస కేంద్రాలుగా మార్చారని విమర్శించారు. అయితే తమ ప్రభుత్వం రాగానే వీసీలను నియమించామని.. ప్రొఫెసర్ల రిటైర్మెంట్ వయస్సు 65 ఏళ్లకు పెంచామని సీఎం రేవంత్‌రెడ్డి ఈ సందర్భంగా గుర్తు చేశారు.

**ఖర్చు కాదు.. భవిష్యత్తుపై పెట్టుబడి..**

విద్యపై చేసేది ఖర్చు కాదని.. భవిష్యత్తుపై పెట్టుబడి అని సీఎం రేవంత్‌రెడ్డి అభివర్ణించారు. విద్యా శాఖ తన వద్దే ఉందని.. నిత్యం పర్యవేక్షిస్తున్నానని తెలిపారు. గత ప్రభుత్వం డైట్, కాస్మోటిక్ ఛార్జీలను పెంచ లేదన్నారు. సాంకేతిక నైపుణ్యాలను పెంచాలని.. యంగ్ ఇండియా స్కిల్ వర్సిటీని ఏర్పాటు చేస్తున్నామని సీఎం రేవంత్‌రెడ్డి ప్రకటించారు.

**మట్టిలో మాణిక్యాలు..**

దేశంలో 140 కోట్ల జనాభా ఉన్నా.. బంగారు పతకం సాధించలేదని.. కానీ దక్షిణకొరియాలో కోటి మంది ఉన్నా 32 బంగారు పతకాలు సాధించిందని గుర్తు చేశారు. మట్టిలో మాణిక్యాలను వెలికితీయడానికి.. యంగ్ ఇండియా స్పోర్ట్స్ వర్సిటీ ఏర్పాటు చేస్తున్నట్లు సీఎం రేవంత్‌రెడ్డి ప్రకటించారు. పతకాలు సాధించిన క్రీడాకారులకు ఉద్యోగాలతోపాటు నగదు ప్రోత్సహకాలు సైతం ఇస్తున్నామన్నారు. గతంలో సమాజ సమస్యలను సైతం.. యూనివర్సిటీ విద్యార్థులు పరిష్కరించేవారని గుర్తు చేశారు. అయితే ప్రస్తుతం యూనివర్సిటీలు తమ ప్రాభవాన్ని కోల్పోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ విద్యాసంస్థలను సైతం బలోపేతం చేస్తున్నామని స్పష్టం చేశారు. తరగతి గదుల్లోనే దేశ భవిష్యత్తు ఉందని ఈ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. ఏదైనా లోపాలుంటే సవరించుకుని తమ ప్రభుత్వం ముందుకెళు_ందని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు.

# బీజేపీ ఆఫీసు ఉన్న ప్రాంతానికి గద్దర్ పేరు

హైదరాబాద్: గద్దర్‌తో తనకు సన్నిహిత సంబంధాలు ఉన్నాయని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. ఇవాళ(శుక్రవారం) రవీంద్ర భారతిలో గద్దర్ 77వ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీఎం రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు జూపల్లి కృష్ణారావు, పొన్నం ప్రభాకర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి మీడియాతో మాటా_డారు. గద్దర్ తనను ఎప్పుడూ ప్రోత్సహించేవారని చెప్పారు. సమాజమే తన కుటుంబంగా భావించారని.. ఒంటరి అనే భావన తనకు వచ్చినప్పుడల్లా.. గద్దర్ దగ్గరకు వెళ్లేవాడినని గుర్తుచేసుకున్నారు. 'నీ బాధ్యత నెరవేర్చు.. ప్రజలకు నీకు అవకాశం ఇస్తారు' అని గద్దర్ అనేవారని చెప్పారు. కుటుంబం కంటే సమాజ శ్రేయస్సుకే గద్దర్ నిత్యం కృషిచేసేవారని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. గద్దర్ చెప్పినట్లే తన బాధ్యత నెరవేర్చాను.. ప్రజలు అవకాశం ఇచ్చారని చెప్పారు. సమాజానికి స్ఫూర్తినిచ్చేలా గద్దర్ అవార్డు ఉండాలని భావించామన్నారు. గద్దర్ పేరిట అవార్డు ఇవ్వడమంటే.. ఏటా ఆయనను స్మరించుకోవడమేనని చెప్పారు. గద్దర్ అవార్డుల బాధ్యతను డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్కకు అప్పగించామని అన్నారు. గద్దర్ మృతదేహాన్ని తీసుకెళ్తే.. గత కేసీఆర్ ప్రభుత్వం ఎల్బీ స్టేడియానికి తాళం వేసిందని మండిపడ్డారు. గద్దరన్న చివరిచూపు ప్రజలందరికీ దక్కాలని ఎల్బీ స్టేడియానికి తీసుకొచ్చామని సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. గద్దర్ చివరి శ్వాస వరకూ తాను నమ్మిన సిద్ధాంతాల కోసం జీవించారని అన్నారు. పద్మ అవార్డులు ఇవ్వాలని ఐదుగురి పేర్లు కేంద్ర ప్రభుత్వానికి సిఫార్సు చేశామని గుర్తుచేశారు. గద్దర్, గోరటి వెంకన్న, చుక్కా రామయ్య, అందెశ్రీ, జయధీర్ తిరుమలరావు పద్మ అవార్డులు ఇవ్వాలని ప్రతిపాదించామని చెప్పారు. పక్క రాష్ట్రానికి ఐదు అవార్డులు ఇచ్చారని.. వాళ్లకంటే తాము ప్రతిపాదించినవాళ్లు తక్కువా? అని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రశ్నించారు. కేంద్రమంత్రి బండి సంజయ్‌కు సీఎం రేవంత్‌రెడ్డి కౌంటర్ ఇచ్చారు. గద్దరన్నపై అనుచిత వ్యాఖ్యలు చేస్తే ఊరుకోమని హెచ్చరించారు. బీజేపీ ఆఫీస్ ఉన్న ప్రాంతానికి గద్దర్ పేరు పెడతామని సంచలన వ్యాఖ్యలు చేశారు. గద్దర్‌కు వ్యతిరేకంగా మాట్లాడితే చూస్తూ ఊరుకోమని వార్నింగ్ ఇచ్చారు. గద్దర్‌ను అవమానిస్తే తగిన శాస్తి చేస్తామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి హెచ్చరించారు.

**ఉగాది సందర్భంగా గద్దర్ అవార్డులు: డిప్యూటీ సీఎం**

తెలుగు సినీ రంగానికి.. గద్దర్ పేరుతో తెలంగాణ ఫిలిం అవార్డులు ఇవ్వబోతున్నామని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క తెలిపారు. ఉగాది సందర్భంగా గద్దర్ తెలంగాణ ఫిలిం అవార్డులు ఇవ్వబోతున్నామని ప్రకటించారు. గద్దర్‌కు కులం, మతం లేదు.. ఆయన విశ్వ మానవుడని అభివర్ణించారు. గద్దర్ తెలంగాణలో పుట్టడం మన అదృష్టమని ఉద్ఘాటించారు. గద్దర్ జయంతి, వర్ధంతిని అధికారికంగా చేస్తారని ఎవరూ ఊహించి ఉండరని చెప్పారు. గద్దర్ జయంతి, వర్ధంతిని అధికారికంగా చేయాలని సీఎం రేవంత్ రెడ్డి నిర్ణయించారని అన్నారు. పాట, మాటతో లక్షలాదిమందిని ప్రభావితం చేశారని చెప్పుకొచ్చారు. ప్రత్యేక తెలంగాణ ఉద్యమం కోసం గద్దర్ ప్రత్యేక పాట రాశారని గుర్తుచేశారు. గద్దర్ పాట తెలంగాణ ప్రజలను కదిలించిందని చెప్పారు. ఐదుగురికి పద్మ అవార్డులు ఇవ్వాలని కేంద్రానికి ప్రతిపాదన చేశామని చెప్పారు. గద్దర్, గోరటి వెంకన్న తదితరులకు ఇవ్వాలని లేఖ రాశామని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క అన్నారు.

## రైతు భరోసా డబ్బులు వేయండి

-మొదటిపేజీ తరువాయి

ఊరుకునేది లేదు. రైతు భరోసా పథకం కొనసాగుతున్న పథకమే అయినందున ఎన్నికల సంఘం నుండి ఎలాంటి ఇబ్బందులు ఉండబోవన్నారు. పైగా జరిగే ఎన్నికలు పట్టభద్రులు, ఉపాధ్యాయులకు సంబంధించినవి అయినందును ఎన్నికలను ప్రభావితం చేసే అవకాశాలు కూడా లేవన్నారు. అవసరమైతే బీజేపీ పక్షాన పార్టీ రాష్ట్ర అధ్యక్షులు కిషన్ రెడ్డి ద్వారా ఎన్నికల సంఘానికి లేఖ పంపిందుకు కూడా సిద్ధమన్నారు. ఈ మేరకు బండి సంజయ్ శుక్రవారం ప్రకటన విడుదల చేశారు. తక్షణమే అఖిల పక్ష సమావేశాన్ని నిర్వహించి రైతు భరోసా సహా ఇటీవల ప్రారంభించిన ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డులు, ఇండ్ల నిర్మాణ లబ్ధిదారులను వెంటనే ఎంపిక చేసి మంజూరు చేయాలని కోరారు. ఒకవేళ ఎన్నికల సంఘం కోడ్ సాకుతో ఆయా పథకాలను నిలిపివేయాలని చూస్తే ఊరుకోబోమని హెచ్చరించారు. ఒకవేళ ఎన్నికల సంఘం అభ్యంతరం వ్యక్తం చేస్తే అఖిలపక్షంతో కలిసి కేంద్ర ఎన్నికల సంఘాన్ని కలిసి రైతుల ఖాతాల్లో రైతు భరోసా పైసలు జమ చేసేందుకు అనుమతి తీసుకుందామని కోరారు. ఇప్పటికే ఏడాది పాటు రైతు భరోసా పైసలు అందక రైతులు తీవ్రంగా నష్టపోయారన్నారు. ఈ నెలలోనైనా ప్రస్తుతం గిట్టుబాటు ధర రాక, పంట పెట్టుబడులు పెరిగి రైతులు తీవ్రమైన ఇబ్బందుల్లో ఉన్నారని, ఈ తరుణంలో చేతికందే సొమ్మును కూడా ఆపేస్తే రైతు నోట్లో మట్టికొట్టినట్లే అవుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. దీంతోపాటు రాష్ట్రవ్యాప్తంగా 40 లక్షల మంది రేషన్ కార్డుల కోసం ఎదురు చూస్తున్నారని, వీరిలో 40 వేల మందికి మాత్రమే మంజూరు చేసి మిగిలిన 99 శాతం మంది పేదల కడుపు కొట్టడం అమానవీయమన్నారు. అట్లాగే వ్యవసాయ భూమిలేని 10 లక్షల మంది కూలీల కుటుంబాల బ్యాంకుల్లో ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కింద ఎకరాకు రూ.6 వేల చొప్పున డబ్బులు జమ చేస్తామని హామీ ఇచ్చిన ప్రభుత్వం 20 వేల 336 మంది ఖాతాల్లోనే డబ్బులు జమ చేసి, మిగిలిన 9 లక్షల 79 వేల మందికిపైగా కూలీలకు జమ చేయకపోవడం అన్యాయమన్నారు.

## ఇంకా ఎంత సమయం కావాలి?

-మొదటిపేజీ తరువాయి

తీసుకోవాలని గత ఏడాది మార్చిలో చెప్పినా ఇంత వరకు నిర్ణయం తీసుకోలేదని కౌషిక్ రెడ్డి తరపు న్యాయవాది కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. తగిన సమయంలో స్పీకర్ నిర్ణయం తీసుకోవడం లేదని న్యాయవాది తెలిపారు. ఈ వ్యవహారంలో ఇప్పటికే ఎమ్మెల్యేలకు నోటీసులు ఇచ్చామని అసెంబ్లీ కార్యదర్శి తరపు సీనియర్ న్యాయవాది ముకుల్ రోహత్గి.. కోర్టుకు చెప్పారు. నిర్ణయం తీసుకోవడానికి స్పీకర్ ఎమ్మెల్యేలకు తగిన సమయం ఇవ్వాలని గతంలో సుప్రీంకోర్టు ఆదేశాలు ఇచ్చిందని రోహత్గి గుర్తు చేశారు. "బీఆర్ఎస్ ఎమ్మెల్యేల ఫిరాయింపులపై నిర్ణయం తీసుకోవడానికి... మీ దృష్టిలో తగిన సమయం అంటే ఎంత? రీజనబుల్ టైమ్ అంటే.. మహారాష్ట్ర తరహాలో శాసనసభ గడువు ముగిసేవరకా ?" అంటూ తెలంగాణ స్పీకర్‌ను సుప్రీం ధర్మాసనం సూటిగా ప్రశ్నించింది. స్పీకర్‌ను అడిగి నిర్ణయం చెపుతామని సీనియర్ న్యాయవాది ముకుల్ రోహత్గి తెలిపారు. ఎంత సమయం కావాలో మీరే స్పీకర్‌ను కనుక్కొని చెప్పాలని రోహత్గికి జస్టిస్ బీఆర్ గవాయ్ ధర్మాసనం సూచించింది. తదుపరి విచారణను వచ్చే వారానికి సుప్రీం కోర్టు వాయిదా వేసింది. సుప్రీంకోర్టులో బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కడియం శ్రీహరి, దానం నాగేందర్ , తెల్ల వెంకటరావుపై అనర్హత వేటు వేయాలనే పిటిషన్‌పై కోర్టు విచారణ జరిపింది. బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు పాడి కౌశిక్ రెడ్డి, వివేకానంద ఈ పిటిషన్ దాఖలు చేశారు. బీఆర్ఎస్ పై గెలిచి కాంగ్రెస్ పార్టీలోకి కడియం, దానం నాగేందర్ ,

**CHANGE OF NAME**

I, Edara Nagamani W/o Suryanarayana, currently residing at 3-45/4, Bankapuram, Nidamanoor Mandalam, Nalgonda District, Telangana, 508278, here by confirm that I have changed my name to Eedhara Nagamani W/o Suryanarayana for all future purposes and official communi cations .I kindly request you to change my name in all your records passport accordingly. Please treat this as my official confirmation for the name change.

Eedhara Nagamani
(Contact Information: 9963336051)

# బాసరలో ఘనంగా వసంత పంచమి వేడుకల నిర్వహణ.





## భక్తులకు ఇబ్బందులు తలెత్తకుండా పటిష్ట చర్యలు.

## జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్.

**నిర్మల్ అర్బన్ జనవరి 31 ( ప్రజాజ్యోతి ) :** వసంత పంచమికి బాసరకు వచ్చే భక్తులకు ఇబ్బందులు తలెత్తకుండా పటిష్ట చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం బాసరలో పర్యటించిన కలెక్టర్ వసంత పంచమి వేడుకలకు సంబంధించి ఏర్పాట్లను పరిశీలించారు. ముందుగా గోదావరి పుష్కర ఘాట్ ను అధికారులతో కలిసి పరిశీలించారు. గోదావరి పుష్కర ఘాట్ ప్రదేశంలో నిరంతరం పారిశుద్ధ్య కార్యక్రమాలు కొనసాగించాలన్నారు. ఎప్పటికప్పుడు బ్లీచింగ్ పౌడర్ ను చల్లాలని సూచించారు. గోదావరి నదిలో స్నానమాచరించిన భక్తులు దుస్తులు మార్చుకునేందుకు వీలుగా అవసరమైన గదులను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. నది వద్ద గజ ఈతగాళ్లను సిద్ధంగా ఉంచాలని తెలిపారు. రాత్రి వేళల్లో ఇబ్బందులు కలగకుండా అవసరమైన విద్యుత్ దీపాలను అమర్చాలని సూచించారు.అనంతరం బాసర శ్రీ జ్ఞాన సరస్వతి దేవి అమ్మవారిని కలెక్టర్ దర్శించుకున్నారు. ఆలయ పూజారులు కలెక్టర్ కు స్వాగతం పలికారు. అనంతరం అమ్మవారి తీర్థ ప్రసాదాలను అందజేశారు. అనంతరం వి ఐ పి గెస్ట్ హౌస్ లో అధికారులతో కలిసి వసంత పంచమి వేడుకల నిర్వహణపై కలెక్టర్ సమావేశం నిర్వహించారు. బాసరలో ఫిబ్రవరి 1 నుండి 3 వరకు వసంత పంచమి వేడుకలను ఘనంగా నిర్వహించాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. వేడుకల పర్యవేక్షణకు భైంసా ఆర్డిఓ ను ప్రత్యేక అధికారిగా నియమించినట్లు తెలిపారు. వసంత పంచమికి బాసరకు వచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లను పూర్తి చేయాలన్నారు. భక్తుల రద్దీని ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ దర్శనానికి అనుమతించాలన్నారు. ఆలయానికి వచ్చే భక్తులకు ఇబ్బంది కలగకుండా త్రాగునీరు, బయోటాయిలెట్ లను ఏర్పాటు చేయాలన్నారు. నిరంతరం పారిశుధ్య కార్యక్రమాలను కొనసాగిస్తూ పరిశుభ్రతను పాటించాలన్నారు. శిశువులకు పాలిచ్చేందుకు వీలుగా బేబీ ఫీడింగ్ గదులను ఏర్పాటు చేయాలన్నారు. గోదావరి పుష్కర ఘాట్, ఆలయ పరిసరాలన్నీ సీసీ కెమెరాలు పర్యవేక్షణలో ఉంచాలన్నారు. ఆలయం సమీపంలో 108, అంబులెన్స్, అగ్నిమాపక యంత్రాలని అందుబాటులో ఉంచి ఎటువంటి వాంఛనీయ ఘటనలు ఏర్పడకుండా జాగ్రత్త వహించాలన్నారు. వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసి, వైద్యులను, అత్యవసర మందుల్ని అందుబాటులో ఉంచాలన్నారు. కంట్రోల్ రూమ్, హెల్ప్ డెస్క్ లను ఏర్పాటు చేయాలని సూచించారు. రైల్వే స్టేషన్, బస్టాండ్ ల నుండి భక్తులు ఆలయానికి సులువుగా చేరుకునే విధంగా రోడ్డు మార్గాన్ని తెలిపే విధంగా బోర్డులను ఏర్పాటు చేయాలన్నారు. ఆలయంలో ప్రవేశం, నిష్క్రమణ, త్రాగునీరు, మరుగుదొడ్ల వివరాలు తెలిపే విధంగా సూచన బోర్డులను ఏర్పాటు చేయాలని తెలిపారు. పార్కింగ్ సమస్య తలెత్తకుండా చర్యలు తీసుకోవాలన్నారు. పోలీసు శాఖ సమన్వయంతో పటిష్ట బందోబస్తు చేపట్టాలన్నారు. ఆలయాన్ని అందమైన పూలు, లైటింగ్ తో అలంకరించాలని సూచించారు. రెవెన్యూ, పోలీస్, పంచాయతీ రాజ్, దేవాదాయ శాఖల అధికారులు, సిబ్బంది సమన్వయంతో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా వసంత పంచమి వేడుకలను ఘనంగా నిర్వహించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో ఆర్ డి ఓ కోమల్ రెడ్డి, బాసర దేవాలయ ఈవో సుధాకర్ రెడ్డి, జిల్లా పంచాయతీ అధికారి శ్రీనివాస్, ఆర్ అండ్ బి ఈఈ అశోక్ కుమార్, మిషన్ భగీరథ ఈ సందీప్, తహసిల్దార్ పవన్ చంద్ర, రెవెన్యూ, పోలీస్, పంచాయతీ, దేవాదాయ శాఖల అధికారులు సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ఫిబ్రవరి 15న సెలవు దినంగా ప్రకటించాలి

## అఖిల భారత గిరిజన సమాఖ్య జిల్లా అధ్యక్షుడు పవార్ పితా నాయక్



**నార్నూర్ జనవరి 31(ప్రజా జ్యోతి ) :** సేవాలాల్ మహారాజ్ పుట్టిన రోజైన ఫిబ్రవరి 15 తేదీన సెలవు దినంగా ప్రకటించాలని అఖిల భారత గిరిజన సమాఖ్య ఆసిఫాబాద్ జిల్లా అధ్యక్షుడు పవార్ పితా నాయక్ కోరారు. శుక్రవారం ఆయన స్థానిక విలేఖర్లతో మాట్లాడుతూ ప్రతి తండాలో సేవాలాల్ మహారాజ్ మేరమ్మయాడి గుడి నిర్మించాలన్నారు. ఆసిఫాబాద్ జిల్లా, ప్రాంతాల్లో సేవాలాల్ మహారాజ్ మేరమ్మయాడి దేవాలయాలు నిర్మాణాలకు కేటాయించాలని కోరారు. సేవాలాల్ మహారాజ్ జీవిత చరిత్ర లో పాఠ్య పుస్తకాలలో చర్చించాలని, జయంతి రోజున జిల్లా లో నిర్వహించేందుకు ఒక్కొక్క జిల్లాకు కోటి రూపాయలు కేటాయించాలని కోరారు.

# రేపు స్వచ్ఛభారత్ కు పిలుపునిచ్చిన ఎమ్మెల్యే



## బాసరకు పెద్ద మొత్తంలో బిజెపి కార్యకర్తలు తరలిరావాలని పిలుపు

## వసంత పంచమి వేళ ప్రభుత్వం ఏర్పాట్లు చేయకపోవడంతో ఆగ్రహం



**బాసర జనవరి 31 (ప్రజా జ్యోతి) :** బాసర జ్ఞాన సరస్వతి అమ్మవారి సన్నిధిలో వసంత పంచమి ఏర్పాట్లలో ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించడంతో ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ ఆగ్రహం వ్యక్తం చేశారు. మూడు రోజుల నుండి అధికారులకు ప్రభుత్వానికి విన్నవిస్తున్నప్పటికీ గోదావరి ఘట్ల ను శుభ్రపరచకపోవడంతో అసంతృప్తికి లోనయ్యారు. హిందువుల పండుగ అంటే ప్రభుత్వానికి ఎందుకంత వివక్షో అర్థం కావడం లేదన్నారు. భక్తులు పుణ్య స్థానాలు ఆచరించే పవిత్ర జలం అపరిశుభ్రతతో ఉంటే ఎలా అని ప్రశ్నించారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి అన్ని ఏర్పాట్లు చేయా లన్నారు. రేపు ఉదయం 9 గంటలకు బాసర అమ్మవారి క్షేత్రంలో గోదావరి నది స్నాన ఘట్టాల వద్ద స్వచ్ఛ భారత్ కార్యక్రమాన్ని చేపట్టనున్నామని, పెద్ద మొత్తంలో బీజేపీ కార్యకర్తలు తరలిరావాలన్నారు. స్వచ్ఛభారత్ ఘట్లను పరిశుభ్రం చేద్దామన్నారు. అనంతరం ప్రభుత్వ తీరుపై శాంతియుతంగా నిరసన తెలుపుతామన్నారు.

# ఘనంగా గద్దర్ జయంతి





## జేత్వాన్ బుద్ధ విహార్ వాంకిడి

**వాంకిడి, జనవరి 31( ప్రజా జ్యోతి ) :** కుంరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా వాంకిడి మండల కేంద్రంలోని తన రచనలతో.... గానంతో తెలంగాణ మలిదశ ఉద్యమంలో తెలంగాణ జాతిని జాగృతి పరిచిన విప్లవ కవి... గాయకుడు ప్రజా యుద్ధనౌక గద్దర్ 77 జయంతి నీ వాంకిడి మండల కేంద్రంలోని జేత్వాన్ బుద్ధ విహార్ లో ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా భారతీయ బౌద్ధ మహా సభ జిల్లా అధ్యక్షులు అశోక్ మాహుల్కర్ మాట్లాడుతూ జీవితాంతం ప్రజలలో ఉంటూ , ప్రజల సమస్య కొరకు పోరాడిన గొప్ప విప్లవ యోధుడు గద్దర్ అని అన్నారు. సమాజంలోని అణగారిన ప్రజల తన ఆట పాటలతో చైతన్యం కల్పించాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో భారతీయ బౌద్ధ మహాసభ జిల్లా ఆర్గనైజర్ విజయ్ ఉప్రే, అంబేద్కర్ సంఘం నాయకులు సమాజ అధ్యక్షులు విలాస్ కోబ్రాగడే రాజేంద్ర ప్రసాద్ మహాత్మా, సమతా సైనిక్ దళ్ ఇంచార్జ్ దుర్గం సందీప్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు నారాయణ, యువజన అధ్యక్షులు దుర్గం ప్రశాంత్ ,నాయకులు రోషన్ ఉప్రే, దుర్గం శ్యామ్ రావు డోంగుజి, లహుజి సాగ్రామ్ దుర్గే, నాగ్ సేన్ , వివేక్, అరుణ్ ,ఇంద్రజిత్ , ప్రతాప్ , దుర్గం మనోజ్, సెల్వట్కర్ భీంరావు , దుర్గం మును,చూనర్ కార్ లడ్డు, ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.

# జన్నారం మండలంలో ఘనంగా గద్దర్ జయంతి వేడుకలు



**జన్నారం జనవరి 31( ప్రజా జ్యోతి న్యూస్ ):** జన్నారం మండలం పొనకల్ పట్టణంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద ప్రజా యుద్ధ నౌక గద్దర్ 76వ జయంతి వేడుకలను మాల మహానాడు జన్నారం మండల కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు. వేసి ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు మండల అధ్యక్షుడు దాముక కరుణాకర్, ఏఎంసీ చైర్మన్. దుర్గమ్ లక్ష్మీనారాయణ, వైస్ చైర్మన్. పసివుల్లా,మాజీ మండల అధ్యక్షులు జక్కుల సురేష్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ముజఫర్ అలీ ఖాన్, నాయకులు సుభాష్ రెడ్డి, మోహన్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి. ఎర్ర చంద్రశేఖర్, మాజీ ఎంపిటిసి రియాజుద్దీన్, మాజీ ఏఎంసీ చైర్మన్. ముత్యం సతీష్ మరియు సంఘ నాయకులు కోడి ఇసాక్, సిటీ మల్ల భరత్ కుమార్, బొట్ల సంజీవ్, కోల పద్మారావు, కండ్ల సతీస్, సభ్యులు, యువజన నాయకులు శరత్, నవీన్, టింకుల్, హరీష్, పలు పార్టీల నాయకులు, గద్దర్ అన్న అభిమానులు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# జన్నారం: 'చేసిన అభివృద్ధి చిరస్థాయిగా నిలుస్తుంది'



**జన్నారం జనార్ 31 (ప్రజా జ్యోతి న్యూస్) :** జన్నారం విధి నిర్వహణలో చేసిన అభివృద్ధి ప్రజల్లో చిరస్థాయిగా నిలుస్తుందని జన్నారం ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు చిలువేరు నరసయ్య అన్నారు. శుక్రవారం జాన్నారం మండల కేంద్రంలోని TDC సెంటర్లో మండల MPDOగా విధులు నిర్వహించి శుక్రవారం పదవీ విరమణ పొందిన ఎంపీడీవో శశికళను సత్కరించారు. మండలాన్ని అభివృద్ధి పథంలో నడిపిన ఉత్తమ ఎంపీడీవోగా కలెక్టర్ చేతుల మీదుగా అవార్డు తీసుకున్నరన్నారు

# వాసవి మాత ఆత్మార్పణ రోజు పురస్కరించుకొనిప్రత్యేక పూజలు




**జన్నారం జన్నారం 31( ప్రజా జ్యోతి న్యూస్ ) :** జన్నారం మండలం పొనకల్ పట్టణంలోని మహాలక్ష్మి సమేత ఆంజనేయ స్వామి ఆలయంలో ఈరోజు వాసవి మాత ఆత్మార్పణ రోజుని పురస్కరించుకొని వాసవి మాత చిత్రపటానికి ప్రత్యేక అలంకరణ చేసి విశేష పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో వేద పండితులు గుండి గణేష్ శర్మ ఆధ్వర్యంలో మహిళలు కుంకుమ పూజలు, అభిషేకాలు, నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల ఆర్యవైశ్య సంఘం గౌరవ అధ్యక్షుడు జక్కు సత్తయ్య, మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు జక్కు భూమేష్, కోశాధికారి. మల్యాల కిరణ్, మరియు వైశ్య సంఘం సభ్యులు శిల రమేష్. కొత్త వేణు, పబ్బ సంతోష్, గోలి చందు, సత్యనారాయణ, లచ్చన్న, అంజన్న, మరియు అధిక సంఖ్యలో మహిళలు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్జీయూకేటీలో ఎలక్ట్రిక్ వెహికల్ అప్లికేషన్ల కోసం పవర్ ఎలక్ట్రానిక్స్‌పై వర్క్‌షాప్











**బాసర జనవరి 31 (ప్రజా జ్యోతి) :** బాసర ఆర్జీయూకేటీలో ఎలక్ట్రికల్ అండ్ ఎ లక్ట్రానిక్స్ ఇంజనీరింగ్ విభాగం ఆధ్వర్యంలో "ప వర్ ఎలక్ట్రానిక్స్ ఫర్ ఎల క్ట్రిక్ వెహికల్ అప్లికేషన్స్" అ నే అంశంపై మూడు రోజుల వర్క్‌షాప్‌ను నిర్వహించడం జరుగుతుంది. ఈ కార్యక్రమానికి ఓ ఎస్ డి ప్రొఫెసర్ మురళీధర్షన్, ఏవో రణధీర్ సాగిలతో కలిసి ప్రారంభ ఉపన్యాసం చేశారు. పరిశోధన, ఆవిష్కరణలను ప్రోత్సహించడంలో వైస్-ఛా న్సలర్ తన నిరంతర మద్దతుకు కృతజ్ఞతలు తెలిపారు. పరిశ్రమ, విద్యార ంగానికి చెందిన నిపుణులను ఒకచోటకు చేర్చి విద్యార్థుల, అధ్యా పకులతో వారి జ్ఞానం, నైపుణ్యాన్ని పంచుతుందని తెలిపారు. వర్క్‌షాప్ ప వర్ ఎలక్ట్రానిక్స్, ఎలక్ట్రిక్ వాహనాలలో వాటి అప్లికేషన్‌లపై సమగ్ర అవ గాహన కల్పించడం లక్ష్యంగా పెట్టుకున్నామని కోఆర్డినేటర్ లక్ష్మణ్ ము త్యం తెలిపారు. మొదటి రోజు, వర్క్‌షాప్‌లో కవిరైస్ టెక్నాలజీస్ సీఈఓ డాక్టర్ కవిత కిరణ్ ప్రసాద్ మాట్లాడుతూ ప్రపంచ సాంకేతిక రంగంలో ఎలక్ట్రికల్ ట్రాక్షన్ మోటార్ ద్వారా వెహికల్స్ నడపడం నూతన విప్లవానికి దారి తీసిం దని, వాహనాలకు పవర్ కాం పౌండ్ లతో సాంకేతికతను జోడిస్తే అతి సు లభంగా ఎక్కువ దూరం ప్రయాణించే సామర్థ్యాన్ని పొందగలమని విశ్లేషించారు. ఎలక్ట్రికల్ వాహ నాల కోసం ఎలక్ట్రానిక్స్ బ్యాటరీ మోటార్ లు ఇతర వ్యవస్థలకు విద్యుత్ శక్తి ప్రవాహాన్ని నిర్వహించడంతో అనేక లాభాలు కలిగి ఉన్నాయని తెలిపారు. స్విట్జర్లాండ్‌లోని బ్రగ్స్ లిఫ్టింగ్ అప్లికేషన్ ఇంజనీర్ డాక్టర్ శ్రీరామ్ రంగరా జన్ పవర్ ఎలక్ట్రానిక్స్, ఎలక్ట్రిక్ వెహికల్ అప్లికేషన్‌లలో తాజా పోకడలు, సాంకేతికతలపై ఆచరణాత్మక జ్ఞానం, అంతర్దృష్టులను పొందడానికి విద్యా ర్థులకు వర్క్‌షాప్ లో విలువైన విషయాలను అందిం చారు. విద్యార్థులు, అధ్యాపకుల నుండి ఉత్సాహభరితమైన భాగస్వా మ్యాన్ని లభించడం గొప్ప విషయమని తెలిపారు. కోఆర్డి నేటర్లు శ్రీ లక్ష్మణ్ ముత్యం, శ్రీ వి వినయ్ కుమార్, హెచ్ ఓ డి భావు సింగ్ భూక్య, అసోసియేట్ డి న్స్ డాక్టర్ మహేష్, డాక్టర్ విట్టల్, డాక్టర్ చంద్రశేఖర్, విద్యార్థులు పాల్గొన్నారు

# బాసరలో ఘనంగా వసంత పంచమి వేడుకల నిర్వహణ.

## భక్తులకు ఇబ్బందులు తలెత్తకుండా పటిష్ట చర్యలు.

## జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్.






**బాసర జనవరి 31 (ప్రజా జ్యోతి) :** వసంత పంచమికి బాసరకు వచ్చే భక్తులకు ఇబ్బందులు తలెత్తకుండా పటిష్ట చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం బాసరలో పర్యటించిన కలెక్టర్ వసంత పంచమి వేడుకలకు సంబంధించి ఏర్పాట్లను పరిశీలించారు. ముందుగా గోదావరి పుష్కర ఘాట్ ను అధికారులతో కలిసి పరిశీలించారు. గోదావరి పుష్కర ఘాట్ ప్రదేశంలో నిరంతరం పారిశుద్ధ్య కార్యక్రమాలు కొనసాగించాలన్నారు. ఎప్పటికప్పుడు బ్లీచింగ్ పౌడర్ ను చల్లాలని సూచించారు. గోదావరి నదిలో స్నానమాచరించిన భక్తులు దుస్తులు మార్చుకునేందుకు వీలుగా అవసరమైన గదులను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. నది వద్ద గజ ఈతగాళ్లను సిద్ధంగా ఉంచాలని తెలిపారు. రాత్రి వేళల్లో ఇబ్బందులు కలగకుండా అవసరమైన విద్యుత్ దీపాలను అమర్చాలని సూచించారు. అనంతరం బాసర శ్రీ జ్ఞాన సరస్వతి దేవి అమ్మవారిని కలెక్టర్ దర్శించుకున్నారు. ఆలయ పూజారులు కలెక్టర్ కు స్వాగతం పలికారు. అనంతరం అమ్మవారి తీర్థ ప్రసాదాలను అందజేశారు. అనంతరం వి ఐ పి గెస్ట్ హౌస్ లో అధికారులతో కలిసి వసంత పంచమి వేడుకల నిర్వహణపై కలెక్టర్ సమావేశం నిర్వహించారు. బాసరలో ఫిబ్రవరి 1 నుండి 3 వరకు వసంత పంచమి వేడుకలను ఘనంగా నిర్వహించాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. వేడుకల పర్యవేక్షణకు భైంసా ఆర్డిఓ ను ప్రత్యేక అధికారిగా నియమించినట్లు తెలిపారు. వసంత పంచమికి బాసరకు వచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లను పూర్తి చేయాలన్నారు. భక్తుల రద్దీని ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ దర్శనానికి అనుమతించాలన్నారు. ఆలయానికి వచ్చే భక్తులకు ఇబ్బంది కలగకుండా త్రాగునీరు, బయోటాయిలెట్ లను ఏర్పాటు చేయాలన్నారు. నిరంతరం పారిశుధ్య కార్యక్రమాలను కొనసాగిస్తూ పరిశుభ్రతను పాటించాలన్నారు. శిశువులకు పాలిచ్చేందుకు వీలుగా బేబీ ఫీడింగ్ గదులను ఏర్పాటు చేయాలన్నారు. గోదావరి పుష్కర ఘాట్, ఆలయ పరిసరాలన్నీ సీసీ కెమెరాలు పర్యవేక్షణలో ఉంచాలన్నారు. ఆలయం సమీపంలో 108, అంబులెన్స్, అగ్నిమాపక యంత్రాలని అందుబాటులో ఉంచి ఎటువంటి వాంఛనీయ ఘటనలు ఏర్పడకుండా జాగ్రత్త వహించాలన్నారు. వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసి, వైద్యులను, అత్యవసర మందుల్ని అందుబాటులో ఉంచాలన్నారు. కంట్రోల్ రూమ్, హెల్ప్ డెస్క్ లను ఏర్పాటు చేయాలని సూచించారు. రైల్వే స్టేషన్, బస్టాండ్ ల నుండి భక్తులు ఆలయానికి సులువుగా చేరుకునే విధంగా రోడ్డు మార్గాన్ని తెలిపే విధంగా బోర్డులను ఏర్పాటు చేయాలన్నారు. ఆలయంలో ప్రవేశం, నిష్క్రమణ, త్రాగునీరు, మరుగుదొడ్ల వివరాలు తెలిపే విధంగా సూచన బోర్డులను ఏర్పాటు చేయాలని తెలిపారు. పార్కింగ్ సమస్య తలెత్తకుండా చర్యలు తీసుకోవాలన్నారు. పోలీసు శాఖ సమన్వయంతో పటిష్ట బందోబస్తు చేపట్టాలన్నారు. ఆలయాన్ని అందమైన పూలు, లైటింగ్ తో అలంకరించాలని సూచించారు. రెవెన్యూ, పోలీస్, పంచాయతీ రాజ్, దేవాదాయ శాఖల అధికారులు, సిబ్బంది సమన్వయంతో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా వసంత పంచమి వేడుకలను ఘనంగా నిర్వహించాలని ఆదేశించారు.

ఈ సమావేశంలో ఆర్ డి ఓ కోమల్ రెడ్డి, బాసర దేవాలయ ఈవో సుధాకర్ రెడ్డి, జిల్లా పంచాయతీ అధికారి శ్రీనివాస్, ఆర్ అండ్ బి ఈఈ అశోక్ కుమార్, మిషన్ భగీరథ ఈ సందీప్, తహసిల్దార్ పవన్ చంద్ర, రెవెన్యూ, ముధోల్ సీఐ మల్లేష్ బాసర ఎస్సై గణేష్ పంచాయతీ, దేవాదాయ శాఖల అధికారులు సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## సిబిఎం మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ ప్రారంభోత్సవంలో పాల్గొన్న చైర్మన్



నాగర్ కర్నూల్ జనవరి 31 (ప్రజా జ్యోతి ప్రతినిధి) : అచ్చంపేట ఎమ్మెల్యే చిక్కుడు వంశీకృష్ణ దంపతులు నూతనంగా సిబిఎం మల్టీ స్పెషాలిటీ నూతన ఆసుపత్రి హైదరాబాద్ నగరంలో ప్రారంభోత్సవంలో భాగంగా శుక్రవారం ఉమామహేశ్వర ఆలయ చైర్మన్ బీరం మాధవరెడ్డి పాల్గొని మల్టీ స్పెషాలిటీ చైర్మన్ డాక్టర్ అనురాధ మేడం ఎమ్మెల్యే వంశీకృష్ణ కు ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు. ప్రారంభోత్సవ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ గోపాల్ రెడ్డి, ఉమామహేశ్వర చైర్మన్ మాధవరెడ్డి, ఉమామహేశ్వర కమిటీ సభ్యులు వినోద్, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు

## తెలంగాణ సాధన కొరకు గళమెత్తిన ప్రజా యుద్ధ నౌక గద్దర్






– జిల్లా పౌర సంబంధాల అధికారి పి. సీతారాం

**వనపర్తి, జనవరి 31 (ప్రజా జ్యోతి):** సామాజిక అసమానతలు, తెలంగాణ సాధన కొరకు గళమెత్తిన ప్రజా యుద్ధ నౌక గద్దర్ గొప్ప కళాకారుడని జిల్లా పౌర సంబంధాల అధికారి పి. సీతారాం అన్నారు. జనవరి, 31 శుక్రవారం ప్రజా గాయకుడు గద్దర్ జయంతి వేడుకలను ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ముందు సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. జిల్లా పౌర సంబంధాల అధికారి, జిల్లా సాంస్కృతిక కళాకారులు, ప్రజా సంఘాల నాయకులతో కలిసి గద్దర్ చిత్ర పటానికి పూల మాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం జిల్లా సాంస్కృతిక కళాకారుల ఆట పాటలతో ఉదయం నుండి గద్దర్ స్వయంగా పాడిన పాటలు, ఆయనపై కళాకారులు రచించిన పాటలు పాడుతూ ప్రజల్లో గద్దర్ యొక్క జ్ఞాపకాలను మననం చేసుకున్నారు. ప్రజా సంఘాల నాయకులు సతీష్, గంధం నాగరాజ్, చీర్ల చందర్, జిల్లా సాంస్కృతిక శాఖ కళాకారులు తదితరులు పాల్గొన్నారు.

## యువత మత్తు పదార్థాలకు లోనవ్వకుండా దూరంగా ఉండాలి



జిల్లా అదనపు కలెక్టర్ లక్ష్మీనారాయణ

**గద్వాల జనవరి 31 (ప్రజాజ్యోతి ప్రతినిధి):**యువత మత్తు పదార్థాలకు బానిసలు కాకుండా,చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని జిల్లా అదనపు కలెక్టర్(రెవెన్యూ)లక్ష్మి నారాయణ అన్నారు.శుక్రవారం ఐడిఓసి లోని తమ ఛాంబర్ లో మాదక ద్రవ్యాల నిర్మూలన నార్కోటెక్ కమిటీ సమన్వయ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ,యువత మత్తు పదార్థాలకు లోనవ్వకుండా దూరంగా ఉండాలని ఆదిశగా అనుబంధ శాఖల అధికారులు అవగాహన కల్పించాలని అన్నారు. గంజాయి సాగు చేస్తే శిక్షకు గురవుతారని రైతులకు అవగాహన కల్పించాలని వ్యవసాయ శాఖ అధికారులను ఆదేశించారు.డ్రగ్స్ అమ్మే వారి గురించి పౌరులు తమ బాధ్యతగా పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు.జిల్లా మీదుగా వెళుతున్న బస్సులను,ఇతర వాహనాలను తనిఖీ చేయాలని,సరిహద్దు ప్రాంతాలలో గట్టి నిఘా వేయాలని పోలీసు అధికారులకు ఆదేశించారు.మత్తు పదార్థాలు,మాదక ద్రవ్యాలపై జిల్లాలో పాఠశాలు,కళాశాలల్లో,గ్రామాల్లో వివిధ రకాల ప్రభుత్వ శాఖల సమన్వయంతో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.విద్యార్థులు జీవితంలో స్థిర పడాల్సిన సమయంలో దురలవాట్లకు అలవాటు పడి జీవితాలను నాశనం చేసుకోవద్దని,రాబోయే భవిష్యత్తును బంగారు బాటలు వేసుకోవాలన్నారు.ఈ సమావేశంలో ఆర్.డి. ఓ శ్రీనివాస రావు,డీ.డబ్ల్యు.ఓ సునంద,జిల్లా వ్యవసాయ అధికారి సక్రియ నాయక్,ఇంటర్మీడియట్ అధికారి హృదయ రాజు,వైద్య శాఖ అధికారి సంధ్య కిరణ్,సి.ఐ శ్రీను,తదితరులు పాల్గొన్నారు.

## వయోవృద్ధుల చట్టాలపై వృద్ధులకు అవగాహన కల్పించే దిశగా చర్యలు

– జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి



**వనపర్తి, జనవరి 31 (ప్రజా జ్యోతి):** వృద్ధుల సంక్షేమానికి అనేక చట్టాలు ఉన్నాయని, వాటిపై వృద్ధులకు అవగాహన కల్పించి, తగిన న్యాయం చేయడానికి సిద్ధంగా ఉన్నామని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి తెలిపారు. శుక్రవారం కలెక్టరేట్లోని ఎన్ఐసి వీడియో కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన సీనియర్ సిటిజన్స్ కమిటీ సభ్యుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. వృద్ధుల సంక్షేమానికి తల్లిదండ్రులు, వయోవృద్ధుల పోషణ, సంక్షేమ చట్టం 2007 సహా అనేక చట్టాలు ఉన్నాయని, వాటిపై వృద్ధులకు అవగాహన కల్పించే దిశగా చర్యలు తీసుకుంటామని చెప్పారు. అంతేకాకుండా, ఆ చట్టం ద్వారా వృద్ధులకు తగిన న్యాయం చేయడానికి సిద్ధంగా ఉన్నామని తెలిపారు. వృద్ధాప్యంలో ఉన్న తల్లిదండ్రుల బాధ్యత పిల్లలపై ఉంటుందన్నారు. వృద్ధులకు, ఏదైనా సమస్యలు వస్తే టోల్ ఫ్రీ నంబర్ 14567ను సంప్రదించాలని సూచించారు. జిల్లాలోని అన్ని మున్సిపాలిటీలు గ్రామపంచాయతీలలో ఎంతమంది వృద్ధులు ఉన్నారనే వివరాలను రూపొందించాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. తద్వారా గ్రామాలు మున్సిపాలిటీల్లో సీనియర్ సిటిజన్ ఆక్టివిటీ కమిటీలను ఏర్పాటు చేసి నెలకు ఒకసారి సమావేశం ఏర్పాటు చేయడం ద్వారా వారి సమస్యలపై చర్చించేందుకు అవకాశం ఉంటుందన్నారు. వృద్ధులకు ఏమైనా సమస్యలు ఉంటే వారు నేరుగా ఆర్డిఓ ను సంప్రదించవచ్చునని చెప్పారు. వృద్ధుల నుంచి దరఖాస్తు స్వీకరించిన అనంతరం 90 రోజుల వ్యవధిలో పిల్లలకు నోటీసులు పంపాలని ఆదేశించారు. ట్రిబ్యునల్ ఉత్తర్వులు పాటించని వారికి జరిమానా లేదా జైలు శిక్ష ఉంటుందని తెలిపారు. వనపర్తి జిల్లాలో రెండు అప్పిలేట్ దరఖాస్తులు రావడం జరిగిందని, అందులో ఒక దరఖాస్తు పైన ఆర్డర్ వచ్చిందని, మరొక దానిపై హైకోర్టు స్టే ఉందని చెప్పారు. ఈ సందర్భంగా సమావేశానికి హాజరైన సీనియర్ సిటిజన్స్ తమ సమస్యలను జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. అయితే పెండింగ్లో ఉన్న సమస్యలను పరిష్కరిస్తామని, వృద్ధులకు సహకారం అందిస్తామని ఈ సందర్భంగా పేర్కొన్నారు. వనపర్తిలో నడుపుతున్న వృద్ధాశ్రమానికి సంబంధించిన వివరాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. 60 ఏళ్ల పైబడిన వారికి సీనియర్ సిటిజన్ కార్డుల మంజూరు పైన జిల్లా సంక్షేమ అధికారి కి సూచనలు చేశారు. అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంచిత్ గంగ్వార్ మాట్లాడుతూ వృద్ధులకు ఏమైనా సమస్యలు ఉంటే ట్రిబ్యునల్ ను సంప్రదించవచ్చని తెలిపారు. అంతేకాకుండా టోల్ ఫ్రీ హెల్ప్ లైన్ నెంబర్ కు కాల్ చేయడం ద్వారా కూడా సహాయం పొందవచ్చునని చెప్పారు. ఈ సమావేశంలో డీఎస్పీ వెంకటేశ్వర్లు, జిల్లా సంక్షేమ అధికారి సుధారాణి, ఆర్డీవో సుబ్రహ్మణ్యం, డి ఆర్ డి ఓ ఉమాదేవి, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి శ్రీనివాసులు, విలేజ్ ఇన్ పార్ట్నర్షిప్ ఎన్జీవో అధ్యక్షులు నాగేంద్ర స్వామి, సీనియర్ సిటిజన్స్, తదితరులు పాల్గొన్నారు.

## మిత్ర మండలి ఆధ్వర్యంలో విద్యార్థులకు మెట్రియల్ అందజేత




**నాగర్ కర్నూల్ జనవరి 31 (ప్రజా జ్యోతి ప్రతినిధి) :** నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట పట్టణ కేంద్రంలో శుక్రవారం డాక్టర్ గిరిధర్ స్మారకార్థం మిత్రమండలి 1985 ఎస్ఎస్సి బ్యాచ్కు చెందిన మిత్ర బృందం అచ్చంపేట లోని జిల్లా ప్రజా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులకు, ఉచితంగా గణిత శాస్త్రం స్టడీ మెటీరియల్ అందించడం జరిగిందని మిత్ర మండలి గౌరవ అధ్యక్షులు గంగాపురం శ్రీనివాసులు, అధ్యక్షులు మండికారి బాలాజీ పేర్కొన్నారు. అనంతరం అధ్యక్షుడు మండికారి బాలాజీ మాట్లాడుతూ ఎస్ఎస్సి పరీక్షలు రాసే విద్యార్థులకు, పరీక్షల పట్ల ఉన్న భయాన్ని పోగొట్టే విధంగా వారికి ప్రోత్సాహిస్తూ పలు సూచనలు సలహాలు ఇవ్వడం జరిగిందని ఆయన పేర్కొన్నారు. అదేవిధంగా గణిత శాస్త్రంలో సులభ రీతిలో గణితం నేర్చుకునే విధంగా విద్యార్థులకు సంక్షిప్త నూతన పద్ధతులను తెలియజేశామన్నారు. ప్రతి ఒక్క విద్యార్థి తమ లక్ష్యాన్ని ఎంచుకొని ఆ దిశగా ప్రయత్నాలు కొనసాగిస్తే ,ఏ రంగాల్లోనైనా రావడం సులభతరం అవుతుందని విద్యార్థులకు మండికారి బాలాజీ సూచించారు. దీంతో పాటు ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు ప్రవేటు పాఠశాలలకు ధీటుగా పదో పరీక్షలో 10/10 జిపిఏ సాధించాలని ఆ దిశగా జిపిఏ సాధించిన విద్యార్థులకు మిత్ర మండలి బృందం వారి సౌజన్యంతో పదివేల రూపాయల నగదు బహుమతి రూపంలో విద్యార్థులకు పారితోషికం అందజేస్తామని తద్వారా విద్యార్థులు ప్రతి ఒక్కరు తమ లక్ష్యాన్ని ఎంచుకొని జీపీఏ సాధించి ఇటు ప్రభుత్వ ఉపాధ్యాయులతో పాటు తల్లిదండ్రులకు సమాజంలో పేరు ప్రతిష్టలు వస్తే విధంగా తమ లక్షణ సాధనలో ముందడాలని మండికారి బాలాజీ వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమంలో మిత్ర మండలి అధ్యక్షులు మండికారి బాలాజీ ఉపాధ్యక్షులు పుల్యాల శ్రీనివాసులు, తెలంగాణ రాష్ట్ర గణితాపురం రాష్ట్ర అధ్యక్షులు శ్రీ కందికొండ శ్రీనివాసులు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు జీవన్ కుమార్, గణిత ఉపాధ్యాయులు మాధవి, లక్ష్మీబాయి పాఠశాల బృందం విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

## జములమ్మ బ్రహ్మోత్సవాలను ఘనంగా నిర్వహించాలి



జిల్లా కలెక్టర్ బి.ఎం.సంతోష్

**గద్వాల జనవరి 31(ప్రజా జ్యోతి ప్రతినిధి):**జములమ్మ బ్రహ్మోత్సవాలను అత్యంత వైభవంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్ సంబంధిత అధికారులకు ఆదేశించారు.శుక్రవారం కలెక్టర్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్ నందు జములమ్మ బ్రహ్మోత్సవములపై సంబంధిత శాఖల అధికారులతో సన్నాహక సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ,ఫిబ్రవరి 4 నుంచి12 వరకు నిర్వహించే బ్రహ్మోత్సవములు ఘనంగా నిర్వహించేందుకు సంబంధిత అధికారులు అందరూ ఏర్పాట్లు చేయాలన్నారు.ప్రతి మంగళవారం,శుక్రవారం దేవాలయానికి ఎక్కువ మంది వస్తారని దృష్టిలో ఉంచుకుని,ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని అధికారులకు ఆదేశించారు.భద్రత ఏర్పాట్లు,భక్తులకు అవసరమైన సౌకర్యాలను పర్యవేక్షిస్తూ, ప్రోటోకాల్ ప్రకారంగా అన్ని ఏర్పాట్లు ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా చూసుకోవాలని,ఆలయం పరిసరాలను పరిశుభ్రంగా ఉంచి,క్యూలైన్లను సక్రమంగా నిర్వహించాలని ఈ.ఓ కు ఆదేశించారు.తహసిల్దార్ కు అన్ని శాఖల సమన్వయానికి వాట్స్ యాప్ గ్రూప్ ఏర్పాటు చేసి సమర్థవంతమైన నిర్వహణకు చర్యలు తీసుకోవాలని సూచించారు. మున్సిపల్ కమిషనర్ ఆలయ పరిసరాల పరిశుభ్రత,శానిటేషన్,తాగునీటి సదుపాయాలు,మరుగుదొడ్లు ఏర్పాటు చేయడంతో పాటు,ప్రత్యేక బస్ షెల్టర్ ఏర్పాటుకు ప్రజా ఆరోగ్య ఇంజనీర్ల సహాయంతో చర్యలు తీసుకోవాలని,ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించడంపై దుకాణదారులకు అవగాహన కల్పించాలని ఆదేశించారు. జములమ్మ బ్రహ్మోత్సవములు నందు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా తగిన బందోబస్తు ఏర్పాటు,ట్రాఫిక్ నిర్వహణ, భద్రతా,పార్కింగ్ ఏర్పాట్లు చేయాలని పోలీసు శాఖకు సూచించారు.ఎమర్జెన్సీ సేవలను అందుబాటులో ఉంచాలని,మెడికల్ క్యాంపులను ఉత్సవ ప్రాంగణంలో ఏర్పాటు చేయాలని వైద్య ఆరోగ్య శాఖ అధికారులకు ఆదేశించారు.గద్వాల్ నుండి ఎర్రవల్లి వరకు అదనపు ఆర్టీసీ బస్సులు నడపడంతో పాటు,ప్రత్యేక బస్ షెల్టర్ ఏర్పాటు చేసి,అక్కడ మాత్రమే డ్రైవర్లు బస్సులు పార్క్ చేయాలని,రోడ్లపై పార్కింగ్ చేయకుండా చూడాలని ఆర్టీసీ అధికారులను ఆదేశించారు.ప్రధాన రహదారులపై ఉన్న వైన్ షాపుల కారణంగా ఏవైనా సంఘటనలు జరుగకుండా ఉండేందుకు డైవర్షన్ చేసి,అక్కడ బారికేడింగ్ ఏర్పాటు చేయాలని ఎక్సైజ్ శాఖకు ఆదేశించారు.విద్యుత్ అంతరాయం లేకుండా చూడాలని,నీటి వద్ద ప్రమాదాలు జరగకుండా గజ ఈతగాళ్లను సిద్ధంగా ఉంచాలని అన్నారు.ఫిబ్రవరి 4 నుంచి 12 వరకు జరిగే బ్రహ్మోత్సవాలు భక్తుల భాగస్వామ్యంతో గొప్పగా నిర్వహించేందుకు ప్రతి శాఖ సమన్వయంతో పని చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ లక్ష్మి నారాయణ,ఆర్డీఓ శ్రీనివాస రావు,ఈ.ఓ పురేందర్,గద్వాల్ తహసీల్దార్ మల్లికార్జున్ మున్సిపల్ కమిషనర్ దశరథ్,ఎక్సైజ్ అధికారి వీరేశ లింగం,సి.ఐ శ్రీను,సంబంధిత అధికారులు,పోలీస్ సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర బడ్జెట్ లో నారాయణ పేట జిల్లా కు ప్రత్యేక నిధులు కేటాయించాలిలిసీపీఎం





**నారాయణపేట జిల్లా ప్రతినిధి ప్రజా జ్యోతి జనవరి31:**కేంద్ర బడ్జెట్ ప్రవేశ పెట్టుతున్న సందర్భంగా నారాయణ పేట జిల్లా కు ప్రత్యేక నిధులు కేటాయించి అభివృద్ధి చేయాలని కోరుతూ మద్దూరు మండల పరిధి లోని పెద్రిపాడ్ లో నిరసన చేపట్టారు.ఈ సందర్భంగా సీపీఎం మండల కార్యదర్శి అశోక్ మాట్లాడుతూ కేంద్ర పాలక పార్టీలు బీజేపీ, కాంగ్రెస్ ఈ ప్రాంత చిరకాల హామీ ఈ ప్రాంత ప్రజల కోరిక అయినా వికారాబాద్ – కృష్ణ రైల్వే లైన్ ఎన్నికల సందర్భంగా మాత్రమే హామీ ఇస్తూ విస్మరిస్తున్నారని అన్నారు.ఈ సారైనా బడ్జెట్ లో నిధులు కేటాయించి బీజేపీ నాయకులు వారి చిత్త శుద్ధి ని నిరూపించుకోవాలని అన్నారు. కేంద్ర ప్రభుత్వం నారాయణ పేట జిల్లా కు కేంద్రియ విద్యాలయం,నవోదయ,సైనిక్ పాఠశాలను మంజూరు చేయాలని,వెనుకబడ్డ ఈ జిల్లాకు బడ్జెట్ లో ప్రత్యేక నిధులు కేటాయించిటట్లు ఈ జిల్లా బీజేపీ ఎంపీ అరుణమ్మ, బీజేపీ నాయకులు చొరవ చూపాలని అన్నారు.కార్యక్రమం లో నాయకులు భరత్, వెంకటప్ప,కనకప్ప , ఎల్లప్ప,అంజి తదితరులు ఉన్నారు.

## మూగ జీవుల దాహం తీరేదెలా.....?

రానున్నది వేసవి, ఇప్పటికే భగ్గుమంటున్న భానుడు

భగీరథ నల్లా ఏర్పాటు చేసి సమస్యను పరిష్కరించండి

ఆవేదన వ్యక్తం చేస్తున్న పశువుల కాపరులు, యజమానులు



**వనపర్తి ప్రతినిధి,జనవరి 31 (ప్రజా జ్యోతి ):**సృష్టిలో మనిషికి దప్పిక అయితే ఎవరినైనా అడిగి, లేదా తీసుకొని తాగుతాడు. లేకుంటే, సమస్య చెప్పి చేయించుకుంటాడు. కానీ మూగ జీవులు ఏ విధంగా తమ సమస్యను తెలుపుకుంటాయి.... .ఆలోచించండి. ఇలా మూగజీవి అడగలేని సమస్య మండల పరిధిలోని జటప్రోలు గ్రామంలోని చోటు చేసుకుంది. విషయానికి వచ్చినట్లయితే గ్రామం లో ఉన్న "జంగిలి" మంద దగ్గర పశువులు నీళ్లు త్రాగటానికి నీటి నిలువ కొరకు ఏర్పాటు చేసిన పెద్ద సంపు, ఉంది. కానీ నల్లా కనెక్షన్ మాత్రం లేదని వాటిలో చుక్క నీరు మాత్రం రావడం లేదని పశువులను కాచే కాపరులు, మూగ జీవుల యజమానులు సమస్య ఎవరికి చెప్పుకోలేక మూగ జీవుల దాహాన్ని తీర్చలేక సతమతమౌతున్నారు. సమస్య గ్రామ పెద్దకతో చెప్పుకున్నా పట్టించుకోవట్లేదని వాపోయారు. ఇప్పటికే భగ్గుమంటున్న ఎండలు, రానున్న వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకుని దానికి గల సంబంధిత అధికారులు, గ్రామ పెద్దలు, ఇట్టి సమస్యపై తక్షణమే చర్యలు చేపట్టాలని వారు డిమాండ్ చేస్తున్నారు. మూగ జీవుల దాహాన్ని తీర్చగలరని వారు వేడుకుంటున్నారు

# జాతీయ కుష్టు వ్యాధి నిర్మూలనపై అవగాహన





**మంగపేట, జనవరి 31(ప్రజా జ్యోతి ):**చుంచుపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిధిలో స్కూల్లో జాతీయ కుష్టు వ్యాధి నిర్మూలన కార్యక్రమంలో భాగంగా(స్పర్శ్ లేప్రోసి అవేర్నెస్ కాంపెయిన్ )కుష్టు వ్యాధి గురించి అవగాహన కల్పిస్తూ శుక్రవారం మంగపేట మండలం చుంచుపల్లి లో ర్యాలీని నిర్వహించారు. అలాగే చుంచుపల్లి ఆశ్రం స్కూల్లో స్టూడెంట్స్ అందరికీ కుష్టు వ్యాధి గురించి అవగాహన కల్పించి, దాని గురించిన సమాచారాన్ని అందరికీ తెలియపరుస్తామని విద్యార్థులతో ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో చుంచు పల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ యమున, పద్మ హెచ్ వి , ఏఎన్ఎం లు, ఆశలు పాల్గొన్నారు.

## పాము కాటుకు గురైన వ్యక్తికి సీఎం సహాయనిధి అందించిన ఎమ్మెల్సీ పోచంపల్లి



**వర్ధన్నపేట జనవరి 31 (ప్రజా జ్యోతి ):** నక్క రజెల్ తండ్రి రామయ్య గ్రామం బండ ఆవుతపురం మండలం వర్ధన్నపేట, పేదరికనీ చెందిన రాజెల్ వృత్తి గొర్ల కాపరి తన కుటుంబ జీవన ఆధారం కోసం గొర్లను మేపుతున్న క్రమంలో ప్రమాదవశాత్తు పాము కాటుకు గురయ్యాడు. ఈ విషయం తెలిసిన తక్షణమే తన ఆరోగ్య పరిస్థితి తెలుసుకొని తనకు ఎలాగైనా సహాయం చేయాలని మంచి మనసుతో మాజీ ఎంపీటీసీ మరుపట్ల సురేష్ ముఖ్యమంత్రి సహాయనిధికి తోడ్పడి నేనున్నానని. ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి నుండి సహాయనిది అందే విధంగా ప్రయత్నించడం జరిగింది. తనకు కష్ట కాలంలో ఆసరాగా నిలిచిన ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డికి మాజీ ఎంపీటీసీ సురేష్ కి రాజెల్ కృతజ్ఞతలు తెలియజేశారు...

## నాగుర్ల..పరామర్శ



**సంగెం,(ప్రజ జ్యోతి):** మండల కేంద్రంలోని మాజీ సర్పంచ్ ఎంపిపి కందకట్ల నరహరి– కళావతి తల్లి కందకట్ల లక్ష్మి మృతి చెందిన విషయం తెలిసిందే. విషయం తెలుసుకున్న తెలంగాణ ఉద్యమకారుడు రాష్ట్ర మాజీ రైతు విమోచన సంఘం చైర్మన్ నాగుర్ల వెంకటేశ్వర్లు వారి కుటుంబ సభ్యులైన కుమారులు వెంకటేశ్వర్లు,నరహరి,సంపత్ లను శుక్రవారం రోజున పరామర్శించి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.అనంతరం వారి కుటుంబానికి అండగా ఉంటానని భరోసానిచ్చారు. పరామర్శించిన వారిలో మొర్తాల చందర్ రావు,రాష్ట్ర రైతు సంఘం నాయకులు,జండా రాజేష్,నరసింగరావు,తదితరులు ఉన్నారు.

## ఐనవోలు మండలంలో జోరుగా తెలుగుదేశం పార్టీ సభ్యత్వాలు



**ఐనవోలు జనవరి 31 (ప్రజా జ్యోతి ):** వర్ధన్నపేట నియోజకవర్గం ఐన వోలు మండలలం లో పంతిని ,పెరుమండ్లగడెం, ఒంటిమామిడిపల్లి , పున్నెల్ , అయినవోలు ,ఉడుత గూడెం ,లింగమోరిగూడెం, వనమాల కనపర్తి , కొండపర్తి గ్రామాలలో వర్ధన్నపేట నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ చాడా మరియా (సురేఖ ) తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదును గ్రామాలను ఇంటింటి కార్యక్రమంగా వివరిస్తూ సభ్యత్వాలు జోరుగా కొనసాగించడం జరిగిందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఐనవోలు మండల నాయకులు ఆరూరి కుమారస్వామి ,బర్ల బాబు తదితరులు పాల్గొన్నారు...

## క్యాలెండర్ ఆవిష్కరించిన తెలంగాణ రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు



**భీమదేవరపల్లి జనవరి 31 ప్రజాజ్యోతి....** తెలంగాణ రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు చేతుల మీదుగా నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఉద్యోగుల సమస్యలను మంత్రి దృష్టికి తీసుకెళ్లాగా మంత్రి సానుకూలంగా స్పందించారు . తదుపరి సమావేశంలో ఉద్యోగుల సమస్యల పై చర్చించి పరిష్కారిస్థామనీ చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలంగాణ పర్యాటక శాఖ కాంట్రాక్ట్,అవుట్ సోర్స్ యూనియన్ ప్రెసిడెంట్ ఏఐటియుసి రాష్ట్ర నాయకులు వి ఎస్ బోస్ ,తెలంగాణ పర్యాటక శాఖ కాంట్రాక్ట్ ,అవుట్ సోర్స్ ఉద్యోగుల సంఘం జనరల్–సెక్రటరీ సబ్బు రాజమౌళి ఉద్యోగులు ,శంకర్ రావు ,బల్వీర్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో మాతా శిశు మరణాలను తగ్గించాలి

**– జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డా. సాంబశివరావు**

**వరంగల్ సిటీ, జనవరి 31 (ప్రజాజ్యోతి):** జిల్లాలో జరుగుతున్న మాత శిశు మరణాలను తగ్గించాలని జిల్లా వైద్యశాఖ ఆరోగ్యాధికారి డా. సాంబశివరావు అన్నారు. శుక్రవారం జిల్లా కార్యాలయ సమావేశ మందిరంలో ఆర్మాన్ స్వచ్ఛంద సంస్థ మరియు జాతీయ ఆరోగ్య మిషన్ సంయుక్తంగా డా. సంతోషిని మరియు డా ప్రవంతి ఆర్మన్ స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు ఆరోగ్య కార్యకర్తలకు నిర్వహించిన శిక్షణా కార్యక్రమంలో సాంబశివరావు ముఖ్య అతిథిగా హాజరై




మాట్లాడారు. గర్భిణీగా గుర్తించినప్పటి నుండి ప్రసవం అయ్యేవరకు ప్రతీ రోజు ఫాలోఅప్ చేస్తూ వారికీ అన్ని రకాల వైద్య పరీక్షలను నిర్వహించాలి అని తెలియ చేసారు. అధిక రక్తపోటు, మధుమేహం,క్షయ వ్యాధి, రక్త హీనత, అధిక బరువు, మెంటల్ హెల్త్, ప్రమాదకరమైన సూచనలు ఉన్నప్పుడు వారి ఆరోగ్యం, తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి, ఎటువంటి చికిత్స అందించాలి, ఎవరి వద్దకు రిఫర్ చెయ్యాలి అనే అంశాల గురించి విపులంగా వివరించారు. ఈ కార్యక్రమంలో డా. సంతోషిని, డా. ప్రవంతి, ఆర్మాన్ స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు, డా. అర్చన మాతా శిశు సంరక్షణ అధికారి, మనోజ, నాగరాజు మరియు ఆరోగ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఎన్నికల ప్రవర్తనా నియమావళిని అందరు పాటించాలి

**జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే**

**భూపాలపల్లి బ్యూరో జనవరి 31 (ప్రజా జ్యోతి) :** వరంగల్, ఖమ్మం, నల్గొండ ఉపాధ్యాయ శాసనమండలి ఎన్నికలు, కరీంనగర్–మెదక్–నిజామాబాద్–ఆదిలాబాద్ పట్టభద్రులు మరియు ఉపాధ్యాయ ఎన్నికల, షెడ్యూల్‌ను ఎన్నికల సంఘం విడుదల చేయడంతో జిల్లాలో తక్షణమే ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చిందని, జిల్లా పరిధిలో అభ్యర్థులు, ప్రజలు, రాజకీయ నాయకులు ఎన్నికల ప్రవర్తనా నియమావళి పాటించాలని, భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.ఎమ్మెల్సీ ఎన్నికలకు ఫిబ్రవరి 3




నోటిఫికేషన్ రానుందని, మార్చి 8న ఎన్నికల ప్రక్రియ పూర్తవుతుందని ఎస్పీ తెలిపారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళిని, అందరూ పాటించాలని, ర్యాలీలు, సభలు, సమావేశాలకు సంబంధిత అధికారుల నుంచి అనుమతి తీసుకోవాలని కోరారు. అభ్యర్థులు, నేతలు వారి ప్రచారంలో కులం, మతం పేరుతో రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేయవద్దని, ప్రార్థన స్థలాల్లో ప్రచారం వంటివి చేయకూడదని, ఓటర్లను ఎలాంటి ప్రలోభాలకు గురి చేయవద్దని అన్నారు. అలాగే సోషల్ మీడియాలో ఇతరులను కించపరిచే విధంగా పోస్టులు పెట్టవద్దని ఎస్పి కిరణ్ ఖరే కోరారు. ఎన్నికల ప్రవర్తన నియమావళిని ఉల్లంఘిస్తే చట్ట పరంగా చర్యలు తీసుకుంటామని ఎస్పి హెచ్చరించారు.


## పదవీ విరమణ పొందిన ఉపాధ్యాయులకు సన్మానం..





**మంగపేట, జనవరి 31(ప్రజా జ్యోతి ):**కోమటిపల్లి, ధోమెడ ప్రాథమిక ఉన్నత పాఠశాలల్లో పదవి విరమణ పొందిన ఉపాధ్యాయులకు విద్యార్థులు, ఉపాధ్యాయ బృందం ఘనంగా వీడ్కోలు తెలిపారు. మండలంలోని కోమటిపల్లి, ధోమెడ ప్రాథమిక ఉన్నత పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులు కనుకుంట్ల సతీష్,కోమాండ్ల రామిరెడ్డి పదవి విరమణ పొందిన నేపథ్యంలో వారికీ శుక్రవారం ఆయా పాఠశాలలో వీడ్కోలు సమావేశం ఏర్పాటు చేసి విద్యార్థులు, తోటి ఉపాధ్యాయులు ఘనంగా శాలువాతో సత్కరించారు. అనంతరం ఉపాధ్యాయులు మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తి పవిత్రమైనదని, విద్యార్థులను తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల కృషి మరవలేనిదని తెలిపారు. పదవీ విరమణ పొందిన ఉపాధ్యాయులు ఈ పాఠశాలలో చాలాకాలం పనిచేసి విద్యార్థులకు సేవలందించారని అన్నారు. అంకితభావంతో పనిచేసి విద్యార్థుల, పాఠశాల ప్రగతికి కృషి చేసిన ఉపాధ్యాయులను సన్మానించడం ఆనందంగా ఉందని అన్నారు. గత కొన్ని సంవత్సరాలుగా ఆయా పాఠశాలలో పని చేసిన ఉపాధ్యాయులు పదవీ విరమణ పొంది వెళ్లడం బాధగా ఉన్నప్పటికీ ఉద్యోగ నిర్వహణలో తప్పదని అన్నారు. మంగపేట మండల విద్యాశాఖ అధికారి మేనక, రాజుపే ట స్కూల్ కాంపెల్క్స్ ప్రధానోపాధ్యాయులు బాలాజీ , తిమ్మం పేట,కమలాపురం స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యా యులు పెన క సత్యనారాయణ, గడ్డి శ్రీనివాస్ ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## జంతు సంరక్షణ పక్షోత్సవాలు..






**ఆత్మకూరు, జనవరి 31, ప్రజాజ్యోతి:** జిల్లా పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో జంతు సంరక్షణ పక్షోత్సవాలు నిర్వహించారు. శుక్రవారం ఆత్మకూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జంతు సంరక్షణ చట్టాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ.. పెంపుడు జంతువుల పట్ల పెంపకం పై అవగాహన కల్పించడం జరిగింది. మరియు వాటి ద్వారా ప్రజలకు సంక్రమించే వ్యాధుల గురించి అవగాహన కల్పించడం జరిగింది. అలాగే పెంపకం దారులు కూడా విధిగా వాటి సంరక్షణ పట్ల శ్రద్ధ వహించాలని సూచించారు. మరియు జంతు సంరక్షణ చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి అని సూచించారు. అనంతర జంతు సంరక్షణ చట్టాలపై అవగాహన అంశంపై నిర్వహించిన వ్యాసరచన పోటీల్లో విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా పశు సంవర్ధక శాఖ కార్యాలయ అధికారులు డాక్టర్ పోల శ్రీనివాస్, సహాయ సంచాలకులు, డాక్టర్ నాగమణి, సహాయ సంచాలకులు, పశు రోగ నిర్ధారణ విభాగం, మండల పశు వైద్యధికారి డాక్టర్ ధర్మా నాయక్, డాక్టర్ వినయ్, వి ఏ ఎస్, జిల్లా పరిషత్ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శ్రీమతి మరియు పాఠశాల విద్యార్థులు సిబ్బంది పాల్గొన్నారు.

## పదవీవిరమణ పొందిన పోలీసులకు సన్మానం



**భీమదేవరపల్లి జనవరి 31 ప్రజా జ్యోతి....** పదవి విరమణ పొందిన పోలీసులకు సిపి కార్యాలయంలో ఘనంగా సన్మానించి వీడ్కోలు శుక్రవారం వరంగల్ కమిషనరేట్ పరిధిలో సుదీర్ఘకాలం విధులు నిర్వహించి పదవీవిరమణ పొందిన పోలీస్ అధికారులు ఎస్. ఐ లు సారంగపాణి, రవీందర్, రమేష్, గోవర్ధన్ లను వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ అంబర్ కిషోర్ ఝూ సత్కరించి జ్ఞాపికలను అందజేశారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ మీసేవలను నేటి తరం పోలీసులకు ఆదర్శంగా నిలుస్తాయని పదవీ విరమణ తర్వాత కూడా మీ గౌరవం తగ్గదని, ఆరోగ్యం శ్రద్ధ వహించాలని నిత్యం వ్యాయామం కొరకు కొద్ది సమయాన్ని కేటాయించాలని పోలీస్ కమిషనర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు డీసీపీ రవి, సురేష్ కుమార్, ఏసీపీ పార్థసారథి, సురేంద్ర, ఆర్.ఐలు సతీష్ , శ్రీనివాస్ ఆర్. ఎస్. ఐ శ్రవణ్ తో పాటు పదవీ విరమణ చేస్తున్న పోలీస్ అధికారుల కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## 50 లీటర్ల గుడుంబా పట్టివేత ,



**శాయంపేట జనవరి 31 ప్రజా జ్యోతి :** గుడుంబా తరలిస్తున్న ఇద్దరు మహిళలు అరెస్ట్, ఎస్సై జక్కుల పరమేష్ తెలిపిన వివరాల ప్రకారం శుక్రవారం మండలంలోని జోగంపల్లి గ్రామంలో పెట్రోలింగ్ నిర్వహించుకొని కొప్పుల గ్రామానికి చేరుకోగా ఇద్దరు మహిళలు సంచులు పట్టుకొని అనుమానాస్పదంగా కనబడడంతో వారిని తనిఖీ చేయగా వారి వద్ద నుండి 50 లీటర్ల గుడాంబాను స్వాధీన పరుచుకొని ఇద్దరు మహిళలు అరెస్టు చేసినట్టు ఎస్ఐ తెలిపారు.

# బడా పన్ను బకాయిదారులపై దృష్టి సారించండి

**– బల్దియా కమిషనర్ డా. అశ్విని తానాజీ వాకడే**

**– ఆర్ఐలు, వార్డు ఆఫీసర్లు, బిల్ కలెక్టర్ల తో పన్ను వసూళ్ల పురోగతిపై సమీక్ష**

**వరంగల్ సిటీ, జనవరి 31 (ప్రజాజ్యోతి):** పెద్ద మొత్తంలో పన్ను బాకి ఉన్న గృహ, వాణిజ్య యజమానులపై దృష్టి సారించాలని బల్దియా కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాకడే అధికారులను ఆదేశించారు. శుక్రవారం బల్దియా ప్రధాన కార్యాలయం లోని కౌన్సిల్ హాల్ లో ఆర్ఐలు, వార్డు ఆఫీసర్లు, బిల్ కలెక్టర్ల తో పన్ను వసూళ్ల పురోగతిపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ పాల్గొని సమర్థవంతంగా నిర్వహించుటకు తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ఇప్పటివరకు నిర్దేశిత లక్ష్యానికి అనుగుణంగా పన్ను వసూళ్లు జరగలేదని, ఆర్థిక సం. ముగియడానికి కేవలం రెండు నెలల సమయం మాత్రమే





ఉందని, అలసత్వాన్ని వీడి ప్రణాళిక బద్ధంగా సమగ్ర కార్యాచరణ రూపొందించుకొని పన్ను వసూళ్లు చేయాలని అన్నారు. ప్రతి వార్డు, ఆఫీసర్ వారి, డివిజన్ లలో పెద్ద మొత్తంలో బకాయి ఉన్న 200 మంది జాబితా సిద్ధం చేసుకొని, డివిజన్ కు చెందిన కమర్షియల్, రెసిడెన్షియల్ లలో పన్ను వసూళ్లు చేయాల్సిన జాబితాలు సిద్ధం చేసుకొని వెంట ఉంచుకోవాలని, ప్రతి రోజూ మధ్యాహ్నం వరకు రెసిడెన్షియల్, కమర్షియల్ పన్ను వసూళ్లు పూర్తి చేసి పెద్ద మొత్తంలో బకాయి ఉన్న వారి వసూళ్లు జరిపేలా చూడాలని అన్నారు. ఇటీవల ప్రభుత్వం ప్రవేశపెట్టిన వివిధ పథకాల కోసం నిర్వహించిన సర్వేలలో ఎంత చురుగ్గా పాల్గొని విజయవంతం చేశారో, అదే తరహా విధానాన్ని పన్ను వసూళ్ల లో కొనసాగించాలని అన్నారు. ప్రాపర్టీ టాక్స్ వసూళ్ల లక్ష్యం 11621.26 లక్షలు కాగా ఇప్పటివరకు 4511.32 లక్షలు అనగా 39%, నల్లా పన్ను వసూళ్ల లక్ష్యం 6688.02 లక్షలు కాగా 1084.66 జరిగినట్లు అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ జోనా, డిప్యూటీ కమిషనర్లు రవీందర్, ప్రసన్న రాణి, పన్నుల అధికారి రామకృష్ణ, రెవెన్యూ అధికారులు షహజాది బేగం, శ్రీనివాస్, యూసుఫోద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

# వైద్య సిబ్బంది సకాలంలో ఆసుపత్రికి రావాలి

**లేబర్ రూమ్ ను పటిష్టపరిచేందుకు చర్యలు**

**రహదారి వెంట లైట్ల ఏర్పాటుకు ఆదేశాలు**

**కలెక్టర్ ఇలా త్రిపాఠి**

**ప్రాథమిక వైద్యా ఆరోగ్య కేంద్రం ఆకస్మిక తనిఖీ**

**నల్గొండ, ప్రజాజ్యోతి ప్రతినిధి:** కేతేపల్లి మండల ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రం డాక్టర్లు, సిబ్బంది పనితీరు బాగుండాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అభినందించారు. శుక్రవారం ఆమె నల్గొండ జిల్లా, కేతేపల్లి మండల ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. డాక్టర్లు, వైద్య సిబ్బంది అటెండెన్స్ రిజిస్టర్ ను తనిఖీ చేశారు. సిబ్బంది అందరూ సకాలంలో ఆసుపత్రికి రావాలని ఈ సందర్భంగా ఆమె సూచించారు. ఆస్పత్రి ద్వారా నిర్వహిస్తున్న వైద్య సేవలపై ఆమె ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రం మెడికల్ ఆఫీసర్ డాక్టర్ అర్చనతో ఆరా తీశారు. ఆసుపత్రి ద్వారా అందిస్తున్న వైద్య సేవలతో పాటు, సాధారణ డెలివరీలు, మాతా, శిశు సంరక్షణ తదితర అన్ని అంశాల పట్ల ఆమె సంతృప్తి వ్యక్తం చేస్తూ బాగా పనిచేస్తుండటం పట్ల ఆసుపత్రి వైద్యులు, సిబ్బందిని అభినందించారు. కేతపల్లి మండల ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రానికి అవసరమైన లేబర్ రూమ్ ను మరింత పటిష్టపరిచేందుకు చర్యలు తీసుకుంటామని, డ్రైనేజీ సమస్యను పరిష్కరిస్తామని, ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రానికి వచ్చే రహదారి వెంట లైట్లు ఏర్పాటు చేసేందుకు తక్షణమే ఆదేశాలు జారీ చేశారు. ప్రసవాలకు సంబంధించి ఈ డి డి రిజిస్టర్ ను క్రమం తప్పకుండా నిర్వహించాలన్నారు. హై రిస్క్ కేసులు, కవలలు, ఇతర రిస్క్ ఎక్కువగా ఉన్న కేసులను మాత్రమే ఏరియా ఆసుపత్రులు, నల్గొండ జిల్లా ఆస్పత్రికి పంపించాలని, తక్కిన వాటికి ఇక్కడే వైద్యం చేసే విధంగా చూడాలన్నారు. గర్భిణీ స్త్రీలు మంచి పౌష్టికాహారం తీసుకుని ఆరోగ్యంగా ఉండేలా అలాగే పుట్టబోయే పిల్లలు ఆరోగ్యంగా పుట్టేందుకు సలహాలు, సూచనలు ఇవ్వాలని, వారు ఆకుకూరలు, బెల్లం తదితరాలు తీసుకునే విధంగా ప్రోత్సహిం చాలని ఆమె డాక్టర్లకు సలహా ఇచ్చారు. ఆసుపత్రిలో అందుబాటులో ఉన్న మందులు, ఇతర వైద్య పరికరాలు తదితర అంశాలన్నింటిని జిల్లా కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు.

**అంగన్వాడి కేంద్రం తనిఖీ...** జిల్లా కలెక్టర్ మండలంలోని అంగన్వాడి కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ తనిఖీ చేసి అంగన్వాడి కేంద్రం ద్వారా చిన్న పిల్లలకి అందిస్తున్న పౌష్టికాహారం, ఇతర బరువు తూచే యంత్రాలు, పిల్లల వివరాలు అన్నింటిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె చిన్న పిల్లలకు చాక్లెట్లను పంపిణీ చేశారు. అనంతరం జిల్లా కలెక్టర్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలకు ఏర్పాటు చేయనున్న పోలింగ్ కేంద్రాన్ని తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అక్కడే విద్యార్థులతో ముఖాముఖి మాట్లాడి వారి విద్యా సామర్థ్యాలను అడిగి తెలుసుకున్నారు. ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ అర్చన, డాక్టర్ దివ్య, తహసిల్దార్ మధుసూదన్, ఎంపీడీవో ఉన్నారు.





# ఎన్నికలు పూర్తయ్యే వరకు ప్రజావాణి రద్దు

**జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి**

వరంగల్, ఖమ్మం, నల్గొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలులో ఉన్న నేపథ్యంలో ఈనెల 3 న నిర్వహించే ప్రజావాణి కార్యక్రమం రద్దు చేయడంతో పాటు, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల పూర్తయ్యే వరకు ప్రజావాణి కార్యక్రమం నిర్వహించడం జరగదని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి నేడు ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని ప్రజలందరూ ఈ విషయాన్ని గమనించి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమానికి ఫిర్యాదులు సమర్పించే నిమిత్తం నల్గొండ జిల్లా కేంద్రానికి రావద్దని ఆమె విజ్ఞప్తి చేశారు. ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలు పూర్తయిన తర్వాత యధావిధిగా ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని ఆమె వెల్లడించారు.

# పూర్తిస్థాయిలో టాలెంట్ టెస్ట్ విజయవంతం

**టాలెంట్ టెస్ట్ విజయవంతం చేసిన ఎలక్ట్రాన్ మీడియా యూనియన్ సభ్యులకు కృతజ్ఞతలు**

**అందరి సహకారంతో భవిష్యత్తులో మరిన్ని సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తాం**

**ఎలక్ట్రానిక్ మీడియా కోదాడ నియోజకవర్గ అధ్యక్షులు రఘు**



**కోదాడ టౌన్, జనవరి 31 (ప్రజా జ్యోతి):** కోదాడ నియోజకవర్గం ఎలక్ట్రానిక్ మీడియా ఆధ్వర్యంలో నిర్వహించిన పదవ తరగతి టాలెంట్ టెస్ట్ విజయవంతం చేసిన యూనియన్ సభ్యులకు, వివిధ పాఠశాల విద్యార్థులకు యూనియన్ నియోజకవర్గ అధ్యక్షులు పడిశాల రఘు శుక్రవారం ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ.. టెస్ట్ కు ఐదు మండలాల నుండి సుమారు వందమంది పైగా విద్యార్థులు హాజరు కావడం పట్ల యూనియన్ పక్షాన ఆనందోత్సవాలు వ్యక్తం చేసారు. టెస్ట్ ప్రారంభానికి ముఖ్య అతిథులుగా హాజరైన టిపిసిసి డెలికేట్ సిహెచ్ లక్ష్మీనారాయణ రెడ్డి జిల్లా ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు కారింగుల అంజన్ గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ వేపూరి తిరుపతమ్మ సుదీర్ లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. భవిష్యత్తులో యూనియన్ పక్షాన మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు.

# సీఎం రిలీఫ్ ఫౌండ్ చెక్కు పంపిణి



**సీఎం రిలీఫ్ ఫౌండ్ పేదలకు వరం డీసీసీ కార్యదర్శి నిమ్మనాగోటి జోజి**

**అడ్డగూడూర్ జనవరి 31(ప్రజా జ్యోతి) :** యాదాద్రి భువనగిరి జిల్లా అడ్డగూడూరు మండలంలోని చౌల్లరామారం గ్రామానికి చెందిన వల్లబోజు శోభారాణి కి సీఎంఆర్ఎఫ్ చెక్కు 60000 రూపాయలచెక్కు ను ,కాంగ్రెస్ పార్టీ డిసిసి కార్యదర్శి మాజీ సర్పంచ్ నిమ్మనగోటి జోజి అందజేశారు .అనంతరం ఆయన మాట్లాడుతు తుంగతుర్తి శాసన సభ్యులు మందుల సామెల్ సహకారంతో మరియు భువనగిరి పార్లమెంట్ సభ్యులు శ్యామల కిరణ్ కుమార్ రెడ్డి సహకారంతో సీఎంఆర్ఎఫ్ చెక్కు పంపిణి చేయడం జరిగింది అని, సీఎం రిలీఫ్ ఫౌండ్ పేదలకు వరం లాంటిదని అన్నారు. ఇట్టి కార్యక్రమం లో మాజీ ఎంపీటీసీ బాకీ బాలయ్య,యూత్ కాంగ్రెస్ నాయకులు మందుల సోమయ్య, అనంతుల దేవంజి ,అల్లం వెంకన్న ,మెట్టు సోమిరెడ్డి, నిమ్మనగోటి యాదరాములు, అవి రెండ్ల లింగమల్లు ,మందుల లక్ష్మయ్య ,వరదయ్య ,స్వామి దాస్ లింగయ్య ,కోడెల సోమయ్య, గుడెల్లి మహేందర్, తదితరులు పాల్గొన్నారు.

# షీలా అవిలేన్ కు న్యూఢిల్లీ తెలుగు సాహిత్య కళా పీఠం ఆహ్వానం



**తుంగతుర్తి, జనవరి 31, (ప్రజా జ్యోతి) :** మండల పరిధిలోని వెలుగు పెల్లి జిల్లా పరిషత్ పాఠశాలలో తెలుగు ఉపాధ్యాయులుగా పనిచేస్తున్న షీలా అవిలేన్ కు న్యూఢిల్లీలో జరిగే తెలుగు సాహిత్య సంస్కృతిక కదంబం కార్యక్రమంలో అష్టావధానం సాహితి ప్రక్రియలో పృచ్ఛకునిగా పాల్గొనుటకు ఆహ్వానం అందింది. ఈ కార్యక్రమం ఫిబ్రవరి 7 నుండి 10 వరకు నిర్వహించే" తెలుగు సాహిత్య సాంస్కృతిక కదంబం " కార్యక్రమంలో "అష్టావధానం సాహితీ ప్రక్రియలో పృచ్ఛకునిగా పాల్గొనడంతో పాటు కవి సమ్మేళనంలో పాల్గొని కవితా గానం చేయనున్నారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీమతి ఉషారాణి , తోటి ఉపాధ్యాయ బృందం, మరియు మనం వికాస వేదిక అధ్యక్షులు, ప్రముఖ కవి శ్రీ పెద్దిరెడ్డి గణేష్, సాహితీవేత్తలు జి వెంకటేశ్వర్లు. జిల్లా ప్రధాన కార్యదర్శి కే వీరన్న, జే సుధాకర్, కే ప్రభాకర్ తదితరులు అభినందనలు తెలిపారు .

# నాంపల్లి పోలీస్ స్టేషన్లో కబడ్డీ పోటీలు




**నాంపల్లి, జనవరి,31(ప్రజా జ్యోతి):**నల్గొండ జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవర్ ఆదేశాల ప్రకారం మిషన్ పరివర్తన్- యువతేజం కార్యక్రమలో భాగంగా నాంపల్లి మండల కేంద్రంలో స్థానిక పోలీసు వారి తరఫున కబడ్డీ పోటీలను నిర్వహించడం జరుగుతుందనీ స్థానిక ఎస్సై మొగుళ్ళ శోభన్ బాబు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆయన మాట్లాడుతూ వచ్చేనెల ఫిబ్రవరి 2 వరకు మండలంలోని వివిధ గ్రామాల నుంచి కబడ్డీ ఆడే ఒకొక్క టీమ్ లేదా రెండు టీమ్ లుగా ఏర్పడి నాంపల్లి పోలీస్ స్టేషన్ లో ఆసక్తి ఉన్న అభ్యర్థులు పేర్లు నమోదు చేసుకోవాలని అన్నారు.

# తెలుగుదేశం పార్టీలో చేరిక



నాంపల్లి,జనవరి,31(ప్రజాజ్యోతి):మండలంలోని దామెర గ్రామానికి చెందిన దామెర చంటి తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షురాలు మొగుదాల పార్వతమ్మ సమక్షంలో శుక్రవారం పార్టీలో చేరారు. పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీతోనే అభివృద్ధి సాధ్యమని అన్నారు. పార్టీ బలోపేతం కోసం కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలుగు యువత మండల అధ్యక్షులు దానబోయిన నరేష్, మండల ప్రధాన కార్యదర్శి మంగి మహేష్, గుర్రం బిక్షమయ్య, పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అడ్డగూడూరు మండల కేంద్రం కి చేరుకున్న

# లక్ష డప్పుల వేయి గొంతుల కళానేతల ప్రచార యాత్ర




**అడ్డగూడూర్ జనవరి 31(ప్రజా జ్యోతి):** ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ పై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును తెలంగాణలో వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఫిబ్రవరి 7వ తేదీన హైదరాబాదులో జరిగే లక్ష డప్పులు వేయి గొంతుల సాంస్కృతిక ప్రదర్శన సభను విజయవంతం చేయాలని ఉమ్మడి నల్లగొండ జిల్లా ఎమ్ ఎస్ పీ కో -ఆర్డీనేటర్ కందుకూరి సోమన్న అన్నారు. కళానేతల ప్రచార యాత్ర 24వ రోజు అడ్డగూడూరు మండల కేంద్రం చేరుకోవడం జరిగింది. ఈ సందర్భంగా అడ్డగూడూరు మండల కేంద్రంలో సంస్కృతిక సభను నిర్వహించడం జరిగింది. ఈ సభలో ఎమ్మార్పీ అనుబంధ సంఘాల రాష్ట్ర జిల్లా మండల నాయకులతో పాటు ఎమ్ ఆర్ పీ ఎస్ మండల అధ్యక్షులు సూరారం రాజు, బోడ సునీల్, బోడ యాదగిరి,వివిధ రాజకీయ పక్షాలకు చెందిన నాయకులు అడ్డగూడూర్ మాదిగ కుల పెద్దలు విద్యార్థులు అన్ని వర్గాల ప్రజలు ప్రజాస్వామ్యవాదులు తదితరులు పాల్గొనడం జరిగింది.

# గద్దర్ అన్న జీవితమే ఓ పోరాటం

**తెలంగాణ మలిదశ ఉద్యమ కారణ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా గద్దరన్న జయంతి వేడుకలు**

**తుంగతుర్తి, జనవరి 31,(ప్రజా జ్యోతి) :** పోరాటమే జీవితం.. జీవితమే పోరాటంగా జీవన యానం సాగించిన విప్లవకారుడు కామ్రేడ్ గద్దరన్న అని తెలంగాణ మలిదశ ఉద్యమకారులు పేర్కొన్నారు.తుంగతుర్తి మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద తెలంగాణ మలిదశ ఉద్యమకారుల సంఘం ఆధ్వర్యంలో ప్రజాయుద్ధనౌక గద్దరన్న జయంతి వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ మేరకు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా తెలంగాణ మలిదశ ఉద్యమకారుల సంఘం నాయకులు ఎనగందుల మల్లేష్ నేత, సర్గం మల్లయ్య మాటాడుతూ...తెలంగాణ ఉద్యమంలో తన కాళ్లకు గజ్జెలు కట్టుకొని ఊరూరా తిరుగుతూ ప్రజలను చైతన్యం చేసి అహర్నిశలు కృషి చేశారని, ఆయన చేసిన సేవలు మరువలేనివని కొనియాడారు.




ప్రభుత్వం అధికారికంగా గద్దరన్న జయంతి వేడుకలను నిర్వహించడం హర్షించదగ్గ విషయమన్నారు. ఈ కార్యక్రమం తెలంగాణ మలిదశ ఉద్యమకారులు ఎనగందుల సంజీవ, గుడిపాటి కిరణ్, రామ్మూర్తి, చంద్రయ్య, మట్టపల్లి లింగయ్య, కోట రామస్వామి తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పథకాలను తక్షణమే అర్హులందరికీ అమలు చేయాలి

**రైతు భరోసా నిధుల కోసం రైతులందరూ ఎదురుచూస్తున్నారు**

**రైతు రుణమాఫీ, బోనస్ డబ్బులను వెంటనే రైతుల ఖాతాలో జమ చేయాలి**

**రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బొల్లు ప్రసాద్**

**కోదాడ టౌన్, జనవరి 30 (ప్రజా జ్యోతి):** ప్రభుత్వ సంక్షేమ పథకాలను అర్హులైన వారందరికీ తక్షణమే అమలు చేయాలని సిపిఐ రైతు సంఘం సూర్యాపేట జిల్లా ఉపాధ్యక్షులు బొల్లు ప్రసాద్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం కోదాడ ఆర్డీవో కార్యాలయంలో ఆర్డీవో సూర్యనారాయణ ను కలిసి వినతిపత్రాన్ని అందించారు. రాష్ట్ర ప్రభుత్వం జనవరి 26 నుంచి నాలుగు పథకాలను అమలు చేస్తామని చెప్పి నేటికీ అమలు చేయకుండా మండలంలో ఒకే గ్రామానికి అమలు చేయడం సరి కాదన్నారు. అదేవిధంగా వానాకాలంలో రైతుల నుండి కొనుగోలు చేసిన ధాన్యానికి నేటికి కూడా కొంతమంది బోనస్ రాని రైతులు ఉన్నారని రెండు లక్షల దాటిన వారికి రుణమాఫీ వర్తింపజేసి తక్షణమే ప్రభుత్వం వారి ఖాతాలో నిధులను జమ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి దొడ్డ వెంకటయ్య, బత్తినేని హనుమంతరావు, శ్రీనివాసరావు, ఏలూరి నాగయ్య, సామినేని సుబ్బారావు, కనగాల కొండయ్య, అలవాల గురవయ్య, తూమాటి రామారావు తదితరులు పాల్గొన్నారు.




# ఏ ఆర్ లియన్ నూతన వస్త్రాలయం ప్రారంభం

**వినియోగదారులకు మెరుగైన సేవలు అందించాలి**

**మున్సిపల్ మాజీ ఫ్లోర్ లీడర్,44 వ వార్డు కౌన్సిలర్ కక్కిరేణి శ్రీనివాస్**

**సూర్యాపేట జిల్లా ప్రతినిధి,జనవరి 31(ప్రజాజ్యోతి):** వినియోగదారులకు మెరుగైన సేవలు అందించాలని,నాణ్యమైన బ్రాండెడ్ దుస్తుల అమ్మకం ద్వారా మంచి పేరు సంపాదించాలని మున్సిపల్ మాజీ ఫ్లోర్ లీడర్ కక్కిరేణి శ్రీనివాస్ అన్నారు.శుక్రవారం నాడు 44 వ వార్డులో కొత్త బస్టాండ్ సమీపంలో ఏర్పాటు చేసిన ఆర్ లియన్ న్యూ ట్రెండ్స్ వస్త్ర దుకాణాన్ని అయన ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిత్యం రద్దీగా వుండే ఎంజి రోడ్ లో యువత మరియు పిల్లల కోసం ఆధునిక బ్రాండెడ్ షోరూం ప్రారంభించడం హర్షణీయమని అన్నారు.వ్యాపార వర్గాలకు కాంగ్రెస్ పార్టీ అండగా వుంటుందని అన్నారు.ఈ సందర్భంగా టౌన్ ఎస్సై ఆంజనేయులు మాట్లాడుతూ షోరూం యజమానులు వ్యాపారంలో అంచెలంచెలుగా ఎదగాలని ఆకాంక్షను వ్యక్తం చేశారు.పట్టణ మరియు పరిసర ప్రాంత ప్రజలు దూర ప్రాంతాలకు వెళ్లకుండా పట్టణంలోనే షోరూం ఏర్పాటుచేయటం అభినందనీయమని అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ ఎడ్ల వీరమల్లు గంగా భవాని,దుకాణ యజమానులు అక్కినపల్లి జానకిరాం,బత్తుల సుభాషిణి రెడ్డి,రేపాల సుధీర్ రెడ్డి,రేపాల దేవేందర్ రెడ్డి,ఎల్గూరి వెంకటేశం గౌడ్,కొప్పుల రాంరెడ్డి,జంగిలి సైదులు తదితరులు పాల్గొన్నారు.



## జాతీయవాదమే మాకు ప్రాణప్రదం




**ప్రజాజ్యోతి నిజామాబాద్ ప్రతినిధి:**లివార్షిక క్యాలెండర్లో వార్షిక ప్రగతి ప్రణాళికలు ఉంటేనే వాటికి సార్ధికత లభిస్తుందని నిజామాబాద్ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు మల్లెపూల జగన్ మోహన్ గౌడ్ అన్నారు. న్యాయవాద పరిషత్ రాష్ట్ర కమిటీ రూపొందించిన 2025 వార్షిక క్యాలెండర్ ను జిల్లాకోర్టు ప్రాంగణంలోని బార్ సమావేశపు హల్ లో పరిషత్ జిల్లా ప్రధాన కార్యదర్శి డి. నరేందర్ రెడ్డి, సభ్యులు దయావార్ నగేష్ ,బిట్ల రవి,బండారి కృష్ణనంద్, కిరణ్ కుమార్, భాను చందర్,స్నేహ, లిల్లీ ,నరేష్ కుమార్ లతో కలిసి ఆవిష్కరించిన అనంతరం మాట్లాడారు. న్యాయవాద పరిషత్ జాతీయవాద దృక్పథంతో కార్యక్రమాలు నిర్వహిస్తుంద ఆయన తెలిపారు.ఒకే దేశం,ఒకే ప్రజా అనే సిద్ధాంతం ప్రతిప్రాధికన పని సంస్కృతిని పరిషత్ లక్ష్యంగా కలిగి ఉన్నదని జగన్ పేర్కొన్నారు. కార్యక్రమంలో బార్ కార్యదర్శి వసంత్ రావు న్యాయవాదులు ఆశా నారాయణ, శరత్ చంద్ర, రణదీశ్,శ్రీహరి ఆచార్య, వేణు,మానిక్ రాజు తదితరులు పాల్గొన్నారు.

## ఫిబ్రవరి 7న ఛలో హైదరాబాద్




**. . . వేల గొంతులు లక్షల దప్పులు మహా సాంస్కృతిక ప్రదర్శనను విజయవంతం చెయ్యాలి**

**. . .కరపత్రాలు, గోడ ప్రతులు ఆవిష్కరణ**

**ప్రజాజ్యోతి నిజామాబాద్ ప్రతినిధి: నిజామాబాద్ జనవరి 31 :** పూలాంగ్ చౌరస్తాలోని అంబేద్కర్ విగ్రహం వద్ద వేల గొంతులు లక్షల దప్పుల గోడ ప్రతులు, కరపత్రాలు ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ ఆధ్వర్యంలో శుక్రవారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్పీ రాష్ట్ర కోఆర్డినేటర్ ఇంజం వెంకటస్వామి మాదిగ, ప్రముఖ కవి రచయిత మచ్చ దేవేందర్ మాదిగ హాజరై మాట్లాడుతూ ఫిబ్రవరి 7న జరిగే వేల గొంతులు లక్షల దప్పులు మహా ప్రదర్శనను నిజామాబాద్ జిల్లా నుంచి వేలాదిగా దప్పులతో బయల్దేరి విజయవంతం చెయ్యాలని పిలుపునిచ్చారు. అలాగే ప్రతి గోడ ప్రతి జిల్లాలో ఉన్న ప్రతి గ్రామానికి చేరేలా చూడాలని విజ్ఞప్తి చేశారు. ప్రతి మాదిగ ఇంటికి కరపత్రం చేరేలా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఆర్పీఎస్ నిజామాబాద్ జిల్లా అధ్యక్షులు కనక ప్రమోద్ మాదిగ, ఎంఈఎఫ్ జాతీయ నాయకులు తెడ్డు గంగారాం, ఎంఈఎఫ్ జిల్లా కన్వీనర్ మారుతి, జిల్లా ప్రధాన కార్యదర్శి నాగం రాజేష్ మాదిగ, లసింగరి భూమయ్య మాదిగ, జిల్లా ఉపాధ్యక్షులు రోడ్డ ప్రవీణ్ మాదిగ, ఎంఎంఎస్ జాతీయ నాయకులు యమున, సత్తేక, జిల్లా నాయకులు పద్మ, సుధ, ఎంఆర్పీఎస్ నిజామాబాద్ టౌన్ అధ్యక్షులు మహేష్ మాదిగ, ఎంఆర్పీఎస్ జిల్లా నాయకులు శ్యాం మాదిగ, వివిధ మండలాల అధ్యక్షులు, ఎంఎస్ఎఫ్ జిల్లా నాయకులు కనక శ్రీదిప్ మాదిగ, కళా మండలి జిల్లా అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

## స్కాట్ బెటర్ సంస్థలో 70 మందికి ఉద్యోగాలు



**ప్రజాజ్యోతి నిజామాబాద్ ప్రతినిధి:** నిజామాబాద్ జనవరి 31 : వేగంగా అభివృద్ధి చెందుతున్న అమెరికన్ ఇండియన్,ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ స్టార్టప్ అయిన స్కాట్ బెటర్,తెలంగాణ ప్రభుత్వం ఐటి ఇ అండ్ సి విభాగం,తెలంగాణ అకాడమీ ఆఫ్,స్కిల్స్ అండ్ నాలెడ్జ్,టాస్క్) తో కలిసి పనిచేసే,ఆర్టిఫిషియల్ రంగంలో,స్థానిక యువతకు నైపుణ్య శిక్షణను అందించడమే కాకుండా,ఉపాధి అవకాశాలను సైతం కల్పించింది. అమెరికాలోని శాన్ ఫ్రాన్సిస్కో ప్రధాన కార్యాలయంగా పనిచేస్తున్న స్కాట్ బెటర్ సంస్థ,తెలంగాణలోని నిజామాబాద్ నగరంలోని ఐ టి హబ్ కేంద్రంలో తన రెండో శాఖని ఏర్పాటు చేసింది. ప్రపంచంలో ప్రస్తుతమున్న ఏఐ విశిష్టతను తెలియజేస్తూ నైపుణ్య శిక్షణను అందించడమే కాకుండా,శిక్షణ పూర్తి చేసుకున్న 70మంది యువతీయువకులను తమ కంపెనీలో అవకాశం కల్పించింది. ఈ సందర్భంగా శుక్రవారం నిజామాబాద్ నగరంలోని ఐటీ హబ్ లో ఉద్యోగాలు సాధించిన 30మందికి టాస్క్ సీఈవో శ్రీకాంత్ సిన్హా కాల్ లెటర్లు అందజేశారు. అనంతరం సీఈఓ సిన్హా మాట్లాడుతూ నిజామాబాద్ లాంటి ద్వితీయ శ్రేణి నగరాల్లో సంస్థ స్థాపించడం శుభపరిణామన్నారు. ప్రపంచవ్యాప్తంగా రానున్న రోజుల్లో నడిచేది ఏఐ రంగమేనన్నారు. ఇలాంటి శిక్షణ కార్యక్రమాలు,యువతలో ఏఐ నైపుణ్యాన్ని పెంపొందించడానికి బోధపడతాయన్నారు. కంపెనీని స్థాపించడమే కాకుండా,స్థానిక యువతకిఉద్యోగ అవకాశాలు కల్పించడం పట్ల కంపెనీ ప్రతినిధులైన రక్షిత్,రాఘవ్ లను ఆయన ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో టాస్క్ ప్రతినిధులు శ్రీనాథ్ రెడ్డి,రఘు తేజ,హన్మంత్,స్కాట్ బెటర్ సీనియర్ టీం లీడర్ ప్రణయ్ తదితరులు పాల్గొన్నారు.

# జక్రాన్ పల్లి పీ.హెచ్.సీని ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్

**సుద్దపల్లి రెసిడెన్షియల్ స్కూల్, సుద్దులం జెడ్పీ హైస్కూల్ సందర్శన**









**ప్రజాజ్యోతి నిజామాబాద్ ప్రతినిధి: నిజామాబాద్, జనవరి 31 :** ప్రభుత్వ ఆసుపత్రుల్లో అన్ని రకాల వైద్య సేవలు అందుబాటులో ఉన్నందున, ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు ఆదేశించారు. శుక్రవారం ఆయన జక్రాన్ పల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ప్రభుత్వ ఆసుపత్రుల పట్ల ప్రజల్లో నమ్మకాన్ని పెంపొందించేలా అంకిత భావంతో కృషి చేయాలని హితవు పలికారు. పీ హెచ్ సిలోని ఇన్ పేషంట్ వార్డ్, ల్యాబ్, టీకాలు ఇచ్చే గది, ఔషధాలను నిలువ ఉంచిన డ్రగ్ స్టోర్ తదితర విభాగాలను పరిశీలించారు. సిబ్బంది హాజరు పట్టికను తనిఖీ చేసి, అందుబాటులో లేని వారి గురించి ఆరా తీశారు. వైద్య సేవల కోసం పీ హెచ్ సి కి వచ్చిన రోగులను పలుకరించి, వారికి అందుతున్న వైద్య సేవల తీరు గురించి అడిగి తెలుసుకున్నారు. వైద్య పరికరాలను పరిశీలించి, సీబీపీ మెషిన్ వినియోగంలో ఉందా అని సిబ్బందిని ఆరా తీశారు. అన్ని రకాల మందులు అందుబాటులో ఉండేలా చూసుకోవాలని, కాలం చెల్లిన ఔషధాలను ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ, వాటి స్థానంలో కొత్త స్టాక్ ను వినియోగించాలని కలెక్టర్ సూచించారు.

**ఆహార పదార్థాలు కలుషితం కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలి**

అనంతరం కలెక్టర్ డిచ్పల్లి మండలం సుద్దపల్లి లోని సాంఘిక సంక్షేమ బాలికల రెసిడెన్షియల్ పాఠశాలను, సుద్దులంలోని జెడ్పీ హైస్కూల్ ను సందర్శించారు. సుద్ధపల్లి రెసిడెన్షియల్ పాఠశాలలో కిచెన్, డార్మెటరీ, డైనింగ్ హాల్ లను పరిశీలించి సదుపాయాలను గమనించారు. బాలికల కోసం వండిన అన్నం, పప్పు, ఇతర ఆహార పదార్థాల నాణ్యతను తనిఖీ చేశారు. బియ్యం నిల్వలు, సరుకుల స్టాక్ ను పరిశీలించారు. కూరగాయలు సక్రమంగా భద్రపర్చకపోవడాన్ని గమనించిన కలెక్టర్ ఒకింత అసంతృప్తి వ్యక్తం చేశారు. ఆహార పదార్థాలు కలుషితం కాకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. విద్యార్థులకు మెనూ ప్రకారం పౌష్టికాహారం అందించాలని సూచించారు. సుద్దులం జెడ్పీ హైస్కూల్ లో తాగు నీటి వసతి, కిచెన్ షెడ్ టాయిలెట్స్, క్రీడా మైదానం తదితర వాటిని పరిశీలించారు. అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ ద్వారా చేపట్టిన పనుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులందరికీ రెండు జతల చొప్పున ఏకరూప దుస్తులు అందాయా? అని అడిగి తెలుసుకున్నారు. పాటశాల ఆవరణలో ఇంకుడు గుంతలు అసంపూర్తిగా ఉండడాన్ని గమనించిన కలెక్టర్, వెంటనే వాటి నిర్మాణాలను పూర్తి చేయాలని పంచాయతీరాజ్ అధికారులను ఆదేశించారు. పదవ తరగతి క్లాస్ రూమ్ కు వెళ్లి విద్యార్థినీ విద్యార్థులు గ్రాండ్ టెస్ట్ పరీక్షలు రాస్తున్న తీరును పరిశీలించారు. గతేడాది టెన్త్ లో వచ్చిన ఫలితాల గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ ఏడాది నూటికి నూరు శాతం రిజల్ట్ సాధించేలా కృషి చేయాలని ఉపాధ్యాయులకు సూచించారు. కలెక్టర్ వెంట స్థానిక అధికారులు ఉన్నారు.

# రోడ్డు ప్రమాదాల నివారణకు స్వీయ నియంత్రణ తప్పనిసరి

**నిర్లక్ష్యం, బాధ్యతారాహిత్యం వల్లే పెరుగుతున్న ప్రమాదాలు**

**కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు**







**ప్రజాజ్యోతి నిజామాబాద్ ప్రతినిధి: నిజామాబాద్, జనవరి 31 :** నిర్లక్ష్యం, బాధ్యతారాహిత్యం కారణంగా రోడ్డు ప్రమాదాలు చోటుచేసుకుని ఎంతోమంది నిండు ప్రాణాలను కోల్పోతున్నారని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు ఆవేదన వ్యక్తం చేశారు. జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాల ముగింపును పురస్కరించుకుని సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని ప్రధాన సమావేశ మందిరంలో జిల్లా పోలీస్ శాఖ సౌజన్యంతో జిల్లా రవాణా శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం అన్ని శాఖల అధికారులు, ఉద్యోగులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సుకు ముఖ్య అతిథిగా విచ్చేసిన కలెక్టర్ మాట్లాడుతూ, ట్రాఫిక్ నిబంధనలు పాటించాల్సిన ఆవశ్యకత గురించి నొక్కి చెప్పారు. ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరు స్వీయ నియంత్రణ పాటించాల్సిన ఆవశ్యకత ఉందని అన్నారు. ట్రాఫిక్ నిబంధనలు పాటించకుండా అజాగ్రత్తగా, అతివేగంగా వాహనాలు నడపడం, మద్యం మత్తులో డ్రైవింగ్ చేయడం, హెల్మెట్, సీట్ బెల్ట్ ధరించకపోవడం వంటివి రోడ్డు ప్రమాదాలకు ప్రధాన కారణం అవుతున్నాయని అన్నారు. వ్యక్తిగతంగా వారి కుటుంబాలతో పాటు సమాజానికి, ఇతరులకు కూడా తీరని నష్టం చేకూరుస్తున్నారని, ఎవరికివారు తమవంతు బాధ్యతగా భావిస్తూ ట్రాఫిక్ రూల్స్ ను విధిగా పాటించినప్పుడే ప్రమాదాల నివారణ సాధ్యమవుతుందని హితవు పలికారు. ముఖ్యంగా యువకులు, విద్యార్థులు ట్రాఫిక్ నిబంధనల గురించి ఏమాత్రం పట్టింపులేనితనం ప్రదర్శిస్తున్నారని, ఇష్టారీతిన వాహనాలు నడుపుతూ ప్రమాదాలకు కారకులై నిండు ప్రాణాలు కోల్పోతున్నారని, ప్రమాదాల వల్ల ఎదుటివారికి కూడా తీరని నష్టం వాటిల్లుతోందని అన్నారు. మనపై కుటుంబం ఆధారపడి ఉందనే విషయాన్ని గుర్తుంచుకుని, తప్పక ట్రాఫిక్ రూల్స్ పాటించాలని, లేకుంటే కుటుంబం మొత్తం చిన్నాభిన్నం అయ్యే పరిస్థితి నెలకొంటుందని అన్నారు. కుటుంబ సభ్యులందరూ విధిగా హెల్మెట్, సీట్ బెల్ట్ ధరించేలా ప్రతి ఉద్యోగి కృషి చేయాలని పిలుపునిచ్చారు. నిరంతర తనిఖీలు నిర్వహిస్తూ చలానాలు విధించినా, ఎన్ని చట్టాలు వచ్చినా, ప్రభుత్వ యంత్రాంగం ఎంతటి కఠిన చర్యలు చేపట్టినా కూడా, ప్రజల ఆలోచనా విధానాల్లో మార్పు రానంతవరకు రోడ్డు ప్రమాదాల పరిస్థితిలో మార్పు రాదని అభిప్రాయపడ్డారు. ముఖ్యంగా మద్యం సేవించి వాహనాలు నడపకూడదని, అతివేగం అనర్ధదాయకమని జాగ్రత్తలు సూచించారు. ప్రమాదాలను నిలువరించేందుకు ప్రతిఒక్కరు బాధ్యతాయుతంగా వాహనాలు నడుపుతూ, తప్పనిసరిగా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని హితవు పలికారు. ప్రజల్లో అవగాహనను పెంపొందించేందుకు విస్తృత స్థాయిలో ప్రచార కార్యక్రమాలు నిర్వహించాలని అధికారులకు సూచించారు. ఈ దిశగా ప్రభుత్వం కూడా జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాలను జనవరి 01 నుండి 31 వరకు నెల రోజుల పాటు పెద్ద ఎత్తున చేపట్టడం జరిగిందని గుర్తు చేశారు. అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్ మాట్లాడుతూ, మద్యం సేవించి వాహనాలు నడపడం, హెల్మెట్, సీటు బెల్టు ధరించకపోవడం, అతివేగం, రాంగ్ సైడ్ డ్రైవింగ్, ఓవర్ టేక్ చేయడం, సెల్ ఫోన్ డ్రైవింగ్, ఆటోలలో సామర్థ్యానికి మించి ప్రయాణికులను ఎక్కించుకోవడం, రాంగ్ సైడ్ వెళ్లడం, సిగ్నల్స్ జంప్ చేయడం తదితర కారణాల వల్ల ఎక్కువగా ప్రమాదాలు జరుగుతున్నాయన్నారు. ట్రాఫిక్ రూల్స్ పాటించకుండా నిర్లక్ష్యంగా వాహనాలు నడపడం ప్రమాదాల సంఖ్యా పెరిగేందుకు కారణమవుతోందని అన్నారు. అతివేగాన్ని మానుకోవాలని, రోడ్డు భద్రతా నిబంధనలను తు.చ తప్పకుండా పాటిస్తూ ఎంతో అప్రమత్తతో వాహనాలు నడపాలని హితవు పలికారు. ఈ సందర్భంగా జిల్లా రవాణా శాఖ అధికారి ఉమామహేశ్వరరావు, ట్రాఫిక్ ఏ.సీ.పీ నారాయణలు రోడ్డు భద్రతా మాసోత్సవాల సందర్భంగా నెల రోజుల పాటు జిల్లాలో చేపట్టిన కార్యక్రమాల వివరాలను తెలియజేశారు. రోడ్డు ప్రమాదాలకు దారితీసే పరిస్థితుల గురించి, ట్రాఫిక్ నిబంధనలు పాటించాల్సిన ఆవశ్యకత గురించి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఈ సదస్సులో ఎం.వీ.ఐ కిరణ్ కుమార్, కలెక్టరేట్ ఏ.ఓ ప్రశాంత్, వివిధ శాఖల అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

## గ్రామాల్లో నీటి ఎద్దడి నివారణకు చర్యలు తీసుకోవాలి

**-మండల ప్రత్యేక అధికారి రత్నం**



**నాగిరెడ్డిపేట్,జనవరి31(ప్రజాజ్యోతి):** నాగిరెడ్డిపేట్ మండలంలోని ఆయా గ్రామాల్లో తాగునీటి ఎద్దడి లేకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని మండల ప్రత్యేక అధికారి రత్నం అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో ఆయా గ్రామాల పంచాయితీ కార్యదర్శులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వేసవి ప్రారంభమైన దృష్ట్యా నీటి ఎద్దడి తలెత్తె అవకాశం ఉన్న గ్రామాలను ముందస్తుగా గుర్తించి ప్రణాళికాబద్ధంగా మిషన్ భగీరథ నీరు క్రమం తప్పకుండా సరఫరా అయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు. నీటి ఎద్దడిని ఎదుర్కొంటున్న గ్రామాల్లో సమస్య పునరావృతం కాకుండా చూడాలని, ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలన్నారు. తాగునీరు వృథా కాకుండా గ్రామాల్లో పంచాయితీ కార్యదర్శులు ప్రజలకు అవగాహన కల్పించాలని ఆదేశించారు. గ్రామీణ నీటిపారుదలశాఖ అధికారులు నీటి సమస్య ఉంటే పరిష్కరించే విధంగా ఏర్పా ట్లు చేయాలన్నారు. సరిపడా మిషన భగీరథ నీరు సరఫరా అయ్యేలా చూడాలని అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ ప్రభాకర్ చారీ,గ్రామీణ నీటిపారుదలశాఖ ఏఈ రాజు, ఆయా గ్రామాల పంచాయితీ కార్యదర్శులు పాల్గొన్నారు.


## శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి మాత ఆత్మ అర్పణ దినోత్సవం




**ఆర్యవైశ్యుల ఆరాధ్య దైవం**

**రామారెడ్డి జనవరి 31 (ప్రజా జ్యోతి):** రామారెడ్డి మండల కేంద్రంలో ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో శుక్రవారంఆర్యవైశ్య కులవదేవత శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి మాత ఆత్మ అర్పణ దినోత్సవం సందర్భంగా వైశ్య సంఘంలో ఆర్యవైశ్యుల ఆధ్వర్యంలో పూజా కార్యక్రమం చేసి మౌనం పాటించడం జరిగినది. ఈ కార్యక్రమంలో జిల్లా ఆర్యవైశ్య మహాసభ రాజకీయం విభాగం ఎగ్జిక్యూటివ్ అధ్యక్షులు పడిగల శ్రీనివాస్, వైశ్య సంఘం అధ్యక్షులు చీకోటి మురళీధర్, గౌరవాధ్యక్షులు బచ్చు కరుణాకర్, కార్యదర్శి పాత రమేష్, కోశాధికారి కూకట్ల కేదార్, కొమ్ము శంకర్, అమెరి శెట్టి శంకర్, కొమ్ము రమేష్, కొమ్ము సత్యం, మాజీ ఉపసర్పంచ్ పోతునురి ప్రసాద్, కొమ్ము రాజేశ్వర్, పడిగల బాల్ చంద్రం, బచ్చు మధు, మరియు ఆర్యవైశ్య సంఘ సభ్యులు పాల్గొనడం జరిగింది.

## జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ సమైఖ్య ప్రతినిధులకు పాస్ మిషన్స్ అందజేత



**రాజంపేట (కామారెడ్డి), జనవరి 31 (ప్రజా జ్యోతి):** కామారెడ్డి జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ స్త్రీ నిధి ఋణాల తిరిగి వసూళ్లను పారదర్శకంగా, సులభంగా నిర్వహించేందుకు పాస్ మిషన్స్ ఉపయోగించాలని సూచించారు. శుక్రవారం కలెక్టరేట్‌లోని తన ఛాంబర్‌లో, స్లం (ఏరియా లెవల్ ఫెడరేషన్) సమైఖ్య ప్రతినిధులకు పాస్ మిషన్స్ అందజేశారు. కలెక్టర్ మాట్లాడుతూ, రాష్ట్రంలో తొలిసారిగా స్లం సమైఖ్య ప్రతినిధులకు పాస్ మిషన్స్ అందించడం జరుగుతుందని తెలిపారు. బ్యాంకులకు వెళ్లాల్సిన అవసరం లేకుండా, వీటి ద్వారా ఋణాలను సకాలంలో చెల్లించే అవకాశం ఉందన్నారు. సమైఖ్య ప్రతినిధులు ఈ అవకాశాన్ని పూర్తిగా వినియోగించుకోవాలని, వందశాతం సకాలంలో చెల్లింపులు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మెప్మా పథక సంచాలకులు శ్రీధర్ రెడ్డి, స్త్రీ నిధి రీజనల్ మేనేజర్ కిరణ్ కుమార్, సమైఖ్య ప్రతినిధులు పాల్గొన్నారు.

## అంగన్వాడిల పెండింగ్ జీతాలు ఇవ్వాలి



### సీఐటీయూ ఆధ్వర్యంలో పీడీ కి వినతి

**జహీరాబాద్, జనవరి 31( ప్రజా జ్యోతి న్యూస్ )** పట్టణంలో ఐసిడిఎస్ ప్రాజెక్టు లోని అంగన్వాడి టీచర్లు హెల్పర్ల కు డిసెంబర్ నెల వేతనం ఇప్పటి వరకు రాకపోవడంతో టీచర్లు, హెల్పర్లు పెద్ద ఎత్తున ఇబ్బందులకు గురవు తున్నారని తక్షణమే వేతనాలు ఇవ్వాలనీ సీఐ టీయూ జిల్లా కార్యదర్శి జి సాయిలు కోరారు. శుక్రవారం సీఐటీయూ ఆధ్వర్యం లో వేతనాలు ఇవ్వాలనీ పీడీ కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా సాయిలు మాట్లాడుతూ కేవలం అంగన్వాడి సెంటర్లపై ఆధారపడి పని చేసే అంగన్వాడీ టీచర్లు హెల్పర్లకు వేతనం రాకపోవడంతో ఇబ్బందికరంగా మారింది, కావున తక్షణమే వేతనాలు ఇప్పించాలని కోరుతున్నామని, ఇప్పటి వరకు వేతనము ఎందుకు రాలేదని అధికారులను అడిగితే ఏపీజీవీబీ నుండి తెలంగాణ గ్రామీణ బ్యాంకుగా మారి నందున ఆలస్యం అవుతున్నాయని సమాధానం చెబుతున్నారే తప్ప ఇప్పటి వరకు వేతనాలు రావటం లేదు ఇదే రకంగా ప్రతి సంవత్సరం కూడా జహీరాబాద్ ప్రాజెక్టు టీచర్లకు హెల్పర్లకు వేతనాలు నెల ఆలస్యంగానే రావడం జరుగుతుంది కావున వెంటనే తమరు చొరవ తీసుకొని తక్షణమే వేతనాలు వచ్చే రకంగా చర్యలు తీసుకోవాలని కోరారు. లేని పక్షంలో ఆందోళన చేస్తా మని అన్నారు. పీడీ స్పందిస్తూ సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటానని అన్నారు. ఈ కార్యక్రమలో సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్.మహిపాల్ పాల్గొన్నారు.

## ఘనంగా ప్రారంభమైన రేణుకా మాత ప్రతిష్టాపన మహోత్సవం....





**కొల్చారం (ప్రజాజ్యోతి ) జనవరి 31:** వైభవంగా ప్రారంభమైన శ్రీ రేణుక ఎల్లమ్మ దేవి విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవ కార్యక్రమం మండల పరిధిలోని పోతంశెట్టిపల్లి గ్రామంలో గౌడ సంఘం ఆధ్వర్యంలో నిర్మాణం చేపట్టిన రేణుకా మాత ఆలయంలో ఐదు రోజుల కార్యక్రమాలలో భాగంగా మొదటిరోజు శు క్రవారం వేద పండితులు దిగంబర్ శర్మ, కొల్చారం గ్రామ పురోహితులు కోలాచల శ్రీనివాస శర్మ, కృష్ణ శర్మ, హర్షవర్ధన్ శర్మ, మంత్రోచ్ఛరణల తో గణపతి పూజ, పుణ్యాహవచనము, అగ్ని ప్రతిష్ట, నిర్వహించారు. అనంతరం గౌడ సంఘ సభ్యులు భాజా భజంత్రీలతో విగ్రహాల ఊరేగింపు నిర్వహించారు. అనంతరం ఊరేగింపుగా తీసుకువచ్చిన విగ్రహాలకు జలాధివాసం చేపట్టారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘ సభ్యులు కొమ్ముల యాద గౌడ్, పాతూరి వెంక గౌడ్, రాజా గౌడ్, దయాకర్ గౌడ్, చిన్న రాజా గౌడ్, ఆంజనేయులు గౌడ్, సురేష్ గౌడ్, కిష్టా గౌడ్, గిరి గౌడ్, తదితర గౌడ సంఘ సభ్యులు గ్రామ పెద్దలు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

## నూతన వధూ వరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే పల్లా



**చేర్యాల ప్రజాజ్యోతి:** మండలకేంద్రంలోని వీరభద్ర గార్డెన్ లో శుక్రవారం జరిగిన పట్టణంలోని 9వార్డుకు చెందిన బిఆర్ఎస్ కార్యకర్త జమలాపురం రమేష్ కుమార్తె ఎంగేజ్మెంట్ లో ఎమ్మెల్యే డా. పల్లా రాజేశ్వర్ రెడ్డి పాల్గొని నూతన వధూ వరులను ఆశీర్వదించారు

## బిసి బహుజన సంక్షేమ సంఘం యువజన విభాగం రాష్ట్ర అధ్యక్షులుగా సింగోజు మురళీకృష్ణ ఆచార్యులు

**సిద్దిపేట ప్రజాజ్యోతి** :తెలంగాణ బిసి బహుజనసంక్షేమ సంఘం యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షులుగా సిద్దిపేట పట్టణానికి చెందిన సింగోజు మురళీకృష్ణ ఆచార్యులను నియమించారు సంఘం రాష్ట్ర అధ్యక్షులు ప్రతాపగిరి విజయ్ కుమార్. ఈ సందర్భంగా శుక్రవారం నియామక పత్రం అందజేశారు ప్రతాపగిరి విజయ్ కుమార్. అనంతరంవిజయ్ కుమార్ మాట్లాడుతూ సమాజంలో జర్నలిస్ట్ గానే కాకుండా వివిధ రంగాల్లో తమ కుల సంఘంలో,బిసి కుల సంఘాల్లోని సభ్యులను కులాలకు అతీతంగా చైతన్య పరుస్తూ వారి హక్కుల సాధన కొరకు తన వంతు కృషి చేస్తున్న సింగోజు మురళీకృష్ణ ఆచార్యులని గుర్తిస్తూ ఈ పదవిలో అవకాశం కల్పించామని తెలియజేశారు. ప్రస్తుతం తెలంగాణ రాష్టంలో బీసీలు రాజ్యాధికారంలో వాటా కోరకు బలమైన ఉద్యమాలు చేస్తున్నారని రాష్ట్ర ప్రభుత్వం వీలైనంత త్వరగా బీసీల లెక్కలు తీసి కులాల వారీగా వారి జనా భా ను ప్రకటించాలని జనాభా దామాషా ప్రకారం రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కులాల వారీగా రిజర్వేషన్స్ కల్పించాలని సిఎం రేవంత్ రెడ్డిని కోరారు. అనంతరం సింగోజు మురళీకృష్ణ ఆచార్యులు మాట్లాడుతూ తనపై నమ్మకంతో యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షులుగా నియమించిన తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ప్రతాపగిరి విజయ్ కుమార్ కు వారి కార్యవర్గానికి కృతజ్ఞతలు తెలియజేశారు. తను శాయశక్తుల కృషిచేసి తన బీసీ సామాజిక వర్గానికి ప్రభుత్వపరంగా సంక్షేమ పథకాలు అందే విధంగా కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో బిసి నాయకులు వాసురి ఎల్లయ్య పాల్గొన్నారు.

## మతసామరస్యానికి ప్రతిక టేక్మాల్ శాహెదల్లా ఖాద్రీ ఉర్సు ఉత్సవాలు





**టేక్మాల్ (ప్రజాజ్యోతి ప్రతినిధి):** మండల కేంద్రం లో ఉన్న శాహెదల్ల ఖాద్రీ ఉర్సు ఉత్సవాలు ఈనెల 2వ తేదీ నుండి 4వ తేదీ వరకు ఘనంగా నిర్వహించడం జరుగుతుంది. ఈ సందర్భంగా జిల్లా మైనారిటీ కాంగ్రెస్ ఛైర్మెన్ షేక్ మజ్జార్ మాట్లాడుతూ.. విశ్వమే తన కుటుంబం...ప్రేమనే మతం...మానవత్వనికి దైవత్వనికి అను సందానమే “భక్తి” అనే నానుడిని చాటుతూ...చిన్న, పెద్ద ,తారతమ్యం లేకుండా అన్ని మతాల వారిని ఒక్క చోటకు చేర్చి...భగవంతుని దృష్టిలో మానవులు అందరూ సమానులు అని చాటి చెప్పే ఫీర్ షాహ్ మహమ్మద్ మారుఫ్ హజ్రత్ శాహెదల్లా ఖాద్రీ (ర.అలై) 197 సంవత్సరం ఉర్సు ఉత్సవాలు (శాబాన్3,4,5,)నెల ఫిబ్రవరి,2,3,4 వ తేదీన టేక్మాల్ దర్గా ఆశ్రమంలో జరగనున్నాయి. ప్రతి సంవత్సరం ఉత్సవాలు జరపటం ఆనవాయితిగా వస్తుంది. ప్రతి సంవత్సరం శాబాన్ నెలలో శాహెదల్లా ఖాద్రీ ఉర్సు ఉత్సవాలు అత్యంత వైభవంగా, సంప్రదాయకంగా జరుగుతాయి. శాహెదల్లా ఖాద్రీ (ర.అలై )యొక్క వంశ పరంపర పన్నెండు శకంలో హజ్రత్ బాబా ఫరీద్ మసూవుద్ గంజె శకర్ (ర.అలై)తో కలుస్తుంది. వీరు ఫారోఖీ హజ్రత్ ఫారొఖై ఆజమ్ రజి అల్లా షతరలా “అన్హు”వంశంకు చెందిన వారని చరిత్ర ఉంది. ఫీర్ శాహెదల్లా ఖాద్రీ (ర.అలై)(దైవస్వరూపులు) గారు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రం కర్నూల్ యందు హజ్రత్ మహ్మద్ రజా ఫారోఖీ (అలియాస్)రజామియా గృహంలో 1175.హిజ్రీలో దివ్య జ్యోతిగా వెలుగొందారు. వీరి తాత గారు హజ్రత్ షేక్ మహ్మద్ హమీద్ అలియాస్ కరీముల్లా త:హజ్రత్ షేక్ ఫత ఉల్లా (ర.అలై )పాక్ పటాన్ నుండి కర్నూల్ కు వలస వచ్చి కర్నూలును తమ చిరకాల నివాసంగా ఏర్పాటు చేసుకున్నారు. 1200 హిజ్రీలో విరి అధ్యాత్మిక గురువు గారైన హజ్రత్ మగ్ధూమ్ మోహిద్దిన్ అలియాస్ సయ్యాదామియా( ర.అలై)విరికి ఖాద్రియా, చిష్తియా,అందు శిష్యను గ్రహన్ని ప్రసాదించారు. హజ్రత్ శాహెదల్లా ఖాద్రీ గారు నలభై ఏళ్ల వయస్సులో కర్నూల్ నుండి హైదరాబాద్ వచ్చినట్టు చరిత్ర.1249 హిజ్రీలో టేక్మాల్ లో తమ పవిత్ర ఆత్మ పరమాత్మని యందు లీనమైనారు. శాహెదల్లా ఖాద్రీ టేక్మాల్ కు నాలుగు సార్లు వచ్చారు అని చరిత్ర చెబుతోంది. ఒక్క మారు 1243 హిజ్రీలో హజ్రత్ సాహేబ్ హుస్సేన్ గారి కుమారుని మరణా వార్త విని వారి కుటుంబ సభ్యులకు సానుభూతి తెలియ పర్చడానికి వచ్చారుఅని,1245 హిజ్రి లొ మరొ మారు వచ్చి వారం రోజుల పాటు టేక్మాల్ లొ ఉన్నారు. 1248 హిజ్రిలో సాహేబ్ హుస్సేన్ గారికి “పుత్రబాగ్యం” కలిగిందని మూడవ మారు టేక్మాల్ కు వచ్చారు. ఆ సమయంలో నే “టేక్మాల్ “ స్థిరనివాసం ఏర్పాటు చేసుకొమ్మని ఆయన శిష్యులు వేడుకొన్నారు. 1249 హిజ్రీ శాబాన్ నెల రెండవ తేదీన శనివారం ఉదయం వీరి ప్రియ శిష్యులైన సాహేబ్ హుస్సేన్ గారిని తన చెంతకు చెర్చుకొని అప్పుడు శాహెదల్లా ఖాద్రీ గారు అధ్యాత్మిక పుస్తకాలు, అందించిన తర్వాత అందరు భోజనాలు చేశారా?నాయనా? నా సమాధి పూర్తయ్యిందా? అని ప్రశ్నించారు?! శిష్యులనుండి సమాధానం అందుకున్న కొద్ది సమయంలోనే అనూహ్యమైన శక్తి, తప శక్తి, బాహ్యమైంది. “అల్లాహూ అనే దివ్య శబ్దంతొ” ఆ ప్రాంతం నిర్మానుష్యంగా మారింది. ఆ ప్రాంతం అంతా సుగంధ భరితమై దివ్య క్రాంతమైంది. పలు మహిమల ఫలితంగా శాబాన్ నెల రెం డవ తేది1249 హిజ్రీ (కీర్తి శకం) 1834 సంవత్సరంన అధ్యాత్మిక బొధనలు, అల్లహూ మహిమలు చూపిన తర్వాత తమ పంచ ప్రాణాలు వదిలిపెట్టి ఐక్యం అయ్యారు. శరీరం నుండి ప్రాణాలు కోల్పోయిన దివ్య శక్తులు మాత్రం వేరుకావన్న సత్యాన్ని నిరూపించారు. అప్పటి నుండి ప్రతి సంవత్సరం ఫీర్ హజ్రత్ శాహెదల్లా ఖాద్రీ గారి ఉర్సు 3వ మరియు 4 వ శాబాను హిజ్రీ నాడు ఉత్సవాలు టేక్మాల్ ఆశ్రమంలో జరుగుతాయి. 3వ శాబాన్ రోజున సందల్, 4,వ శాబాన్ రోజున దీపారాధన, ఖవ్వాలి, 3వ రోజున కార్యక్రమాల వితరణ కార్యక్రమాలు చేపడుతారు. ఉర్సు ఉత్సవాల కోసం శాహెదల్లా దర్గ రంగురంగుల ఆలంకణతో,కన్నూలు మీర్ మీట్లు గొలిపే వివిధ విద్యుత్ దీపాలంకరణ కాంతులతొ ముస్తాబు అయింది. ఈ ఉర్సు ఉత్సవాలను కుల మతాలకతితంగా అందరు సంఘటితంగా భక్తి శ్రద్దలతో జరుపుకొవడం విశేషం. ఇక్కడ ఉన్న గురువుల సమాధులు ముస్లిలవైన్నప్పటికి, “సూఫీయిజాన్ని” చాటే ఈ దర్గా ఉత్సవాలకు అన్ని మతాలవారు పాల్గొంటారు. మానవులందరి “దేవుడు ఒక్కడే” అని చాటి చెప్పిన శాహెదల్లా ఖాద్రీ సర్వ మత,సమ్మతం...మత సామరస్యనికి ప్రతికగా నిలుస్తాయి అనడానికి ఈ ఉత్సవాలు అద్దం పడుతొంది. మనిషి మనిషికి అడ్డ గొడలుగా ఏర్పడిన కుల వ్యవస్థ, మత జాడ్యంలొ మునిగి నైతిక విలువలు అధ్యా త్మిక చింతనకు దగ్గరై...హింసకు దూరమై సర్వమత సామ ర స్యం, ప్రేమ తత్వం,దైవత్వనికి సుమార్గం నిజమైన మాన వ త్వం,తనను తాను తెలుసుకొనే మార్గాన్వేషణ తెలు స్తుందని ప్రతితి. విశ్వమే...కుటుంబం...ప్రేమే...మతం...మానవత్వనికి...దైవత్వనికి...అనుసందానమే “భక్తి” అనే నానుడిని చాటూతూ అన్ని మతాల వారిని ఒక్క చోటకు చేర్చి దేవుని దృష్టిలో మానవులు అందరూ సమానమే చాటే ఉర్సు ఉత్సవాలు మూడు రోజుల పాటు ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చక చక జరుగుతున్నాయి. శాహెదల్లా ఖాద్రీ ప్రజల దృష్టిలో ఆరాధ్యదైవంగా నిలిచారు. ఇక్కడ హిందు, ముస్లింలు, చిన్న పెద్ద తారతమ్యం లేకుండా అందరూ సమైక్యంగా పార్థనలు చేస్తారు. ఖురాన్, అధ్యాత్మిక కార్యక్రమాలు, ప్రబోధనలు ప్రవహిస్తాయి. పేదలు,ధనికులు,విభిన్న జాతులవారు,అందరూ అదరించబడుతారు. ఈ ఆశ్రమంలో పార్థనలు చేయడం వల్ల కోరిన కొరిక్కలు నెరవెరుతాయని ప్రజలు, భక్తుల ప్రగాఢ విశ్వాసం. తమ తమ మొక్కులు మెక్కిన భక్తులు, కోరికలు నెరవేరిన భక్త జనులు బీదలకు దాన దర్మాలు (నియాజు)చేస్తారు. మానసికంగా గాయ పడ్డా దీన జనులకు ఈ ఆశ్రమంలో అధ్యాత్మిక ప్రబోధనలతో మనశాంతి కలుగుతొంది. ఉర్సు ఉత్సవాలు టేక్మాల్ దర్గా ఫీఠదిపతి హజ్రత్ సయ్యద్ షా అహ్మద్ నూరుల్లా హుసేన్ ఖాద్రి ఆధ్వర్యంలో జరుగుతాయి. ఉర్సు ఉత్సవాలు ఈ నెల ,2,3,4తేదీల్లో జరగనున్నట్టు ఫీఠదిపతి తెలిపారు. ఉర్సు ఉత్సవాలు ప్రారంభ సూచకంగా మొదటి రోజున 2వ తేదిన ఆదివారం వారం నాడు టేక్మాల్ పట్టణంలోని క్రింది వాడ (గల్లీ) నుండి గ్రంథం ఊరేగింపు తిస్తారు. 3వ తేదిన హమ్ దావత్, ఖవ్వాలి,నాతే మైఫీల్, ధార్మిక, ప్రవచనాలు, నాతే మూశాయిరా,4వ తేదిన వితరణ కార్యక్రమం ఉంటుందని ఖాద్రి తెలిపారు. శాహెదల్లా ఖాద్రీ దర్గా ఉర్సు ఉత్సవాల కోసం కర్ణాటక, మహారాష్ట్ర, ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్, గుల్బర్గా, బీదర్, ప్రాంతాలతో పాటు, విదేశాలనుంచి వచ్చే భక్తుల కోసం ప్రత్యేక వసతులు,ఉచిత భోజనం,మంచి నీళ్ల సదుపాయాలు తదితర ఏర్పాట్లు చేస్తున్నామని అన్నారు. భక్తులు ఉర్సు ఉత్సవాల్లో అధిక సంఖ్యలో పాల్గొన్ని విజయ వంతం చేయాలని నూరుల్లా హుస్సేని ఖాద్రీ కొరారు.

టేక్మాల్ శాహేదల్లా ఖాద్రీ ఉర్సు ఉస్సవాలను ప్రభుత్వం అధికారికంగా జరపాలి!!... దేశ వ్యాప్తంగా ఎంతో పేరు ప్రఖ్యాతులు సంతరించుకున్న టేక్మాల్ శాహేదల్లా ఖాద్రీ ఉర్సు ఉత్సవాలను రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా ప్రకటించాలని జిల్లా మైనార్టీ కాంగ్రెస్ చైర్మన్ షేక్ మజ్జార్ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంను కొరారు. ఈ మేరకు తాము రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనరసింహ గారి దృష్టికి తిసుకెళుతున్నట్టు షేక్ మజ్జార్ తెలిపారు. టేక్మాల్ పీర్ శాహేదల్లా ఉర్సు ఉస్సవాలను ప్రభుత్వం ప్రత్యేకంగా గుర్తించాలని ఈ మేరకు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని మజ్జార్ తెలిపారు.

## ఆర్థిక వ్యవస్థ ను చిన్నా భిన్నం చేసింది టి ఆర్ ఏసే

### 420 అనే పదం కాంగ్రెస్ పార్టీకి వర్తించదు

### మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాగుల గారి మల్లేష్ గౌడ్



**కొల్చారం (ప్రజాజ్యోతి )** మండల కేంద్రంలోని రంగంపేట గ్రామంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాగులగారి మల్లేష్ గౌడ్ ఆధ్వర్యంలో మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గాంధీ వర్ధంతి రోజున 420 హామీలంటూ గాంధీ విగ్రహాలకు వినతి పత్రాలను సమర్పించి నోటికి వచ్చినట్టు కాంగ్రెస్ ప్రభుత్వంపై నిందలు వేయడం సరైనది కాదని ఎందుకంటే 420 హామీలు ఇచ్చింది బిఆర్ఎస్ ప్రభుత్వం కాబట్టి బిఆర్ఎస్ ఆది నాయకుని ప్రజలు ఫామ్ హౌస్ లో కూర్చోబెట్టారని ఇవన్నీ మరిచి 10 సంవత్సరాల కాలంలో ప్రజలకు చేసింది ఏమి లేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 13 నెలలలో పథకాల అమలులో చిత్తశుద్ధితో ముందుకు వెలుతుందన్నారు. అది చూసి ఓర్వలేక ప్రజల్లో వారి ఉనికి ఎక్కడ కోల్పోతామని బిఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ ప్రభుత్వం పై అసత్య ప్రసారాలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మండలంలో బిఆర్ఎస్ ముఖ్య నాయకులకు రుణమాఫీ జరగలేదని చెప్పండి చూద్దాం,బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుని కి తాజా మాజీ జెడ్పిటిసి కి రుణమాఫీ జరిగింది ఇలా చెప్పుకుంటూపోతే పార్టీలకతంగా రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదేనన్నారు. ఆనాడు టిఆర్ఎస్ పార్టీ ఎన్నికల సమయంలో లక్ష రూపాయల రుణమాఫీ అని చెప్పి పది సంవత్సరాల కాలంలో విడతల వారీగా లక్ష రూపాయల రుణమాఫీ చేసి అది రైతులకు ఖాతాలో జమవుడు దేవుడెరుగు గని వడ్డీ కిందికే వెళ్లిందని ఆరోపించారు. డబల్ బెడ్ రూమ్ పేరుతో డబల్ గేమ్ ఆడింది మీరు కాదా అని ప్రశ్నించారు. మండలంలో ఏ ఒక్క గ్రామంలో డబల్ బెడ్ రూమ్ సంబంధించిన ముగ్గు పోసారా మండలంలో ఎక్కడికి వెళ్లిన ఇందిరమ్మ ఇండ్లు కనిపిస్తాయి తప్పా డబుల్ బెడ్ రూమ్ మాటలకే పరిమితమైందని విమర్శించారు. ముఖ్యమంత్రి హెూదాలో ఉన్న రేవంత్ రెడ్డి ని విమర్శిస్తే సహించేది లేదని మండల సంస్థానంలో ఒక పెద్ద రైస్ మిల్లు స్థాపించి రైతులు పడే కష్టాలు నష్టాల గురించి మరెన్నో చెప్పిన వ్యాపార దృక్పథంతో వదిలేసామే తప్ప 420 హామీలను ఎక్కడ మాట్లాడలేదని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారంటీల్లో 200 యూనిట్ల ఉచిత విద్యుత్, ఫ్రీబస్, 2 లక్ష రూపాయల రుణమాఫీ విడతలవారీగా చేసుకుంటూ వెళుతుందన్నారు. ఇంటి దగ్గరికి వచ్చి అధికారులు సర్వే చేసి రేషన్ కార్డులను ఇందిరమ్మ ఇండ్లను తదితర పథకాలకు సంబంధించి లబ్ధిదారులను ఎంపిక చేయడంలో ముందున్నామని హామీల అమల్లో కొంతవరకు ఆలస్యమైతున్న మాట నిజమేనన్నారు. అది కూడా టిఆర్ఎస్ చేసిన అస్తవ్యస్త పాలనలొ బీడు భూములకు ఇష్టం వచ్చినట్లు రైతుబంధు ఇచ్చి రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను చిన్నాభిన్నం చేసిన ఘనత మీది కాదా అని ఎద్దేవా చేశారు . కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ అల్లు మల్లారెడ్డి మాజీ సర్పంచ్ బండి సుజాత రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రజా యుద్ధనౌక గద్దర్ జయంతి వేడుకలు

### గద్దర్ ను విమర్శించిన బండి సంజయ్ ని వెంటనే కేంద్ర మంత్రి పదవి నుంచి తొలగించాలి

**రాయపోల్ జనవరి 31 ప్రజా జ్యోతి:** గజ్వేల్ పట్టణంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద ప్రజాయుద్ధనౌక గద్దర్ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మల్లయోధుల ఐక్య కార్యాచరణ కమిటీ (మాల) నాయకులు ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రపంచానికి పరిచయమున్న మహా గాయకుడు గద్దర్ అన్న తుపాకీ తూటాలే గద్దర్ అన్న వెన్నెముక భాగంలో దాక్కున్న తూటాను సైతం లెక్కచేయకుండా ప్రజల కోసం పనిచేసిన మహా నాయకుడు గద్దర్ అన్న గురించి మాట్లాడే స్థాయి నీదా బిజెపి కేంద్ర సహాయక మంత్రి బండి సంజయ్ మీ నాయకుడు దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ గారిని అడుగు నువ్వు చాయి అందించినయల్ గద్దర్ స్థాయి గురించి కేంద్ర హెూం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ నీకు అర్హత లేదు అని అన్నారు అంటరాని యుద్ధ వీరుడు ఆత్మగౌరవ పోరాటానికి ప్రతీక నిశ్శబ్ద విప్లవం పసిపిల్ల నుండి పండు ముసలి వాళ్ళ వరకు గద్దర్ అన్న పేరు వినగానే గుర్తుకొచ్చేది పోరాటాల స్ఫూర్తి అని కొనియాడారు. కార్మికులకు కర్షకులకు పీడిత పేద ప్రజల కోసం గొంతుకై నిలిచినటువంటి విప్లవ వీరుడే పరిచయం లేని ప్రపంచంలో గద్దర్ లెజెండ్ అని వారు అన్నారు ఖబర్దార్ బండి సంజయ్ మతతత్వ మాటలను మూట కట్టుకో అని దేశ ప్రధానమంత్రి కి చిత్తశుద్ధి ఉంటే బండి సంజయ్ కేంద్రమంత్రి పదవి నుంచి బర్తరఫ్ చేసి మరియు పార్టీ నుంచి సస్పెండ్ చేసి చిత్తశుద్ధి నిరూపించుకోవాలని అన్నారు. ఈ సందర్భంగా హెచ్చరిస్తున్నాం. ఈ కార్యక్రమంలో చిప్పల యాదగిరి,తుమ్మ శ్రీనివాస్,బండారు దేవేందర్, భైరం శివకుమార్,కొడకండ్ల నర్సింలు, శ్రీనివాస్ ఆరోగ్యులు శ్రీనివాస్,అరుణ్, హృదయ రంజన్ ,యాదగిరి, మల్లేశం,కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## దుబాయ్ ఇంటర్నేషనల్ క్రికెట్ టోర్నమెంట్ కు మెరీడియన్ విద్యార్థి ఎంపిక




**సిద్దిపేట ప్రజాజ్యోతి** :పట్టణంలోని మెరీడియన్ పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న లక్ష్మీ కాంత్ క్రికెట్ లో తన ప్రతిభ చాటి దుబాయ్ ఇంటర్నేషనల్ క్రికెట్ టోర్నమెంట్ కు ఎంపిక అయ్యాడు. ఈ సందర్బంగా పాఠశాల ప్రిన్సిపల్ రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ పాఠశాల స్థాయి నుంచి పిల్లలను కేవలం చదువులో మాత్రమే కాకుండా ఆటలలో కూడా రాణించేందుకు విశాలమైన ఆటస్థలాన్ని, క్రికెట్ తో పాటు బాస్కెట్బాల్, వాలీబాల్, స్కేటింగ్ లాంటి ఆట స్థలాన్ని పాఠశాలలో ఏర్పాటు చేశామన్నారు. ఈ టోర్నమెంట్ కు ఎంపిక కావడం చాలా సంతోషమని అన్నారు. పాఠశాల డైరెక్టర్లు దేవేందర్ రెడ్డి రాజా వెంకట్ రెడ్డి ప్రిన్సిపల్ రాజేందర్ రెడ్డి, క్రికెట్ కోచ్ ఆనంద్ ఉపాధ్యాయులు లక్ష్మీకాంత్ ను అభినందించారు.

## రామ,శివ లిఖిత యజ్ఞంలో పెద్ద ఎత్తున పాల్గొన్న భక్తులు

### ప్రతి భక్తునిచే లిఖింపజేస్తున్న రామకోటి సంస్థ సేవా అమోఘం

### రామకోటి రామరాజును ఘనంగా సన్మానించిన భక్తులు

**రాయపోల్ జనవరి 31 ప్రజా జ్యోతి :** భగవన్నామమే శాశ్వతమని నమ్మిన గజ్వేల్ లోని శ్రీరామకోటి భక్త సమాజం ధార్మిక సేవా సంస్థ వారు గ్రామ, గ్రామాన తిరిగి వందలాది భక్తులచే రామ, శివ నామాలను లిఖింపజేపిస్తున్నారు. ఈ తరుణంలో శుక్రవారం నాడు గజ్వేల్ లోని కన్యకాపరమేశ్వరి దేవాలయంలో హరిహర లిఖిత మహాయజ్ఞం నిర్వహించారు సంస్థ వ్యవస్థాపక, అధ్యక్షులు, భక్తిరత్న జాతీయ అవార్డు గ్రహీత రామకోటి రామరాజు. రామనామ స్మరణ చేయించి రామ, శివ నామాలను లిఖింపజెయించారు. అక్కడే లిఖించి రామకోటి రామరాజుకు అందజేశారు. అనంతరం రామకోటి రామరాజు మాట్లాడుతూ శాశ్వతమైనది నీడలా వెంట ఉండేది భగన్నామం ఒకటే అన్నారు. త్వరలో శృంగేరి పీఠంకు అందజేస్తామన్నారు. ప్రతి వ్యక్తిని ఆధ్యాత్మికం వైపు తీసుకొస్తున్న రామకోటి రామరాజును కమిటీ వారు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సిద్ది బిక్షపతి, ఎర్రం శ్రీనివాస్, దూబకుంట మెట్రాములు, నంగునూరి సత్యనారాయణ, జగ్గయ్యగారి శేఖర్, మర్యాల భద్రప్ప, శ్రీనివాస్, లచ్చులు, వెంకటేశం, ప్రశాంత్, శంకర్ పంతులు తదితరులు పాల్గొన్నారు.

# మాదిగలు సంకకు డప్పులు వేసుకొని భారీగా తరలి రావాలి

## - వేల గొంతులు లక్ష డప్పుల ప్రదర్శనను విజయవంతం చేద్దాం
## - ఎమ్మార్పీఎస్ జిల్లా కార్యదర్శి బ్యాతల శివ శంకర్ మాదిగ


**చేవెళ్ల జనవరి 31(ప్రజా జ్యోతి):** మాదిగలంతా సంకకు డప్పులు వేసుకొని భారీగా తరలివచ్చి వేల గొంతులు లక్ష డప్పుల ప్రదర్శనను విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ జిల్లా కార్యదర్శి బ్యాతల శివ శంకర్ మాదిగ పిలుపునిచ్చారు. చేవెళ్ల మండలం రేగడి ఘనపురం గ్రామంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు ఊరెంట ప్రవీణ్ కుమార్ మాదిగ అధ్వర్యంలో సమావేశం నిర్వహించి నూతన కమిటీ ఎన్నుకున్నారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మార్పీఎస్ రంగా రెడ్డి జిల్లా కార్యదర్శి బ్యాతల శివశంకర్ మాదిగ మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలో ఎస్సీ వర్గీకరణ అమలు చేస్తానని అసెంబ్లీ సాక్షిగా మాటిచ్చి మాట తప్పిన సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి తగిన బుద్ధి చెబుతామని ఫిబ్రవరి 7 వ తేదీన జరిగే వేల గొంతులు లక్ష డప్పులు కార్యక్రమం విజయ వంతం చేయడంలో భాగ ంగా మండలంలో అన్ని గ్రామలలో కమిటీలు వేస్తూ మండలం నుండి పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని అన్నారు.



నూతన కమిటీ ఎన్నిక:రేగడి ఘనపూర్ గ్రామ అధ్యక్షునిగా ఈదులపల్లి రాములు,ఉపాధ్యక్షుడు గొంగుపల్లి కృష్ణ, ప్రధాన కార్యదర్శి రాయి కంటి పాండు,కార్యదర్శి కండ్లపల్లి ఆనంద్ కుమార్, రాయి కంటి ప్రదీప్,అధికార ప్రతినిధి సాంబి మహేందర్, కోశాధికారి బుద్దమొల్ల రామచంద్రయ్య, ప్రచార కార్యదర్శి ఎర్రవల్లి యాదయ్య లను ఎన్నుకున్నారు. ఈ సమావేశంలో సీనియర్ నాయకులు అనంత రాములు, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# వరద ముంపు సమస్య నుండి శాశ్వత పరిష్కారం దిశగా చర్యలు






## కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్.


**శేరిలింగంపల్లి, జనవరి 31 (ప్రజాజ్యోతి):** శేరిలింగంపల్లి డివిజన్ అభివృద్ధిలో ఎలాంటి ఆటంకాలు లేకుండా ముందుకు పోతున్నామని శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ అన్నారు. నల్లగండ్ల చెరువు నుండి బీహెచ్ఈఎల్ చౌరస్తా ఇండియన్ గ్యాస్ గోడౌన్ నాలా వరకు ఎస్ ఎన్ డి పి అండర్ హెచ్-సిఐటిఐ లో భాగంగా రూ. 28 కోట్లు 45 లక్షల రూపాయల వ్యయంతో నూతనంగా చేపట్టబోయే ఓపెన్ డ్రైన్ ఆర్ సి సి బెడ్, సైడ్ వాల్స్ నిర్మాణం పనులకు పిఏసీ ఛైర్మెన్, శేరిలింగంపల్లి శాసనసభ్యులు అరేఖపూడి గాంధీ, సంబంధిత జిహెచ్ఎంసీ అధికారులతో కలిసి శిలాఫలాకాన్ని ఆవిష్కరించిన శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్.అనంతరం సాయిబాబా ఆలయంలో ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించి తీర్థ ప్రసాదములను స్వీకరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..నాలాల విస్తరణ పనులతో లోతట్టు, ముంపు ప్రాంతాలకు శాశ్వత ఉపశమనం అని పేర్కొన్నారు.ఆర్ సిసి బాక్స్ డ్రైన్ పనులను త్వరితగతిన పూర్తి చేసి రాబోయే వర్షాకాలం లోపు పరిసర ప్రాంతవాసులకు అందుబాటులోకి తీసుకువచ్చేలా కృషి చేస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు గంగాధర్ రెడ్డి,ఉప్పలపాటి శ్రీకాంత్, జిహెచ్ఎంసీ ఇంజనీరింగ్ అధికారులు డిఈ ఆనంద్, ఈఈ దుర్గా ప్రసాద్, ఎస్ ఎన్ డి పి డిఈ రాజు, ఎస్ ఎన్ డి పి ఈ ఈ సత్యనారాయణ, డివిజన్ అధ్యక్షులు రాజు యాదవ్, డివిజన్ అధ్యక్షులు దుర్గం వీరేశం గౌడ్,చందానగర్ డివిజన్ అధ్యక్షులు రఘునాథ్ రెడ్డి,మాదాపూర్ డివిజన్ అధ్యక్షులు ఎర్రగుడ్ల శ్రీనివాస్, మాజీ కౌన్సిలర్ రాజేశ్వరమ్మ, కాశిమ్ సార్, జయంత్ కుమార్ సార్,ప్రధాన కార్యదర్శి రవీందర్ గౌడ్, వార్డ్ మెంబర్ కవిత గోపాల కృష్ణ, వార్డ్ మెంబర్ శ్రీకళ వెంకటేశ్వర్లు,వార్డ్ మెంబర్ పర్వీన్ బేగం, సీనియర్ నాయకులు రాంచందర్,జనార్దన్ రెడ్డి, పద్మారావు,గోవింద్ చారీ, నర్సింహా రెడ్డి, గోపాల్ యాదవ్, నారాయణ, రాజ్ కుమార్,పవన్,సుధాకర్ చారీ, బస్వయ్య, మల్లేష్ యాదవ్, రమణ,నటరాజ్, అహ్మద్, రహీం, సయ్యద్ నయీమ్, వెంకటేష్, నరేందర్, కుటుంబరావు, రవి,వినయ్,యాదగిరి, ఫకృద్దీన్, కిరణ్,ముంతాజ్ బేగం,తదితర స్థానిక కాలనీ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

# ప్రజా అవసరాలకు అనుగుణంగా మెరుగైన సౌకర్యాలు కల్పిస్తున్నాం

## అభివృద్ధి పనులకు నిధుల కొరత లేదు పిఎసి చైర్మన్ గాంధీ

**శేరిలింగంపల్లి, జనవరి 31 (ప్రజాజ్యోతి):** రూ.28 కోట్లు 45 లక్షల రూపాయల అంచనా వ్యయంతో చేపడుతున్న ఆర్‌సీసీ బాక్స్ డ్రైన్ నిర్మాణం పనులకు శంఖుస్థాపన చేసిన పీఏసీ చైర్మన్, శేరిలింగంపల్లి శాసన సభ్యులు ఆరెకపూడి గాంధీ,గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి,శేరిలింగంపల్లి డివిజన్ కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ శేరిలింగంపల్లి నియోజకవర్గం గచ్చిబౌలి డివిజన్ పరిధిలోనీ నల్లగండ్ల చెరువు నుండి బీహెచ్ఈఎల్ చౌరస్తా గ్యాస్ గోడౌన్ నాల వరకు ఎస్.ఎన్.డి.పి ఆధ్వర్యంలో హైటెక్ సిటీ లో భాగంగా రూ. 28 కోట్లు 45 లక్షల రూపాయల వ్యయంతో నూతనంగా చేపట్టబోయే ఓపెన్ డ్రైన్ ఆర్‌సీసీ బెడ్, సైడ్ వాల్స్ నిర్మాణం పనులకు శుక్రవారం గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ వి.గంగాధర్ రెడ్డి,పీఏసీ చైర్మన్,శేరిలింగంపల్లి శాసన సభ్యులు ఆరెకపూడి గాంధీ శేరిలింగంపల్లి డివిజన్ కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ ముఖ్యఅతిథిలుగా పాల్గొని శంఖుస్థాపన చేశారు.ఈ సందర్భంగా కాలనీ వాసులు ఎంతో సంతోషం వ్యక్తం చేస్తూ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి ని,పీఏసీ చైర్మన్, శేరిలింగంపల్లి శాసన సభ్యులు ఆరెకపూడి గాంధీ ని,శేరిలింగంపల్లి డివిజన్ కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ ని ఘనంగా సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు.అనంతరం కార్పొరేటర్ వి.గంగాధర్ రెడ్డి





మాట్లాడుతూ... వరద నీటి సమస్యను శాశ్వతంగా పరిష్కరించేందుకు నాలాల విస్తరణ పనులు చేపట్టడం ద్వారా లోతట్టు ముంపు ప్రాంతాలకు స్థిరమైన ఉపశమనం కల్పించనున్నామని తెలిపారు.బాక్స్ డ్రైన్ నిర్మాణ పనులను వేగంగా పూర్తి చేసి,రాబోయే వర్షాకాలానికి ముందే స్థానిక ప్రజలకు అందుబాటులోకి తీసుకురావడానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు.శరవేగంగా విస్తరిస్తున్న గచ్చిబౌలి డివిజన్ ను అన్ని రంగాల్లో అభివృద్ధికి ప్రతీకగా నిలుపుతున్నామని అన్ని అన్నారు.పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా డివిజన్ పరిధిలో శరవేగంగా అభివృద్ధి పనులు చేస్తున్నామని తెలిపారు.సమస్యలను ఒక్కొకటిగా అధిగమిస్తూ శాశ్వత పరిష్కారం చూపుతున్నామని అన్నారు.అభివృద్ధి పనులకు నిధుల కొరత లేకుండా ఆదర్శవంతమైన గచ్చిబౌలి డివిజన్ ను తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నామని అన్నారు.ప్రతీ బస్తీ, కాలనీల్లో కోట్ల నిధులు వెచ్చించి మంచినీరు, రోడ్లు, కరెంటు వంటి సౌకర్యాలు కల్పిస్తున్నామని అన్నారు.భవిష్యత్తులో జనాభా పెరుగుదలను దృష్టిలో ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపర్చే దిశగా తమ చేస్తున్నామని అన్నారు. అదేవిధంగా మౌలిక వసతుల కల్పనకు పెద్ద పీట వేస్తామని, ప్రజలకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా సుఖవంతమైన ప్రయాణానికి బాటలు వేస్తామని కార్పొరేటర్ వి.గంగాధర్ రెడ్డి గారు చెప్పడం జరిగినది.అభివృద్ధి పనుల్లో ప్రజల భాగస్వామ్యం పెరగాలని కోరారు.ఈ కార్యక్రమంలో మియాపూర్ డివిజన్ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్, జిహెచ్ఎంసీ ఇంజనీరింగ్ అధికారులు డిఈ ఆనంద్, ఈఈ దుర్గా ప్రసాద్, ఎస్.ఎన్.డి.పి డిఈ రాజు, ఎస్.ఎన్.డి.పి ఈఈసత్యనారాయణ,గచ్చిబౌలి డివిజన్ ఉపాధ్యక్షులు తిరుపతి,చందానగర్ డివిజన్ అధ్యక్షులు రఘునాథ్ రెడ్డి,సీనియర్ నాయకులు శేఖర్, సుమన్,శంకర్, శ్రీను,డివిజన్ నాయకులు , మహిళ నాయకులు,మహిళ కార్యకర్తలు, అనుబంధ సంఘాల ప్రతినిధులు,కాలనీ అసోసియేషన్ ప్రతినిధులు, జిహెచ్ఎంసి అధికారులు, అభిమానిలు,కాలనీ వాసులు స్థానిక నేతలు కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# కార్యకర్తలకు అండగా బీఆర్ఎస్ పార్టీ.

## -రూ.2 లక్షల ఇన్సూరెన్స్ చెక్కును అందజేసిన మాజీ ఎమ్మెల్యే



**తాండూర్ జనవరి 31 ప్రజా జ్యోతి :-** ప్రతి కార్యకర్తకు కూడ బీఆర్ఎస్ పార్టీ అండగా ఉం టుం దని తాండూర్ మాజీ ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి అభయమిచ్చారు. ఈ సందర్భంగా పెద్దేముల్ మండలం అడ్కిచర్ల గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ కార్యకర్త చాకలి నర్సిములు అనారోగ్యంతో మృతి చెందాడు. ఇట్టి వ్యక్తి బీఆర్ఎస్ పార్టీ సభ్యత్వం కలిగి ఉండటంతో ప్రత్యేక చొరవ తీసుకున్న మాజీ ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి ఆ కుటుంబానికి అండగా నిలుస్తూ మృతుడు నర్సిములు కుటుంబ సభ్యులకు రూ 2 లక్షల ఇన్సూరెన్స్ మంజూరు చేయించడం చేయించడంతో కార్యకర్తలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ఇన్సూరెన్స్ ద్వారా వచ్చిన రెండు లక్షల చెక్కును మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి తాండూర్ పట్టణంలోని ఆయన నివాసంలో మృతుడి భార్య లక్ష్మికి అందజేశారు. ఈ కార్యక్రమంలో పెద్దేముల్ బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు కోహీర్ శ్రీనివాస్, మాజీ సర్పంచ్ జనార్ధన్ రెడ్డి తదితరలు ఉన్నారు.

# భార్యను హత్య చేసిన కేసులో భర్తకు జీవిత ఖైదు

## -వెయ్యి రూపాయల జరిమానా
## - పోలీసు అధికారులను అభినందించిన జిల్లా ఎస్పీ



**తాండూర్ జనవరి 31 ప్రజా జ్యోతి:-** భార్యను హత్య చేసిన కేసులో ప్రధాన నిందితుడు భర్తకు జీవిత ఖైదు విధించినట్లు జిల్లా ఎస్పీ కె నారాయణ రెడ్డి, ఐపీస్ కార్యాలయం ద్వారా వెల్లడైందని తాండూరు పట్టణ సీఐ సంతోష్ కుమార్ ఒక ప్రకటనలో వెల్లడించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2023 సంవత్సరంలో తాండూర్ పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన హత్యా నేరం కేసులో నిందితుడిగా ఉన్న మ్యాతరి శాంతు కుమార్ కేసును పరిశీలించిన జిల్లా ప్రిన్సిపల్, సెషన్స్ మేజస్టేట్ డాక్టర్ సున్నం శ్రీనివాస్ రెడ్డి నేరస్తుడికి జీవిత ఖైదు విధిస్తూ తీర్పు వెల్లడించారని చెప్పారు.జీవిత ఖైదుతో పాటు రూ 1000 రూపాయల జరిమాన కూడ చెల్లించవలసిందిగా ఆదేశాలు జారీ చేశారన్నారు. నేరస్థుడు ఒకవేళ రూ 1000 రూపాయల జరిమానా చెల్లించకపోతే మరో 6 నెలల సాధారణ జైలు శిక్ష ఉంటుందని తీర్పులో పేర్కొన్నట్లు చెప్పారు. కేసుకు సంబందించిన పూర్తి వివరాలు ఈ క్రింది విదంగా ఉన్నాయి. 2023 సంవత్సరంలో తాడూర్ పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలోని సీతారాంపేట్ లో నివాసం ఉండే బార్యభర్తలలో (బార్య అనసూయ మృతురాలు)ను ఆమే భర్త మ్యాతరి శాంతు కుమార్ మద్యం సేవించి ఇంటికి వచ్చిన నేరస్థుడు భార్య అనసూయను కొట్టి చంపినాడని మృతురాలి సోదరుడు మొంగరగని శ్రీనివాస్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు అప్పటి తాండూర్ పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్ కె.రాజేందర్ రెడ్డి కేసు నమోదు చేయగా , ప్రస్తుత తాండూర్ పట్టణ (ఎస్‌హెచ్ఓ) సర్కిల్ ఇన్స్పెక్టర్ సంతోష్ కుమార్ ఛార్జ్ షీట్ ను సమర్పించగా వాదోపవాదనలు విన్న జిల్లా సెషన్స్, మేజిస్ట్రేట్ డాక్టర్ సున్నం శ్రీనివాస్ రెడ్డి శుక్రవారం రోజు నిందితుడు మ్యాతరి శాంత్ కుమార్ కు జీవిత ఖైదుతో పాటు రూ 1000 రూపాయల జరిమాన విధించినట్లు చెప్పారు. ఇట్టి కేసులో నిందితునికి శిక్ష పడే విదంగా విధి నిర్వహణలో బాధ్యతతో కేసునుము ందుకు తీసుకువెళ్లిన పీపీ, పి .సుధాకర్ రెడ్డి, మొదటి ఐఓలు కె.రాజేందర్రెడ్డి,ప్రస్తుత సిఐ సంతోష్ కుమార్, తాండూర్ డిఎస్‌పి బాలకృష్ణ రెడ్డి, సీడీఓ సలీం పాషా, బ్రీఫింగ్ ఆఫీసర్లు బి.వీరన్న లను జిల్లా ఎస్పీ నారాయణరెడ్డిఅభినందించారని పేర్కొన్నారు.

# వేల గొంతుకలు లక్ష డప్పుల కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

## సిపిఐ, ప్రజానాట్యమండలి, దళిత సంఘాల నాయకుల విజ్ఞప్తి.

**కుత్బుల్లాపూర్ జనవరి 31(ప్రజా జ్యోతి ):** వర్గీకరణ అమలు కొరకు ఎల్బీ స్టేడియం వద్ద ఫిబ్రవరి 7న జరిగే వేల గొంతుకలు లక్ష డప్పుల మహా ప్రదర్శన కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని జగద్గిరిగుట్ట చివరి బస్ స్టాప్ వద్ద ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షుడు ప్రవీణ్ ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి ఉమా మహేష్, మహాజన వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ రాష్ట్ర కోకన్వీనర్ డప్పు రామస్వామి, ఏఐటీయుసి నియోజకవర్గ అధ్యక్షులు హరినాథ్ లు ముఖ్యఅతిథిగా పాల్గొని 30 సంవత్సరాల పోరాట ఫలితంగా వచ్చిన రిజర్వేషన్ అమలు కొరకు సుప్రీంకోర్టు ఇచ్చిన నిర్ణయాన్ని తెలంగాణ రాష్ట్రం వెంటనే అమలు పరచాలని కోరుతూ ఫిబ్రవరి 7న హైదరాబాద్ నగరంలో నిర్వహించే వేల గొంతుకలు లక్ష డప్పుల మహా ప్రదర్శన కార్యక్రమంలో కేవలం మాదిగలె కాకుండా అన్ని వర్గాల వారు హాజరై మద్దతు తెలిపాల్సిన అవసరం ఉన్నదని నాయకులు




అన్నారు. ఇది ఒక మాదిగలకు సంబంధించిన అన్ని కులాలు తమతమ జనాభా ప్రాతిపాదికన పొందాల్సిన హక్కుల విజయంగా కూడా పరిగణించాలని ఎస్సీలు, బీసీలు ఐక్యమై ఈ దేశాన్ని పరిపాలించే విధంగా తయారు కావాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో ఎం జె ఎఫ్ జిల్లా కార్యదర్శి ఎర్ర యాకయ్య, డి హెచ్ పి ఎస్ రాష్ట్ర నాయకులు రాములు, దుర్గయ్య,వెంకటేష్, ప్రజానాట్యమండలి అధ్యక్షులు బాబు,, యువజన సంఘం కార్యదర్శి వెంకటేష్, జర్నలిస్ట్ నాయకులు తొండ వెంకట్, గణేష్,స్వామి, లాలయ్య సార్, మల్లేష్ ప్రభాకర్, సోమన్న, జంబు, సామెల్, ముసలయ్య,రాములు, రవి తదితరులు పాల్గొన్నారు.

# రద్దీ గా వున్న బస్సులలో దొంగతనాలకు పాల్పడిన కిలాడీ అరెస్ట్

## -పరిగి డియస్పీ శ్రీనివాస్

**పరిగి, జనవరి 31 (ప్రజాజ్యోతి):**రద్దీ గా వున్న బస్సులే లక్ష్యంగా ప్రయాణికుతో కలసి బస్సు ఎక్కి ప్రయాణికుల పర్స్ లు, బంగారం గొలుసులు తోపాటు సెల్ ఫోన్ లను దొంగతనం చేయడం తమ అలవాటుగా చేసుకొని దొంగతనాలు పాల్పడిన కిలాడీ ని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. పరిగి డీఎస్పీ శ్రీనివాస్ శుక్రవారం పరిగి పోలిస్ స్టేషన్ లో పత్రిక సమావేశంలో మాట్లాడుతూ జిల్లాలో వికారాబాద్ పట్టణం బస్ స్టాండ్ తో పాటు పరిగి బస్ స్టాండ్ లో మొత్తం 5 కేసులలో ఆర్టిసి బస్సులలో ప్రయాణికుల నుండి బంగారం దొంగతనం జరిగాయని అందిన ఫిర్యాదుల మేరకు ఆయా పోలీస్ స్టేషన్స్ లలో కేసులు నమోదు చేయడం జరిగిందని, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు వెసులుబాటు కల్పించిన ఉచిత బస్సు ప్రయాణం సౌకర్యం ద్వారా ఆర్టిసి బస్సులలో మహిళల రద్దీని లక్ష్యంగా చేసుకొని నేరాలకు పాల్పడుతున్నట్లు నిర్ధారణకు రావడంతో ఇట్టి కేసును ప్రతిష్టాత్మకంగా తీసుకొని ఖచ్చితంగా ఛేదించాలనే లక్ష్యంతో జిల్లా ఎస్పీ కె.నారాయణ రెడ్డి పరిగి డిఎస్ పి శ్రీనివాస్ అలాగే సిసిఎస్ ఇన్స్పెక్టర్ లు బలవంతయ్య, అన్వర్ పాషా కు ఆదేశాలు జారీ చ్ఛేశారు. జిల్లా ఎస్పీ కె. నారాయణ రెడ్డి ఆదేశాల మేరకు సిసిఎస్ ఇన్స్పెక్టర్లు బలవంతయ్య, అన్వర్ పాషా, సిసిఎస్ టీం అధికారులు ఇట్టి కేసుల పైన దృష్టి సారించి ఇట్టి కేసులకు పాల్పడిన పసుపులేటి అమూల్య భువనగిరి లో అరెస్ట్ చేశారని పరిగి డీఎస్పీ శ్రీనివాస్





తెలిపారు. నేరస్థురాలు మొత్తం జిల్లాలో 5 దొంగతనాలకు పాల్పడి 11 తులాల, 8గ్రాముల బంగారం తోపాటు 1,60,000 రూపాయలు కాజేసిందని, ఇట్టి నేరాల గురించి నేరస్థురాలిని ఉమెన్ పోలీస్ అధికారుల సమక్షం లో విచారించగా నేరాలను ఒప్పుకోవడం జరిగిందని, తిరిగి ఆమెని విచారించగా తమ కులవృత్తిలో భాగంగా ఇట్టి నేరాలకు పాల్పడుతుంటాము అని, ఇట్టి దొంగతనాల గురించి తమ కులం వారిని దిశనిర్దేశికుడి (ఆర్గనైజర్) గా మహమ్మద్ ఇక్బాల్ అనే హైదరాబాద్ వాసి ఉంటాడని అలాగే తమ కులస్తుల నుండి నెల నెల మముళ్లు తీసుకుంటాడని ఒక వేళ మముళ్లు ఇవ్వనివారిని పోలీసులకు పట్టిస్తాడని, వారి కులస్తులను మాముళ్ల గురించి బెదిరించేవాడు అని, ఇతడు మాకు ఫోన్ ద్వారా ఇక్కడ దొంగతనాలు చేయాలో తెలియజేసేవాడని, వారి కులస్తులనే కాకుండా ఇతర గ్యాంగ్ లు అయిన రాజస్థాన్, జార?ండ్, యూపి, బిహార్, ఒరిస్సా, గ్యాంగ్ లతో కూడా తెలంగాణ, కర్ణాటక ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో దొంగతనాలు చేయించేవాడు నేరస్థురాలు తెలిపినట్టు డియస్పీ అన్నారు.

నేరస్థుల వివరాలు:

1) పసుపులేటి అమూల్య భర్త వంశీ, వయస్సు: 25 సం.ఎన్/ఒ సీత నగర్, భువనగిరి, యద్రాద్రి భువనగిరి జిల్లా, ఆర్/ఒ జిల్లాల గూడ, సరూర్ నగర్, రంగారెడ్డి జిల్లా

2) మహమ్మద్ ఇక్బాల్ ఆర్/ఒ జిర్ర, ఆసిఫ్ నగర్, హైదరాబాద్, (పరారీలో ఉన్నాడు.)

నేరస్థురాలి నుండి స్వాదీనం చేసుకున్నా వస్తువులు :

1) 11 తులాల, 8గ్రాముల బంగారం
2)80,000 రూపాయల నగదు.
3) ఒక ఇన్ఫినిక్స్ సెల్ ఫోన్ స్వాధీనం చేసుకోవడం జరిగింది.

కేసులో పని చేసిన సిసిఎస్ ఇన్స్పెక్టర్ లు బలవంతయ్య అన్వర్ పాషా కు అలాగే సిసిఎస్ పోలీస్ సిబ్బంది అయిన జయవర్ధన, శివ కుమార్, చెన్నయ్య, రామకృష్ణ, గోవింద్, రాఘవేందర్ రెడ్డి, కృష్ణ రెడ్డి తోపాటు డబ్ల్యుపిసి గాయత్రి ను జిల్లా ఎస్పీ కే నారాయణ రెడ్డి, పరిగి డియస్పీ శ్రీనివాస్ అభినందించారు.

# అభివృద్ధికి నోచుకోని చొప్పదండి మున్సిపాలిటీ

## పేరే మారింది తప్ప అభివృద్ధి శూన్యం

## బిజెపి చొప్పదండి పట్టణ అధ్యక్షులు చిల్ల శ్రావణ్



**చొప్పదండి ,జనవరి 31 (ప్రజా జ్యోతి):** మేజర్ గ్రామపంచాయతీ నుండి చొప్పదండి మున్సిపాలిటీగా పేరే మారింది తప్పితే ఏమాత్రం అభివృద్ధికి నోచుకోలేదని బిజెపి చొప్పదండి పట్టణ అధ్యక్షులు చిల్ల శ్రావణ్ అన్నారు. శుక్రవారం "ప్రజాజ్యోతి" తో మాట్లాడుతూ చొప్పదండి మేజర్ గ్రామపంచాయతీ నుండి మున్సిపాలిటీగా మారి 7 సంవత్సరాలు పూర్తయిన అభివృద్ధి మాత్రం ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అన్న చందాన ఉందని ఆయన ఎద్దేవా చేసారు. గత బి ఆర్ఎస్ ప్రభుత్వం 5 సంవత్సరాలు అధికారంలో ఉండి ఈ చొప్పదండి నియోజకవర్గ ఎమ్మెల్యే బి ఆర్ఎస్ , మున్సిపల్ చైర్మన్ బి ఆర్ఎస్ అయి ఉండి చేసిన అభివృద్ధి ఏదైనా ఉందంటే ప్రజలపై పన్నుల భారం మోపడమే తప్ప మరేమీ లేదన్నారు. సెంట్రల్ లైటింగ్ తో మున్సిపాలిటీని సుందరంగా తీర్చిదిద్దుతామని మధ్యలోనే పనులు నిలిపివేయడంతో నిత్యం ప్రజలు దుమ్ము, ధూళి బారినపడి అనారోగ్యాలకు గురవుతున్నారని తెలిపారు. రోడ్ మొత్తం గుంతలుగా మారి ప్రజలు రోడ్డు ప్రమాదాలకు గురవుతున్నారని అన్నారు. పట్టణం లో పారిశుద్ధ్యం కుంటుపడినా మున్సిపల్ అధికారులు పట్టించుకోవడం లేదన్నారు. ఈ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సంవత్సర కాలం పూర్తయినా చొప్పదండి ఎమ్మెల్యే మున్సిపాలిటీని అభివృద్ధి చెయ్యడంలో విఫలమయ్యారని విమర్శించారు. తక్షణమే సెంట్రల్ లైటింగ్ పనులను పూర్తి చేసి పట్టణమంతా ఎక్కడ మట్టి రోడ్లు లేకుండా సీసీ రోడ్లు వేయించి మున్సిపాలిటీని అభివృద్ధి చేయాలని డిమాండ్ చేశారు.

# రామగుండం అభివృద్ధికి నిధులు మంజూరు చేయండి



ముఖ్యమంత్రి కి రామగుండం ఎమ్మెల్యే వినతి

**గోదావరిఖని , జనవరి 31(ప్రజాజ్యోతి) :** రామగుండం నియోజకవర్గ అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలని రామగుండం ఎమ్మెల్యే ఎం ఎస్ రాజ్ ఠాకూర్ విజ్ఞప్తి చేశారు. శుక్రవారం హైదరాబాద్ లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నివాసంలో ఆయనను కలిసి రామగుండంలో జరుగుతున్న అభివృద్ధి పనులను వివరించారు. పెండింగ్ లో ఉన్న అభివృద్ధి పనులు, పలు అంశాలపై చర్చించారు. రామగుండంలో 800 విద్యుత్ పవర్ ప్లాంట్ ను అతి త్వరలో పనులను ప్రారంభించాలని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలు రామగుండం లో అమలు చేస్తున్న విధానాన్ని వివరించారు. రామగుండం అభివృద్ధి కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సానుకూలంగా స్పందించారని, రామగుండం అభివృద్ధి కోసం అండగా ఉంటామని హామీ ఇచ్చారని తెలిపారు. రామగుండం అభివృద్ధి కోసం భరోసా ఇచ్చిన ముఖ్యమంత్రి కి రాజ్ ఠాకూర్ ధన్యవాదాలు తెలిపారు. అనంతరం శాలువా కప్పి సత్కరించారు.

# సింగరేణి జిఎంలతో సమీక్ష సమావేశం



**గోదావరిఖని , జనవరి 31(ప్రజాజ్యోతి) :** సింగరేణి సిఅండ్ఎండి ఎన్.బల రాం సలహాదారు (ఫారెస్ట్రీ) పర్గైన్ శుక్రవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి అన్ని ఏరియాల జియంలు, జియం సిపిపి, జియం ఎస్టేట్, జియం ఎన్విరాన్మెంట్, జియం పారెస్ట్, అన్ని ఏరియాల ఎస్టేట్, ఎన్విరాన్మెంట్, ఫారెస్ట్ అధికారులు హాజరయ్యారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలతో అనుసంధానించబడిన అటవీ భూమి మళ్లింపులు, అటవీ పర్యావరణ క్లియరెన్స్ మొదలైన వాటికి సంబంధించిన వివిధ పనులను ఈ విడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షా సమావేశం నిర్వహించారు. ఆర్జీ.1 యస్ఓటు జియం గోపాల్ సింగ్, ఎన్విరాన్ మెంట్ డిజియం ఆం జనేయ ప్రసాద్, డిజియం ఎస్టేట్ కుమార స్వామి, డిజియం పారెస్ట్ కర్ణ, సీ నియర్ సెక్యురిటి ఆఫీసర్ వీరా రెడ్డి విడియో కాన్ఫరెన్స్ ద్వారా పాల్గొన్నారు.

# సుల్తానాబాద్ నూతన మున్సిపల్ కమీషనర్ గా మహమ్మద్ నియాజ్



**సుల్తానాబాద్ జనవరి 31(ప్రజా జ్యోతి)** సుల్తానాబాద్, నూతన మున్సిపల్ కమిషనర్ గా మహమ్మద్ నియాజ్ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. సుల్తానాబాద్ మున్సిపల్ లో గత కొన్ని రోజులుగా కమిషనర్ స్థానం ఖాళీగా ఉండడంతో పెద్దపల్లి కమిషనర్ ఆకుల వెంకటేష్ కు అదనపు బాధ్యతలు అప్పగించారు. కరీంనగర్ కార్పొరేషన్ లో సూపరిండెంట్ గా విధులు నిర్వహిస్తున్న మహమ్మద్ నియాజ్ కు సుల్తానాబాద్ మున్సిపల్ కమిషనర్ గా నియమించడంతో మున్సిపల్ కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా కమిషనర్ కు మేనేజర్ అలీముద్దీన్ తోపాటు కార్యాలయ సిబ్బంది పుష్ప గుచ్చం అందించి శుభాకాంక్షలు తెలిపారు.

# చివరి మడి వరకు నీరందిస్తాం:ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

**కొడిమ్యాల,జనవరి30,(ప్రజాజ్యోతి):** చొప్పదండి నియోజకవర్గంలో చివరి మడి వరకు సాగునీరు అందిస్తామని చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం తెలిపారు. శుక్రవారం కొడిమ్యాల మైసమ్మ చెరువు నుండి పోతారం రిజర్వాయర్ కు పంపులు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏ ఒక్క ఎకరం కూడా నీళ్లు లేకుండా ఎండిపోవడం చొప్పదండి నియోజకవర్గంలో జరుగదని నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డితో ప్రత్యేక సమీక్ష నిర్వహించి రైతులు నీళ్ల కోసం ఎదురుచూడకముందే నీళ్లు అందిస్తున్నామని తెలిపారు. గతంలో రైతులు రోడ్లు ఎక్కి ధర్నాలు చేస్తే తప్ప సాగు నీరు రాలేదని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు చిలువేరి నారాయణ గౌడ్, ఏయంసి ఉపాధ్యక్షుడు గడ్డం జీవన్ రెడ్డి, నాయకులు గుడి మల్లికార్జున్ రెడ్డి, పిడుగు ప్రభాకర్ రెడ్డి,



ముత్యం శంకర్, చంద్రమోహన్ రెడ్డి, గాజుల అజయ్, గోల్కొండ



రాజు, అంతడుపుల జలంధర్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా అమ్మవార్ల విగ్రహ ప్రతిష్టాపన

**కరీంనగర్ రూరల్,జనవరి 31,(ప్రజాజ్యోతి):** కరీంనగర్ రూరల్ మండలం దూరషెడ్ లో శుక్రవారం బంగారు పోచమ్మ తల్లి దేవాలయ ప్రాంగణంలో బంగారు పోచమ్మ, భూలక్ష్మి, శ్రీ లక్ష్మి సహిత, గ్రామశిల విగ్రహాలను ఘనంగా ప్రతిష్టాపన చేశారు, విగ్రహ ప్రతిష్టాపన ఆచార్యులు శ్రీ రాంభట్ల కార్తిక శర్మ , పురోహితులు శ్రీచిగురాల మధుసూదనచార్యులు శ్రీదేవరాజ్ ప్రశాంత్ శర్మ బృందం ఆధ్వర్యంలో వేదమంత్రోచ్ఛారణల నడుమ వేడుకలు ప్రారంభమయ్యాయి. ఈ వేడుకలకు భక్తుల అధిక సంఖ్యలో పాల్గొన్నారు వచ్చేనెల 5వ తేదీ నుండి పదవ తేదీ వరకు ఈ ఉత్సవాలు కొనసాగున్నాయని ఉత్సవ నిర్వహణ కమిటీ తెలిపారు, ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు కోరుకంటి వేణుమాధవ్ రావు సుంకిశాల సంపత్ రావు, గాజుల అంజయ్య, నందాల తిరుపతి, వేముల



రామచంద్రం, బుర్ర హరీష్ శ్రీరామోజు తిరుపతి, ప్రవీణ్, కమిటీ సభ్యులు గ్రామస్తులు పాల్గొన్నారు.

# ప్రజా యుద్ధ నౌక గద్దర్ విగ్రహన్ని ఏర్పాటు చెయాలి



**మెట్ పల్లి ప్రతి నిధి, జనవరి 31, ప్రజా జ్యోతి:** సామాజిక పోరాట యోధుడు, ప్రజా యుద్ధ నౌక, విప్లవ యోధుడు గద్దర్ విగ్రహన్ని మెట్ పల్లి పట్టణం లో ఏర్పాటు చేయాలని ఆర్.డి.ఓ కార్యాలయం లో డి.ఈ.ఓ మేడం కి వినతి పత్రం అందజేసిన ఎన్.ఎస్.యు.ఐ నాయకులు. ఈ కార్యక్రమం లో కోరుట్ల నియోజకవర్గ ఎన్.ఎస్.యు.ఐ వర్కింగ్ ప్రెసిడెంట్ గద్దల భరత్ రాజ్, మెట్ పల్లి పట్టణ ఎన్.ఎస్.యు.ఐ ఉప అధ్యక్షుడు సమీర్, సర్కార్, శ్రీలోక్, జగదీశ్ తదితరులు పాల్గొన్నారు.

# వైశ్య సంఘము ఆధ్వర్యంలో మహిళలచే కుంకుమ పూజలు



**జగిత్యాల టౌన్, జనవరి 31, (ప్రజా జ్యోతి) :** పట్టణంలోని ఆర్యవైశ్య కుల ఆరాధ్య దెవత అయినటువంటి వాసవి కన్యకపరమేశ్వరి ఆలయంలో వాసవిమాత ఆత్మర్పణ దినోసత్సవ సందర్భంగా అమ్మవారికి 500 మంది మహిళల చే ఘనముగా కుంకుమార్చనలు చేశారు ఈ సందర్భంగా ఆలయంలో అమ్మవారికి కుంకుమ పూజల తో పాటు ఒడి బియ్యాన్ని కూడా సమర్పించారు తదుపరి విచ్చేసినటువంటి భక్తులకు అన్న ప్రసాద వితరణ చేశారు ఈ కార్యక్రమంనకు విచ్చేసినటువంటి మాతలకు సంఘ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో భక్తులతో పాటు పట్టణ ప్రజలు అర్చకులు కమిటీ సభ్యులు పాల్గొన్నారు

# రామగుండం కార్పొరేషన్ డిప్యూటీ కమిషనర్ గా వెంకట స్వామి



**గోదావరిఖని , జనవరి 31(ప్రజాజ్యోతి):** రామగుండం నగర పాలక సంస్థ డిప్యూటీ కమీషనర్ గా నాయిని వెంకట స్వామి నియమితులయ్యారు. ఈ మేరకు శుక్రవారం ఆయన కార్పొరేషన్ కార్యాలయంలో భాద్యతలు స్వీకరించారు. కాగా డోర్నకల్ మునిసిపల్ కమీషనర్ గా పని చేస్తున్న వెంకటస్వామిని రామగుండం నగర పాలక సంస్థ డిప్యూటీ కమీషనర్ గా బదిలీ చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.

# వాణినగర్ ఆర్యవైశ్య సంఘము వారి ఆధ్వర్యంలో అమ్మవారికి పట్టు వస్త్రాలు, ఒడిబియ్యం సమర్పణ



**జగిత్యాల రూరల్, జనవరి 31, (ప్రజా జ్యోతి) :** జగిత్యాల పట్టణంలో గల వాసవిమాతకు వాణి నగర్ ఆర్యవైశ్య సంఘం సభ్యులచే అమ్మవారికి పట్టు వస్త్రాలు , ఒడిబియ్యం ను సంఘ సభ్యులు 200 మంది ధర్మశాల నుండి ర్యాలీగా అమ్మవారి అలయంనకు వెళ్లి పట్టు వస్త్రాలు , ఒడిబియ్యం ను సమర్పించి అమ్మవారి ఆశీస్సులను అందుకున్నారు ఈ కార్యక్రమంలో పట్టణ ఆర్యవైశ్య సంఘ సభ్యులతో పాటు వాణి నగర్ ఆర్యవైశ్య సంఘ సభ్యులు పాల్గొని విజయవంతం చేశారు

# ప్రతి ఒక్కరు ట్రాఫిక్ తప్పనిసరిగా నిబంధనలు పాటించాలి




ఆర్టీసీ డ్రైవర్లకు సన్మానం

**గోదావరిఖని , జనవరి 31(ప్రజాజ్యోతి) :** ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని ట్రాఫిక్ సిఐ బి.రాజేశ్వరరావు విజ్ఞప్తి చేశారు. శుక్రవారం గోదావరిఖని ఆర్టీసీ డిపోలో 36వ జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాల నిర్వహించారు. మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ కే.సంతోష్ రెడ్డి, ట్రాఫిక్ సిఐ బి.రాజేశ్వరరావు హాజరై రోడ్డు భద్రతపై అవగాహన కల్పించారు. ట్రాఫిక్, రోడ్డు భద్రత నియమ, నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని సూచించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ టూ వీలర్ నడిపేటప్పుడు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని, ఆర్టీసీ డ్రైవర్లు బస్సు నడిపే సమయంలో ట్రాఫిక్ సిగ్నల్స్ పాటించాలని, మద్యం తాగి వాహనం నడపవద్దని కోరారు. అనంతరం గోదావరిఖని డిపోలో 29 సంవత్సరాలుగా ఎలాంటి యాక్సిడెంట్ చేయకుండా వాహనాలు నడిపిన ఉత్తమ డ్రైవర్లు కే.భూమయ్య, ఎస్. తిరుపతి, వి.జగన్ కు పూలమాల వేసి అభినందించారు. శాలువా కప్పి సత్కరించారు. డిపో మేనేజర్ ఎం.నాగభూషణం ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ ఇంజనీర్ ఎం.సంధ్యారాణి, ట్రాఫిక్ ఇంచార్జ్ లింగయ్య, అమృత, ఎంప్లాయ్ వెల్ఫేర్ బోర్డు మెంబర్ జె.రాజిరెడ్డి పాల్గొన్నారు.

# ట్యాంకర్ల ద్వారా నీటిని అందించాలి




**మెట్ పల్లి ప్రతినిధి, జనవరి 31, ప్రజాజ్యోతి:** పట్టణంలోని మిషన్ భగీరథ పైప్ లైను మరమ్మత్తుల దృశ్య ఈనెల 30వ తేదీ నుండి వచ్చేనెల నాలుగో తేదీ వరకు భగీరథ వాటర్ సప్లై నిలిపియడం జరుగును కావున మిషన్ భగీరథ నీటిపై ఆధారపడి ఉన్న కుటుంబాలకు తీవ్ర ఇబ్బంది నెలకొంది ఇటువంటి ఇబ్బందిని దృష్టిలో పెట్టుకొని అవసరమైన చోట మున్సిపల్ ట్యాంకర్ల ద్వారా నీటిని అందించి ప్రజల ఇబ్బందిలను తొలగించాలని శుక్రవారం పట్టణ మున్సిపల్ కమిషనర్ టి. మోహన్ కి బి.ఆర్.ఎస్.వై నియోజవర్గ నాయకులు ఓజ్జల శ్రీనివాస్ 23 వా వార్డు ప్రజలతో కలిసి వినతి పత్రం అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కోట దేవయ్య, బెజ్జారపు వినోద్, అనిల్, గంగారాజం తదితరులు పాల్గొన్నారు.

# పదవి విరమణ పొందిన ఏఎస్సైలకు సన్మానం



**కరీంనగర్ క్రైం, జనవరి 31,ప్రజాజ్యోతి, :** కరీంనగర్ కమీషనరేట్ వన్ టౌన్ పోలీస్ స్టేషన్ లో పనిచేస్తూన్న ఏఎస్సై ఎం.డి. చాంద్ పాషా, మహమ్మద్ గౌస్ ఖాన్ సుదీర్ఘ కాలం పాటు పోలీస్ శాఖకు విశేష సేవలు అందించి శుక్రవారం పదవి విరమణ పొందిన సందర్భంగా కరీంనగర్ అడిషనల్ డీసీపీ ఏ.లక్ష్మీనారాయణ ఘనంగా సన్మానించి వీడ్కోలు పలికారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సుదీర్ఘ కాలం పాటు పోలీస్ శాఖకు విశేష సేవలు అందించడం అభినందనీయమని అన్నారు, పదవీ విరమణ పొందిన పోలీస్ సిబ్బందికి వారి కుటుంబానికి పోలీస్ శాఖ అండగా ఉంటుందన్నారు, ఈ కార్యక్రమంలో రిజర్వు ఇన్స్పెక్టర్ శ్రీధర్ రెడ్డి (సంక్షేమం) కరీంనగర్ పోలీస్ అసోసియేషన్ అధ్యక్షులు ఎస్సై మామిడి సురేందర్, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఖని లో ఘనంగా వాసవి మాత ఆత్మార్పణ దినోత్సవం



**గోదావరిఖని , జనవరి 31(ప్రజాజ్యోతి) :** రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో ఆర్యవైశ్య కులదైవం వాసవి మాత ఆత్మార్పణ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గోదావరిఖని గౌతమి నగర్ కన్యకా పరమేశ్వరి దేవాలయంలో ఆలయ అర్చకులు నాగేంద్ర శర్మ ఆధ్వర్యంలో అమ్మవారికి అభిషేకాలు, నూట ఎనిమిది గోత్రాలతో దీపాలంకరణ, వెండి చీరతో అలంకరణ, ఒడి బియ్యం సమర్పించారు. అమ్మవారి పారాయణం భజన తదితర కార్యక్రమాలు నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో హాజరై అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మోతేపాటి సత్యనారాయణ దంపతులు ప్రసాద వితరణ చేశారు. జైన కృష్ణమూర్తి దంపతులు అమ్మవారికి చీరె, సారే సమర్పించారు.

## దేశ ప్రజల ఆశలు, ఆకాంక్షలు నెరవేర్చేలా బడ్జెట్ ఉంటుంది

న్యూఢిల్లీ

పార్లమెంట్ సెషన్ ప్రారంభం కావడానికి ముందు దేశంలో 'అగ్గి రగిల్చేందుకు' బహుశా 2014 తరువాత మొదటి సారిగా విదేశాల నుంచి ఎటువంటి ప్రయత్నమూ జరగలేదని ప్రధాని నరేంద్ర మోడీ శుక్రవారంచెప్పారు. పార్లమెంట్ బడ్జెట్ సెషన్‌కు ముందు విలేకరులతో మాట్లాడిన ప్రధాని మోడీ ప్రతిపక్షాల తీరుపై కూడా వ్యంగ్యోక్తులు విసిరారు. 2014 దరిమిలా ప్రతి సెషన్‌కు ముందు ఏదో ఒక అలజడి రేకెత్తించేందుకు విదేశాల్లో కొందరు సిద్ధంగా ఉండేవారని, అటువంటి యత్నాలను ఎగసనదోసేవారికి ఇక్కడా కొరత ఉండేది కాదని ఆయన ఆరోపించారు. (బహుశా 2014 తరువాత మొదటిసారిగా పార్లమెంట్ బడ్జెట్ సెషన్‌కు ఒకటి రెండు రోజుల ముందు విదేశాల నుంచి అగ్గి రగిల్చేందుకు ఎటువంటి యత్నమూ జరగలేదు' అని అన్నారు. 'విదేశాల్లో ఎక్కడ నుంచీ అగ్గి రగిల్చే యత్న ఏదీ జరగకనపోవడం గల పది సంవత్సరాల్లో మొదటిసారిగా చూస్తున్నాను' అని ప్రధాని చెప్పారు.తన ప్రభుత్వం మూడవ విడత శనివారం తన పూర్తి స్థాయి బడ్జెట్‌ను ప్రవేశపెట్టనుండడంతో, నిరుపేద, మధ్య తరగతి వర్గాలవారిని లక్ష్మీదేవి కనికరించాలని తాను ప్రార్థించినట్లు తెలియజేశారు. పార్లమెంట్ సమావేశాలు సజావుగా సాగేందుకు ప్రతిపక్షాలు సహకరిస్తాయని భావిస్తున్నట్లు చెప్పారు. మూడోసారి ఎన్డీయేకు ప్రజలు పట్టం కట్టారని.. పార్లమెంట్‌లో సంపూర్ణ బడ్జెట్ ప్రవేశపెడుతున్నట్లు చెప్పారు. ఈ బడ్జెట్ ప్రజల్లో కొత్త విశ్వాసం నింపుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. పేదలు, సామాన్యులపై మహాలక్ష్మి కృప ఎప్పటికీ ఉండాలని ఆకాంక్షించారు. భారత శక్తి సామర్థ్యాలు మనకు విశేష గుర్తింపునిస్తాయన్నారు. ఈ బడ్జెట్ ప్రజల్లో కొత్త విశ్వాసం నింపుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. దేశ ప్రజల ఆశలు, ఆకాంక్షలు నెరవేర్చేలా బడ్జెట్ ఉంటుందన్నారు. 2047 నాటికి 'వికసిత్ భారత్' లక్ష్యాన్ని సాధించడంలో కొత్త విశ్వాసాన్ని, శక్తిని ఈ బడ్జెట్ సెషన్ ఇస్తుందనే దృఢనమ్మకాన్ని మోడీ వ్యక్తం చేశారు. సర్వతోముఖ అభివృద్ధి కోసం తన ప్రభుత్వం మూడవ విడత మిషన్ తరహాలో వ్యవహరిస్తోందని ఆయన చెప్పారు. సృజనాత్మకత, సమ్మిళితం, పెట్టుబడి ప్రభుత్వ ఆర్థిక అజెండాను తీర్చిదిద్దాయని ఆయన తెలిపారు. ఈ సెషన్‌లో పలు చరిత్రాత్మక బిల్లులు చేపట్టనున్నట్లు, దేశ పటిష్ఠతకు సమగ్ర చర్చ అనంతరం అవి చట్టాలు కానున్నట్లు మోడీ చెప్పారు. 'ముఖ్యంగా, మహిళలు సమాన హక్కులు పొందేందుకు, వర్గ లేదా మతవిశ్వాస ఆధారిత వివక్ష తొలగించేందుకు వీలుగా వారి సాధికారతకు ఈ సెషన్‌లో ముఖ్యమైన నిర్ణయాలు తీసుకోనున్నారు' అని ఆయన సూచించారు.ప్రతి ఎంపి, ముఖ్యంగా యువ ఎంపిలు ఈ సెషన్‌లో 'వికసిత్ భారత్' అజెండాకు దోహదం చేస్తారనే దృఢనమ్మకాన్ని కూడా మోడీ వ్యక్తం చేశారు. 'సంస్కరణ, వ్యవహరణ, పరివర్తన' మంత్రం గురించి మోడీ వక్కాణిస్తూ, శీఘ్రతర అభివృద్ధిని సాధించవలసి ఉంటుందని, సంస్కరణపైననే గరిష్ఠ స్థాయిలో ప్రాధాన్యం ఉందని చెప్పారు. రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు కలసి వ్యవహరించవలసి ఉంటుందని, ప్రజల భాగస్వామ్యం ద్వారా పరివర్తనను చూడవచ్చునని ఆయన సూచించారు. 'మనది పిన్న వయస్క దేశంఁ ఇప్పుడు 2025 వయోవర్గంలో ఉన్న యువజనులు 45, 50 ఏళ్ల వారు అయినప్పుడు వారి అభివృద్ధి భారతదేశ అతిపెద్ద లబ్ధిదారులు అవుతారు. వారి వయో దశలో వారు విధాన నిర్ణయ వ్యవస్థలో కూర్చుంటారుఁ వారు గర్వంగా అభివృద్ధి చెందిన భారత్‌తో పాటు ముందుకు సాగుతారు' అని మోడీ పేర్కొన్నారు.ఈ బడ్జెట్ సెషన్‌లో ఎంపిలు అందరూ అభివృద్ధి భారతం సంకల్పాన్ని పటిష్ఠం చేసేందుకు కృషి చేస్తారని మోడీ అన్నారు. 'ముఖ్యంగా మన యువ ఎంపిలకు ఇది సువర్ణావకాశం, ఎందుకంటే ఇప్పుడు సభలొ మరింత చైతన్యం, భాగస్వామ్యంతో అభివృద్ధి భారత ఫలాలను వారు తమ కళ్ల ముందు చూడగలరు. అందువల్ల ఇది యువ ఎంపిలకు అమూల్య అవకాశం' అని ప్రధాని అన్నారు. 'మనం ఈ బడ్జెట్ సెషన్‌లో దేశం ఆశలు, ఆకాంక్షల సాఫల్యానికి కృషి చేయగలమని ఆశిస్తున్నాను' అని మోడీ చెప్పారు. కాగా, శుక్రవారం బడ్జెట్ సెషన్ ప్రారంభానికి ముందు లోక్‌సభలో సమీకృతమైన పార్లమెంట్ ఉభయ సభలను ఉద్దేశించి రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రసంగించారు. కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ వరుసగా ఎనిమిదవ సారి శనివారం కేంద్ర బడ్జెట్‌ను ప్రవేశపెట్టనున్నారు. ఈ బడ్జెట్ వికసిత్ భారత్‌కు ఊతం ఇస్తుందని పేర్కొన్నారు. వికసిత్ భారత్ 2047 లక్ష్యంతో పనిచేయాలని ప్రధాని మోదీ పేర్కొన్నారు. ఇన్నోవేషన్, ఇన్‌క్లూజన్, ఇన్వెస్ట్‌మెంట్ లక్ష్యంతో దూసుకెళ్తున్నట్లు చెప్పారు. కొత్త విధానాలపైనే ఆర్థిక ప్రగతి ఆధారపడి ఉంటుందని మోదీ వివరించారు. ఈ సమావేశాల్లో కీలక బిల్లులు ప్రవేశపెట్టనున్నట్లు చెప్పారు. అన్ని అంశాలపై సమగ్ర చర్చ జరిగేలా సభ్యులు సహకరించాలని, బిల్లులకు విపక్షాలు మద్దతు తెలపాలని విజ్ఞప్తి చేశారు. కాగా, జనవరి 31 నుంచి ఏప్రిల్ 4 వరకు రెండు విడతల్లో బడ్జెట్ సమావేశాలు జరుగుతాయి. మొదటి విడత సమావేశాలు ఫిబ్రవరి 13న ముగుస్తాయి. ఈ సమావేశాల్లో 16 బిల్లులను ప్రవేశపెట్టాలని ప్రభుత్వం భావిస్తున్నది. వక్ఫ్(సవరణ) బిల్లు, బ్యాంకింగ్ చట్టాల(సవరణ) బిల్లు, రైల్వే(సవరణ) బిల్లు, విపత్తు నిర్వహణ(సవరణ) బిల్లుతో పాటు వలస, విదేశీయుల బిల్లులను ప్రభుత్వం ప్రవేశపెట్టనున్నది. ఈ నేపథ్యంలో గురువారం రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అధ్యక్షతన అఖిలపక్ష సమావేశం జరిగింది. పార్లమెంటరీ కమిటీల్లో మెజార్టీని ఉపయోగించి అజెండాను కేంద్రం బలవంతంగా రుద్దుతున్నదని విపక్షాలు ఆరోపించాయి.

# ఈశాన్య రాష్ట్రాల అభివృద్ధికి కృషి

ఢిల్లీ

ప్రపంచంలోనే భారత్‌ను మూడో ఆర్థిక శక్తిగా నిలపనున్నట్లు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము తెలిపారు. దేశాభివృద్ధి ఫలాలు అందరికీ అందించడమే లక్ష్యమని అన్నారు. వన్ నేషన్.. వన్ ఎలక్షన్‌కు తమ ప్రభుత్వం కట్టుబడి ఉన్నట్లు రాష్ట్రపతి పేర్కొన్నారు. జనవరి 31న పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు ప్రారంభం అయ్యాయి. ఈ సందర్భంగా ఉభయసభలను ఉద్దేశిస్తూ పార్లమెంట్‌లో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రసంగించారు. ఈ నేపథ్యంలో మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్‌కు పార్లమెంట్ ఉభయ సభలు నివాళులు అర్పించాయి. ప్రధానిగా ఆయన చేసిన సేవలను పార్లమెంట్ సాక్షిగా కొనియాడారు. మరోవైపు మహా కుంభమేళా తొక్కిసలాట ఘటనలో మృతులకు సైతం ఉభయ సభల సభ్యులు నివాళులు అర్పించారు.



ఈ సందర్భంగా రాష్ట్రపతి ప్రసంగిస్తూ.. "బడ్జెట్-2025లో రైతులు, మహిళలు, పేదలు, యువతకు ప్రాధాన్యం ఇస్తున్నాం. మా ప్రభుత్వం మూడో టెర్మ్‌లో మూడు రెట్ల వేగంతో అభివృద్ధి దూసుకెళ్తోంది. దేశాభివృద్ధి ఫలాలు అందరికీ అందాలన్నదే మా లక్ష్యం. అందుకే వేగంగా నిర్ణయాలు తీసుకుని అమలు చేస్తున్నాం. 3 కోట్ల మంది పేద కుటుంబాలకు ఇళ్లు నిర్మిస్తున్నాం. పేద, మధ్యతరగతి ప్రజలకు హోమ్ లోన్ సబ్సిడీ ఇస్తున్నాం. 25 కోట్ల మందిని పేదరికం నుంచి బయటకు తెచ్చాం. రూ.70 వేల కోట్లతో గ్రామీణ రహదారులు అభివృద్ధి చేస్తున్నాం. ఉద్యోగుల కోసం 8వ వేతన సంఘాన్ని నియమించాం. వన్ నేషన్ - వన్ ఎలక్షన్ దిశగా అడుగులు వేస్తున్నాం. ట్యాక్స్ విధానాలను సరళీకరించాం. భారత్ త్వరలోనే మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా మారుతుంది. చట్ట సభల్లో మహిళలకు రిజర్వేషన్లతో గొప్ప ముందడుగు వేస్తున్నాం. 70 ఏళ్లు దాటిన 6 కోట్ల మందికి ఆరోగ్య బీమా కల్పిస్తున్నాం. యువతకు ఉద్యోగాల కల్పనపై ప్రత్యేక దృష్టి పెట్టాం. భారతీయులు అంతరిక్షంలో అడుగుపెట్టే రోజు దగ్గర్లోనే ఉంది. భారత మహిళలు ఒలింపిక్స్‌లో పతకాలు సాధిస్తున్నారు. విద్యా రంగంపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టింది. భారత్‌ను గ్లోబల్ ఇన్నోవేషన్ పవర్ హౌస్‌గా మారుస్తాం. ఇండియా ఏఐ మిషన్‌ను ప్రారంభించాం. నేషనల్ రీసెర్చ్ ఫౌండేషన్ ప్రారంభించాం. స్పోర్ట్స్ నుంచి స్పేస్ వరకూ భారత్ దూసుకుపోతోంది. ఎంఎస్ఎమ్ఈల కోసం క్రెడిట్ గ్యారెంటీ స్కీమ్ తీసుకొచ్చాం. ఇ-గవర్నెన్స్‌కు ప్రాధాన్యం ఇస్తున్నాం. ప్రపంచస్థాయి మౌలిక వసతులు కల్పిస్తున్నాం. పౌర విమానయాన రంగం అభివృద్ధి చెందుతోంది.

పోలవరం ప్రాజెక్టు పూర్తి చేయడానికి కృషి చేస్తున్నాం. పోలవరం నిర్మాణానికి రూ.12 వేల కోట్లు ఖర్చు చేస్తున్నాం. సైబర్ సెక్యూరిటీలో సమర్థత పెంచుతున్నాం. దేశ ఆర్థిక, సామాజిక, జాతీయ భద్రతకు పని చేస్తున్నాం. డిజిటల్ మోసాలు, సైబర్ క్రైమ్, డీప్ ఫేక్ పెనుముప్పుగా మారాయి. దళితులు, వెనకబడిన వర్గాలకు ప్రభుత్వ అభివృద్ధి ఫలాలు అందిస్తున్నాం. ఆదివాసీ ప్రాంతాల్లో 30 వైద్య కళాశాలలు ప్రారంభించాం. అమృత్ భారత్, నమో భారత్ రైళ్లు అందుబాటులోకి తెచ్చాం. ప్రజారోగ్యానికి అధిక ప్రాధాన్యం ఇస్తున్నాం. పెరుగుతున్న క్యాన్సర్ కేసుల దృష్ట్యా ఔషధాలపై కస్టమ్స్ సుంకం తగ్గించామని" చెప్పారు.

## 'దేశ జీడీపీ వృద్ధి 6.4 శాతం'



బడ్జెట్ సమావేశాల్లో భాగంగా 2024-25 ఆర్థిక సర్వేను కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ శుక్రవారం లోక్‌సభలో ప్రవేశపెట్టారు. పార్లమెంట్ ఉభయ సభలనుద్దేశించి రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము ప్రసంగం పూర్తయిన తర్వాత ఆమె ఆర్థిక సర్వేను సభ ముందు ఉంచారు.

**ఆర్థిక సర్వేలోని ముఖ్యాంశాలివే**

2024-25లో దేశ జీడీపీ వృద్ధి రేటు అంచనా 6.4శాతం

2025-26 ఆర్థిక సంవత్సరానికి గాను భారత వృద్ధి రేటు 6.3-6.8 శాతంగా ఉండొచ్చు.

ప్రైవేటు రంగ వినియోగం స్థిరంగా ఉంది.

వచ్చే ఏడాది ఆర్థిక పరిస్థితులు మందకొడిగా ఉంటాయని అంచనా

రబీ పంట దిగుబడి బాగుంటే 2026 తొలి అర్ధభాగంలో ఆహార పదార్థాల ధరలు తగ్గే అవకాశం ఉంది.

ఖరీఫ్ పంట రావడం వల్ల ఆహార పదార్థాల ధరలు తగ్గాయి. దీంతో 2024-25 నాలుగో త్రైమాసికంలో ఆహార ద్రవ్యోల్బణం తగ్గొచ్చు.

2025-26 ఆర్థిక సంవత్సరంలో ద్రవ్యోల్బణ భయాలు కాస్త తగ్గుముఖం పట్టొచ్చు. భౌగోళిక రాజకీయ అనిశ్చితుల రూపంలో ఇంకా ముప్పు పొంచి ఉంది.

ప్రభుత్వ మూలధనం పెరగడం, వ్యాపార అంచనాలు మెరుగుపడటం వల్ల పెట్టుబడులు పుంజుకుంటాయని అంచనా.

దేశీయంగా నెలకొన్న వాతావరణ పరిస్థితులు, అంతర్జాతీయంగా బలహీన డిమాండ్ నేపథ్యంలో గతేడాది తయారీ రంగం ఒత్తిడికి గురైంది.

గత ఆర్థిక సంవత్సరంలో దేశంలో ఐపీఓ లిస్టింగ్‌లు గణనీయంగా నమోదయ్యాయి. ప్రపంచవ్యాప్తంగా ఐపీఓ లిస్టింగ్‌ల్లో మన వాటా 30శాతంగా ఉంది. 2023తో పోలిస్తే ఇది 17శాతం ఎక్కువ.

గత ఐదేళ్లలో మౌలిక సదుపాయాల కల్పనపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించింది. దీని వల్ల భారీ మౌలికవసతుల రంగాల్లో కేంద్ర మూలధన వ్యయం 2020 ఆర్థిక సంవత్సరంతో పోలిస్తే 38.8 శాతం పెరిగింది.

2024-25 ఆర్థిక సంవత్సరంలో 5853 కిలోమీటర్ల జాతీయ రహదారుల నిర్మాణం పూర్తి.

జల్ జీవన్ మిషన్ కింద ఇప్పటివరకు 12 కోట్లకు పైగా కుటుంబాలకు కుళాయిల ద్వారా తాగునీటి సదుపాయం.

కేంద్ర బడ్జెట్ సమర్పణకు ముందు ఆర్థిక సర్వేను ప్రవేశపెట్టడం ఆనవాయితీగా వస్తోంది. గత సంవత్సర కాలంలో దేశ ఆర్థిక పనితీరును రాబోయే సంవత్సరంలో ఆర్థికంగా ఎదురయ్యే సవాళ్లను ముందుగానే అంచనా వేసి చెప్పేదే ఈ ఎకనమిక్ సర్వే. ఆర్థిక మంత్రిత్వశాఖకు చెందిన ఎకనామిక్ అఫైర్స్ డిపార్ట్‌మెంట్‌లోని ఎకనమిక్ డివిజన్ ఈ సర్వేను రూపొందిస్తుంది. తొలుత 1950-51 సంవత్సరం నుంచి ఆర్థిక సర్వేను బడ్జెట్‌తో పాటే ప్రవేశపెట్టేవారు. 1960 తర్వాత బడ్జెట్‌కు ఒక రోజు ముందు ప్రవేశపెట్టే సంప్రదాయం మొదలైంది. శుక్రవారం నిర్మల ఆర్థిక సర్వే ప్రవేశ పెట్టిన అనంతరం స్పీకర్ ఓం బిర్లా సభను శనివారానికి వాయిదా వేశారు. శనివారం (ఫిబ్రవరి 1న) కేంద్ర పద్దును నిర్మల సభకు సమర్పించనున్నారు.

## వైద్యురాలిపై సామూహిక అత్యాచారం కేసులో తమిళనాడు కోర్టు సంచలన తీర్పు!

తమిళనాడు వెల్లూరులో మహిళా వైద్యురాలిపై జరిగిన సామూహిక అత్యాచారం కేసులో తమిళనాడు మహిళా కోర్టు సంచలన తీర్పును వెలువరించింది. నలుగురు నిందితులకు కోర్టు 20 సంవత్సరాల కఠిన కారాగార శిక్ష విధించింది. అలాగే, ఒక్కొక్కరికి రూ.25వేల జరిమానా విధించింది. 2022లో మహిళా వైద్యురాలిపై జరిగిన సామూహిక అత్యాచారం దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించింది. ఘటనను పలువురు సభ్యులు శాసనసభలో లేవనెత్తారు. దోషులపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రతిపక్షాలు డిమాండ్ చేశారు. మార్చి 16, 2022న, తమిళనాడులోని వెల్లూరులో ఒక మహిళా వైద్యురాలు తన స్నేహితుడితో కలిసి సినిమాకి వెళ్లారు. సినిమా అయ్యాక అర్ధరాత్రి ఇద్దరూ థియేటర్ వద్ద ఆటో కోసం ఎదురుచూస్తున్నారు.



అదే సమయంలో ఆటో అటువైపుగా వచ్చింది. అప్పటికే ఆ ఆటోలో నలుగురు వ్యక్తులు ఉన్నారు. సదరు వైద్యురాలు డ్రైవర్‌ని ఆసుపత్రి వరకు వెళ్లాలని చెప్పింది. ఆ తర్వాత ఆటో ఎక్కి బయలుదేరింది. కొద్దిసేపటి తర్వాత డ్రైవర్ ఆసుపత్రికి వెళ్లే మార్గంలోనే కాకుండా.. మరో రూట్‌లో వెళ్లడంతో పాటు ఆటోను స్పీడ్‌గా నడపడం మొదలుపెట్టాడు. సదరు వైద్యురాలు ఎందుకు వేరే రూట్‌లో వెళ్తున్నామని డ్రైవర్‌ను ప్రశ్నించగా.. రాత్రి సమయంలో ఆ రూట్ మూసి ఉంటుందని చెప్పాడు. కొద్దిసేపటి తర్వాత శ్మశానవాటిక సమీపంలోని నిర్జన ప్రదేశంలోకి తీసుకెళ్లి ఆటోను నిలిపాడు. ఆటోలో ఉన్న నలుగురు వ్యక్తులతో పాటు డ్రైవర్ వైద్యురాలితో పాటో ఆమె మిత్రుడిని కొట్టి బెదిరించారు. ఆ తర్వాత ఆమెపై లైంగిక దాడికి పాల్పడ్డారు. అంతటితో ఆగకుండా ఆమె వద్ద రూ.40వేలతో పాటు బంగారాన్ని సైతం లూటీ చేశారు. లేడీ డాక్టర్ కొద్దిరోజులు భయంతో పోలీసులకు ఫిర్యాదు చేయలేదు. కొద్దిరోజులకు ఆన్‌లైన్‌లో పోలీసులకు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసి ముగ్గురు నిందితులను అరెస్టు చేశారు. తాగిన మత్తులో సామూహిక అత్యాచారం చేసినట్లు అంగీకరించారు. కొద్దిరోజులకు మిగతా నిందితులను సైతం అరెస్టు చేశారు. ఆటో డ్రైవర్ పార్థిబన్, రోజువారీ కూలీ మణి అలియాస్ మణికందన్, అతని స్నేహితులు భరత్, సంతోష్‌లను అరెస్టు చేశారు. ఐదో నిందితుడు మైనర్ కావడంతో జువెనైల్ జస్టిస్ బోర్డు ముందు హాజరుపరిచారు. కేసును విచారించిన వెల్లూరు సెషన్స్ (ఫాస్ట్ ట్రాక్ మహిళా కోర్టు) జడ్జి ఎస్ మాగేశ్వరి భాను రాక ముందు నిందితులను హాజరుపరచగా.. నలుగురు నిందితులను దోషులుగా తేలుస్తూ 20 సంవత్సరాల కఠిన కారాగారా శిక్ష విధించారు. రూ.25వేల జరిమానా చెల్లించాలని ఆదేశించారు.

Printed and Published by V. SRINIVAS REDDY on behalf of M/S SAI KRISHNA PUBLICATIONS Owned by M/S SAI KRISHNA PUBLICATIONS Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at H.No. 1-2-79/4/A, Shanthi Nagar, Adilabad, Adilabad Dist, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2008/24799, Ph No: 9440231967